తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha Digital

Published from Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 315 పేజీలు: 12 వెల: 6.50




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT ONGOLE Ph: 9582547709.



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# కేంద్రమంత్రి జయంత్ చౌదరితో మంత్రి నారా లోకేష్ భేటీ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరితో భేటీ అయ్యారు. విశాఖపట్నంలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లా పెదగంట్యాడలో 5 ఎకరాల స్థలాన్ని ఈ సంస్థ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గుర్తించిందని లోకేష్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంస్థ ఏర్పాటుతో అధ్యాపకుల అభివృద్ధి, పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్య శిక్షణ, గ్రీన్ స్కిల్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి అంశాల్లో ఇది ప్రాంతీయ కేంద్రంగా సేవలందిస్తుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో ఎన్‌సిబిఇటి అర్హతలను పెద్ద ఎత్తున స్వీకరించేందుకు ప్రత్యేక అనుమతి మంజూరు చేయాలని కోరారు. అంతకుముందు పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకున్న లోకేష్‌కు పలువురు ఎంపీలు, మంత్రులు స్వాగతం పలికారు. టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో లోకేష్ వెంట కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు పాల్గొన్నారు.



సోమవారం శాంతివనంలో చెట్ల సంరక్షణ కేంద్రం పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# విశాఖకు త్వరలో ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారు

## ఎక్స్‌వేదికలో మంత్రి లోకేష్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, త్వరలో విశాఖపట్నానికి ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా వైజాగ్ ప్రజల్లో తీవ్ర కుతూహలం నెలకొంది. “వైజాగ్... సిద్ధంగా ఉండు. ఈ నెలలోనే ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారు. వారెవరో ఎవరైనా ఊహించగలరా?” అంటూ లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిన్న పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. వస్తున్నది క్రీడా రంగానికి చెందినవారా, లేక టెక్నాలజీ లేదా వ్యాపార రంగంలోని దిగ్గజాలా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వెల్లడించే లోకేశ్, ఇలా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. విశాఖను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకే ఈ కార్యక్రమం అని పలువురు భావిస్తున్నారు. ఆ ప్రపంచ ఛాంపియన్లు ఎవరు, వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే వివరాలు తెలియాలంటే మంత్రి నుంచి రాబోయే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందేనంటున్నారు.

# సహకరించండి..

>>విధానం తీసుకొచ్చాం అని వివరించారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనికి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటుచేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మీట్ వై స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలనివిజ్ఞప్తిచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ఎవి జిసిఎక్స్ఆర్, వేవ్ ఎక్స్ ఫ్రేమ్‌వర్క్‌కింద ఎఇన్నో ఎక్స్‌సార్ యానిమేషన్, ఏఆర్/విఆర్ ఇమ్మెర్సివ్ టెక్నాలజీస్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించండి. ఇండియా ఎఐమిషన్ కింద రాష్ట్రంలో ఎఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపిలు ఉన్నారు.

# ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం

>> కలిసి చంద్రబాబు దాదాపు నాలుగు గంటల పాటు ఆశ్రమాన్ని సందర్శించారు. కన్హాశాంతి వనంలో ఆధ్యాత్మిక, పర్యావరణ, విద్య, ఆరోగ్యపరమైన సదుపాయాలను గురించి సిఎంకు దాజీ వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరం, వెల్‌నెస్ సెంటర్, యోగా సదుపాయాలు, హార్ట్‌ఫుల్నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ అంతర్జాతీయ శిక్షణ అకాడమీని ఈ సందర్భంగా సిఎం పరిశీలించారు. అదే విధంగా చెట్ల సంరక్షణ కేంద్రం, వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయ క్షేత్రాలను కూడా సిఎం చంద్రబాబు సందర్శించారు. ధ్యాన మందిరం సందర్శన అనంతరం దాని రూపకల్పన, సామర్థ్యం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి సిఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాజీ నివాసానికి వెళ్లిన సిఎం చంద్రబాబు దేశ విదేశాల్లో ఆశ్రమం ద్వారా అందుతోన్న సేవలు, నిర్వహిస్తున్న కార్యకలాపాలను గురించి తెలుసుకున్నారు. ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అన్నార శాంతి వనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సిఎం చంద్రబాబు సందర్శించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షి స్తూ సిఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సిఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ...కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ... హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సిఎం ప్రశంసించారు. ఎపి ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

# విశిష్ట అతిథులు

>> మధ్య ధృఢమైన ఆర్థిక, వ్యూహాత్మక మైత్రీ బంధం, భాగసామ్యం కొనసాగుతున్నాయని బాహ్యప్రపంచానికి తేటతెల్లంచేసేందుకే వీరిరువురినీ గణతంత్ర వేడుకల విశిష్ట అతిథులుగా ఆహ్వానించాలని నిర్ణయించారు. కాగా ఈఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల విశిష్ట అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రోబోవో సుబియాంటో హాజరయిన సంగతి తెలిసిందే. ఐరోపా కూటమితో భారత్ స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందంకోసం ఇటీవలే చర్చలు వేగవంతం అయ్యాయి. ఈయూ ట్రేడ్ కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్ ఈనెల రెండోవారంలోనే భారత్‌లో పర్యటించనున్నారు. ఐరోపాలోని చౌకబారు వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు భారత్‌లోకి వస్తే స్వదేశీ ఉత్పత్తులకు విఘాతం కలుగుతుందని అంచనావేస్తోంది. ఈకారణంగానే కొంతమేర చర్చల్లో జాప్యం జరిగింది. అయితే ఇపుడు మళ్లీ వేగం పుంజుకున్నాయి. డెయిరీ ఉత్పత్తులు, ఆటోమొబైల్ రంగానికి సంబంధించి కార్బన్ ట్యాక్స్‌వంటివి కొన్నిఅడ్డంకులుగా మారుతున్నాయి. ఇపుడు వీరిద్దరు విశిష్ట అతిథులుగా హాజరయితే స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం మరింత వేగంగా ఖరారవుతుందని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. ప్రతిఏటా నిర్వహించే గణతంత్ర వేడుకలకు విశిష్ట అతిథులుగా విభిన్న దేశాధినేతలను ఆహ్వానించడం సాంప్రదాయంగా వస్తోంది.

# అమరజీవి స్మృతివనం

>> ర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు తెలుగు ప్రజల ఆస్తి. తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడి, జీవితాన్నే త్యాగం చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. పొట్టి శ్రీరాములు మృతితో తెలుగువాళ్లు బయటకు వచ్చి పోరాడారు. చివరికి తెలుగు వాళ్లకు రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. అందుకే పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు జరుపుకుంటున్నాం. త్యాగంచేసిన వ్యక్తి కుటుంబసభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటుచేస్తున్నాం. 6.8 ఎకరాలు కేటాయించాం, 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. ఆనాడు ఎన్టీఆర్ యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుపెట్టారు. పొట్టి శ్రీరాములు ప్రాణాలువిడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. ఆయన ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా ప్రకటించాం.“సంపద సృష్టించటానికి ఏకైక విధానం పిపిపి అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన 3 రాజధానులు విధానం మహాకుట్ర అని చంద్రబాబు దుయ్యబట్టారు. రాష్ట్ర రాజధాని ఏదీ అంటే చెప్పుకోలేని పరిస్థితి తెచ్చి అపహాస్యం చేశారని ఆక్షేపించారు. ఇవాళ ఏపీ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. అమరావతిలో పొట్టిశ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు వివరించారు. ఈ విగ్రహం స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్‌గా నిలుస్తుందని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములకు గుర్తింపు కోసం పోరాడిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తేల్చిచెప్పారు. పొట్టి శ్రీరాములు ప్రాణాలు వదిలిన భవనాన్ని అన్ని విధాలా పరిరక్షిస్తామని తెలిపారు. నెల్లూరులో పొట్టిశ్రీరాములు పుట్టిన ఇంటిని ఓ మెమోరియల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం ప్రకటించారు. ఇంటికో పారిశ్రామికవేత్త నినాదాన్ని ఆర్యవైశ్యులు అందిపుచ్చుకోవాలన్నారు. అలాగే మూడు ప్రాంతాలను అభివృద్ధి చేసి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు జాతిని నెంబర్1గా నిలబెట్టినప్పుడే పొట్టిశ్రీరాములుకు నిజమైన నివాళి అని గుర్తు చేశారు. మరో 22 ఏళ్లలో తెలుగుజాతి నెంబర్1గా నిలిచి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పొట్టి శ్రీరాములుకు గుర్తింపు ఇచ్చింది ఎన్టీఆర్..**

పొట్టిశ్రీరాములు త్యాగానికి గుర్తింపుఇచ్చినవ్యక్తి ఎన్టీఆర్. 1985లో తెలుగువర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు పెట్టారు. 2003,మార్చి 10న నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టి కేంద్రానికి పంపాం. ఆ తర్వాతే కేంద్రం జిల్లా పేరును పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నోటిఫై చేసింది. అలాగే చెన్నైలో ఆయన ఆత్మార్పణ చేసిన భవనాన్ని సంరక్షించాలని నిర్ణయించాం. భావితరాలకు గుర్తుండేలా దానిని మెమోరియల్ గా తీర్చిదిద్దుతాం. అలాగే ఆర్య వైశ్యుల సెంటిమెంట్‌ను కూటమి ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుంది. ఆర్య వైశ్యుల కులదైవం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం అన్నారు.

**మూడు రాజధానులు మహా కుట్ర..**

గత పాలకులు మూడు రాజధానుల పేరుతో మహా కుట్ర చేశారు. ప్రపంచమంతా మనల్ని అపహాస్యం చేశారు. మన రాష్ట్రం పేరు, రాజధాని పేరు కూడా చెప్పుకోలేని పరిస్థితి. కూటమి ప్రభుత్వం వచ్చాక మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పగలుగుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి తెలుగు జాతిని ముందుకు తీసుకెళ్తున్నాం. అమరావతిని ప్రపంచం మెచ్చే నగరంగా తయారుచేస్తున్నాం. తిరుపతి, విశాఖలను మేటి నగరాలుగా తీర్చిదిద్దుతాం. ఇటీవల ఆర్బీఐ ఇచ్చిన నివేదిక ప్రకారం ఫలాలు, చేపలు పండించే ప్రాంతంగా ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తరలి వస్తున్నాయి. 18 నెలల్లోనే రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు మెడికల్ కాలేజీల అంశాన్ని కొందరు రాజకీయం చేస్తున్నారు. మెరుగైన చదువు, సేవలు కావాలంటే పిపిపినే సరైన విధానమని పార్లమెంటరీ కమిటీ స్పష్టం చేసింది. పిపిపి విధానంలోనే రహదారులు, ఎయిర్ పోర్టులు వంటి సదుపాయాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు పి4 తెచ్చాం. 2047 నాటికి ప్రపంచంలోనే తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# మాన్సాస్ ఎడ్యుసిటీ

>> ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించ నున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూని వర్సిటీల బ్రాంచ్‌క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు.

# దాఖలు చేసిన ఎన్ఐఎ

>> పేరును కూడా ప్రస్తావించింది. ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఫైజల్ జాట్, అలియాస్ సులేమాన్‌షా, హబీబహ తాహిర్ అలియాస్ జిబ్రాన్ హంజా ఆఫ్గానీలు ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైనట్లు తెలిపింది. ఉగ్రదాదులకు ఆశ్రయం కల్పించిన ఫర్వేజ్ అహ్మద్ బషీర్ అహ్మద్ జోథర్‌లపేర్లను పొందుపరిచింది. సుమారు ఎనిమిదినెలలపాటు సమగ్ర శాస్త్రీయ దర్యాప్తు నిర్వహించిన ఎన్ఐఎ ఈ కేసులో పాక్‌ప్రమేయం ఉందని వెల్లడించింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ఉగ్రవాదులను ఆపరేషన్ మహాదేవ్‌లో అంతం చేసిన సంగతి తెలిసిందే. గుజ్జర్, బక్కర్‌వాల్ సామాజికవర్గాలనుంచి ఉగ్రవాదులకు పక్కా సమాచారం అందుతుండేదని ఈస్థానికులే ఉగ్రవాదులకు తాత్కాలిక ఆశ్రయం కల్పించారని రవాణా సదుపాయం, క్షేత్రస్థాయిలో మార్గనిర్దేశనంచేసినట్లు కోర్టుకు సమర్పించిన అభియోగ పత్రంలో వివరించింది.

## వారం - వర్జ్యం

16-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
ద్వాదశి రా.11.57
స్వాతి మ.2.09, మూల కార్తె
వర్జ్యం : రా.8.27-10.16
దు.ఉ.8.43-9.28, 2) రా.10.05-10.50
శుభసమయం : లేదు
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వచ్చిన ఒక సదవకాశమును సద్వినియోగ పరుచుకోగలిగితే మేలు జరుగుతుంది.మిత్రుల కలయిక.

**వృషభం:** విధుల నిర్వహణలో గానీ, వ్యాపారములలో గానీ, మంచి మార్పులు చోటుచేసుకుంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** రాజకీయములు, సంఘములు, యూనియన్లు మొదలగు కార్యములకు అనుకూలం.కాంట్రాక్టులు లభిస్తాయి.

**కర్కాటకం :** బంధువులతో కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయ సందర్శన చేస్తారు. ఆర్థికంగా మెరుగుపడుతుంది.

**సింహం:** మీరు చేపట్టే కార్యక్రమములకు చిన్న, చిన్న ఆటంకములు, ఎదురు అవుతాయి. వాహనయోగం కలదు.

**కన్య :** మీ అభిప్రాయములను కొన్ని సలహాలను ఉన్నతాధికారులు సైతం పాటించడం మీకు సంతృప్తిని కలిగిస్తుంది.

**తుల :** గతములో మీరు పోగొట్టుకున్న ఉద్యోగమును తిరిగి పొందగలుగుతారు. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** మీ అధికార పరిధి, ఆర్థిక స్థితిగతులు మంచి ఫలితములనిస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** చిన్ననాటి స్నేహితులను, తండ్రి సమకాలికులను కలుసుకొనుట జరుగుతుంది.స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం:** అవకాశము ఉండీ సమాచారము అందని లోపమువలన ఆత్మీయులకు సాయపడలేనందుకు విచారిస్తారు.

**కుంభం:** సహోదర వర్గముతో ఏకత్వమును సాధించు యత్నములు ఓ దశకు చేరుకుంటాయి. రాజకీయరంగాలలోని వారికి విదేశీ పర్యటనలు.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమముల చర్చలు, అమలు చేయు పనులు వాయిదా పడతాయి. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు: వైఎస్ జగన్

**విజయవాడ, డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని వైఎస్.జగన్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. నేడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు.. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్.జగన్ నివాళులర్పించారు. “తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక శ్రీ పొట్టి శ్రీరాములు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి, తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు. నేడు పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా నివాళులు” అని వైఎస్.జగన్ ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

# దేవుడికి విశ్రాంతి ఇవ్వరా?

>> సాగించాలని, దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని కానీ ఆసమయంలోనూ ప్రత్యేక పూజలు కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. విచారణజరిపిన చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండాప్రత్యేక పూజలుచేయాల్సి అవసరం ఏమిటని చీఫ్‌జస్టిస్ దర్మాసనం ప్రశ్నించింది. ఆలయ నియమాలు, సాంప్రదాయాలు, వేళలను కచ్చితంగా పాటించాల్సిందేనని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తుకమిటీని సుప్రీం బెంచ్ ఆదేశాలు జారీచేసింది. ఆలయ నిర్వహణ ఖమిటీ యుపి ప్రభుత్వానికి కూడా సుప్రీం నోటీసులు జారీచేసి వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

# హాస్టళ్లకు వెళ్లండి

>> ముందుగా రుచి చూడాలని,తర్వాత విద్యార్థులందరితో కలసి భోజనం చేయాలని మంత్రి స్పష్టంచేశారు.విద్యార్థుల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకంటామని మంత్రి హెచ్చరించారు.

**హాస్టళ్లను తరచూ సందర్శించండి**

ఏబిసిడబ్ల్యూఈవోలు,డిబిసిడబ్ల్యూఈవోలు,ఎంజేపి కనీ ్వనర్లు తరచూ తమ పరిధిలో ఉన్న హాస్ ్టళ్లను, గురుకులాలను సందరి ్శంచాలని మంత్రి సవిత ఆదేశించారు. హాస్టళ్లను ఉన్నతాధికారులు తరచూ సందర్శించడం వల్ల వార్డెన్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తారన్నారు. వార్డెన్లు రాత్రుళ్లు హాస్టళ్ళలో ఉండేలా చర్యలు తీస్కోవాలని లేని వార్డన్లను ఉపేక్షించేంది లేదని విద్యార్థుల భద్రత ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో బిసి సంక్షేమ శాఖాధికారులు, అన్ని జిల్లాల ఏబిసిడబ్ల్యూఈవోలు, డిబిసిడబ్ల్యూ ఈవోలు, ఎంజేపి కన్వీనర్లు,ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

**పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దీక్ష చేపట్టి ఆత్మార్పణం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆయన వదిలిన ఊపిరే తెలుగు వారి శ్వాస అని అన్నారు.అమరజీవి పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమని,ఆయన లక్ష్యసాధనకు అందరమూ కృషి చెద్దామిని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

# వచ్చే రోజుల్లో హెల్త్ డేటాతో ఎఐ అనుసంధానం

## డిజిటలైజేషన్‌లో ఎపి ముందంజ

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వెల్లడి

**విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య ఆరోగ్య శాఖ వద్ద ఉన్న హెల్త్ డేటా ఆధారంగా కృత్రిమ మేధ (ఎఐ)ను అనుసంధానం చేయబోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వెల్లడించారు. తద్వారా ప్రజలు, రోగులకు ప్రివెంటివ్ కేర్, ప్రిడిక్టివ్ ఎనాలిస్, ఆయా ప్రాంతాల్లో రోగాల తీవ్రతను అంచనా వేసేందుకు, వైద్య సేవలు మెరుగుపరచడం సులువు అవుతుందని తెలిపారు. విజయవాడలో సోమవారం రీజినల్ మల్టీ స్టేక్ హోల్డర్స్ కన్వర్జన్స్ వర్క్ షాప్ అన్ నేషనల్ ఏఐ స్ట్రాటజీ ఫర్ హెల్త్ (ఎన్ఎఐఎస్ హెచ్) అంశంపై ఒకరోజు కార్యశాల జరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐసిఎంఆర్, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో తమిళనాడు, తెలంగాణ, కేరళ, కర్ణాటక, ఒడిశా, చత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ నుంచి వైద్య ఆరోగ్య, ఐటీ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు. కార్యశాలలో చర్చించిన వివరాలను వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరరావు, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గిరిశా, ఆయుష్ కమిషనర్ దినేష్ కుమార్, ఆర్టీజీఎస్ అడిషనల్ సీఈఓ శౌర్యమన్ పటేల్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

**ఫిబ్రవరిలో జాతీయ స్థాయిలో ఏఐపై ముసాయిదా ఖరారు**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య సేవల్లో డిజిటలైజేషన్‌లో తీసుకున్న చర్యలవల్ల ఎపి ముందంజలో ఉందన్నారు. అలాగే సిఎం చంద్రబాబు సంకల్పం మేరకు ఎమర్జింగ్ టెక్నాలజీ (ఏఐ/ఎంఎల్/ ఎల్‌ఎల్‌ఎం)లో ఎపి ముందు ఉండాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ తరఫున తాము అవసరమైన చర్యలు తీసుకోబోతున్నామని తెలిపారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఎఐ వినియోగంలో జాతీయ స్థాయిలో ఓ ముసాయిదా (డ్రాఫ్ట్)ను తయారు చేసేందుకు దేశ వ్యాప్తంగా జోనల్ స్థాయిల్లో కార్యశాలలు (సదస్సులు) నిర్వహిస్తుందని తెలిపారు. వచ్చే ఫిబ్రవరిలో ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ ద్వారా డ్రాఫ్ట్ ఖరారు అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఖరారుచేసే డ్రాఫ్ట్ ఆధారంగా రాష్ట్రాల స్థాయిలో విడిగా ఆరోగ్య రంగంలో ఏఐ అమలు వ్యూహాన్ని ఖరారు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే అమల్లో ఉన్న డేటా ఆధారిత సేవలను కూడా కేంద్రం పరిగణనలోనికి తీసుకుని జాతీయ స్థాయిలో ఏఐ వినియోగం ఎలా ఉండాలన్న దానిపై ముసాయిదా తయారు అవుతుందని తెలిపారు.

**వాట్సప్ గవర్నెన్స్ అనుసంధానం**

ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాలను వ్యక్తిగతంగా తెలుసుకోవడానికి, జనరేట్ చేసుకోవడంపై మనమిత్ర (వాట్సప్ గవర్నెన్స్) లో అనుసంధానం చేయబోతున్నామని పేర్కొన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీ వినియోగించి కంటిన్యూస్ కేర్ ‘సంజీవిని’ ద్వారా ప్రజలు, రోగులకు సేవలు అందించబోతున్నట్లు చెప్పారు. ఇప్పటికే సంజీవిని కింద రోగులకు కుప్పం నియోజకవర్గంలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పంలో అవుట్ బౌండ్ కాల్ సెంటర్ ద్వారా రోగులకు నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి, వైద్యులను ఎక్కడ కలవాలన్న దానిపై వ్యక్తిగతంగా సంజీవిని ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్)లో హెల్త్ టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్2025 ద్వారా టెక్నాలజీని వివిధ పద్ధతుల్లో అవసరమైనచోట్ల వినియోగించేందుకు 297 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. వీటిని పరిశీలిస్తున్నామన్నారు.

**డెత్ అలర్ట్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాల సేకరణ**

తురకపాలెంలో మెలియోడయోసిస్ వ్యాప్తి, జరిగిన మరణాలపై జిల్లా స్థాయిలో సమాచారం ఉన్నా రాష్ట్ర స్థాయికి చేరుకోవడంలో జరిగిన జాప్యం పునరావృతం కాకుండా ఉండేందుకు ఆన్‌లైన్‌లో డెత్ అలర్ట్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు.

స్క్రబ్ టైఫస్ జ్వరాల కేసుల గుర్తింపునకు ఆర్టీజీఎస్ అవేర్‌తో అనుసంధానంచేస్తూ డిసీజ్ సర్వైలెన్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ టీంల ద్వారా అవసరమైన చర్యలు, ఈ వ్యాధి మూలాలు తెలుసుకునేందుకు వైద్యరంగ నిపుణులతో చర్చించామని పేర్కొన్నారు. నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్ చేయడం ద్వారా మూలాలపై పూర్తి సమాచారం వెలుగులోనికి వస్తుందని తెలిపారు. ఆరోగ్య సేవలో ఎఐ వినియోగంపై సదస్సులో వివరించిర కార్తీక్ అడపాడబ్ల్యూహెచ్ రీజినల్ అడ్వయిజర్ కార్తీక్ అడపా ఐఎఎస్ సదస్సులో మాట్లాడుతూ ఆరోగ్య సేవల్లో ఏఐను అనుసంధానం చేస్తే జరగబోయే సానుకూల పరిణామాల గురించి సభికులకు వివరించారు. వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. భవిష్యత్తు మొత్తం ఏఐదేనని పేర్కొన్నారు.

# పిపిపి మోడల్‌తో వైద్యంలో విప్లవం

>> తరగతికి, ప్రజలకు అందుబాటులో ఉన్న వనరులను తెలియజేయాలని కోరారు.

**కోటి సంతకాల సేకరణ ఓ మాయాజాలం**

వైఎస్సార్సీ ‘కోటి సంతకాల సేకరణ’ పేరుతో ప్రజలను మాయాజాలంలో మోసాదుతున్న విధానాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. ఇలాంటి నాటకాలు పేద, మధ్యతరగతి ప్రజలను వంచించడమే కాక, వారి కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు తిప్పే ప్రయత్నం మాత్రమే అని మంత్రి అన్నారు. కేవలం సంతకాల సేకరణతోనే గందరగోళం సృష్టించడం వైఎస్సార్సీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ మాయాజాలం, ప్రజల కోసం నేరుగా ఉపయోగపడని వ్యర్థ ప్రయత్నమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిజమైన పనితో, ప్రజల శ్రేయస్సుకు, పేదవారి అభివృద్ధికి ముందడుగు వేస్తోంది, వైఎస్సార్సీ చేస్తున్న వ్యర్థ నాటకాలను ప్రజలు గమనించి, తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

# బంధం పటిష్టం

>> పర్యటనలో వారు చూపించిన అభిమానం మరువలేనిదని ప్రధాని సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. భారత్‌జోర్డాన్ సంబందాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ప్రవాసభారతీయులు కూడా కీలకభూమిక పోషిస్తారన్నారు. రెండుదేశాలమధ్య నెలకొన్న ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని జాఫర్ హసన్; దేశ రాజు కింగ్ అబ్దుల్లా2 ఇబిన్ అల్‌హుస్సేనీలతో కూడా చర్చలు జరిపి సమీక్షిస్తారు. ప్రవాసభారతీయ కుటుంబాలనుద్దేశించి కూడా మాట్లాడతారు. జోర్డాన్ పర్యటన ముగించుకున్న తర్వాత ఇథియోపియా, ఆ తర్వాత ఒమన్ దేశాలను కూడా పర్యటించే మోడీ తన పర్యటనలో మధ్యప్రాచ్యం, ఆఫ్రికా కూటమి దేశాలతో భారత్ దౌత్య,ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతంచేసుకునే దిశగా ఉంటాయని విదేశాంగశాఖ ప్రకటించింది. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం అనేది 1947 నుంచే కొనసాగుతోంది. పూర్తిస్థాయిలో సంబంధాలుమాత్రం 1950 నుంచి కొనసాగుతున్నాయి. మొట్టమొదటి పరస్పర సహకార ఒప్పందం 1947లోనే రెండుదేశాలమధ్య జరిగింది. 2018లో జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా భారత్‌లోపర్యటించారు. 2015లో రాష్ట్రపతిహోదాలో ప్రణబ్‌ముఖర్జీ జోర్డాన్‌లోపర్యటించారు. 2018లో కూడా ప్రధానిమోడీ ఒకపర్యాయం ప్రకటించారు. తర్వాత 2020లో జాతీయభద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా పర్యటనకువెళ్లారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 315 పేజీలు: 12 వెల: 6.50

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# అమరావతిలో అమరజీవి స్మృతివనం

## 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరిట నిర్మాణం

## పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో తెలుగుజాతి ముందుకు

## అభివృద్ధి వికేంద్రీకరణతో మూడు ప్రాంతాల అభివృద్ధి

## శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



సోమవారం విజయవాడలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంవద్ద నివాళులు అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ఏకైక నాయకుడు పొట్టిశ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆయన జీవితం భవిష్యత్తు తరాలకు తెలియాలన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన తర్వాత తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన మహనీయులని కొనియాడారు. పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం తర్వాత తలెత్తిన ఉద్యమం చూసి విధిలేని పరిస్థితుల్లో నాటి ప్రధాని నెహ్రూ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించారని చంద్రబాబు గుర్తు చేశారు. 2026 మార్చి 16 పొట్టిశ్రీరాములు శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుందామని ప్రకటించారు. పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూర్తి శాశ్వతంగా ఉండాలనే కుటుంబ సభ్యుల్ని గౌరవించుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం అమరజీవి జీవిత విశేషాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌తిలకించారు. పొట్టి శ్రీరాములువిగ్రహానికి పూలమాలవేసి చంద్రబాబు నివాళుల

>>2

# దేవుడికి విశ్రాంతి ఇవ్వరా?

## పూజలకు బ్రేక్ లేదా?: 'సుప్రీం' ప్రశ్న



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ప్రాంతంలో ఉన్న ఒక ఆలయం లోని దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో సుప్రీంకోర్టు సీరియస్ వ్యాఖ్యలుచేసింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శనవేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తులనుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలుచేయడంపై చీఫ్‌జస్టిస్ బెంచ్ అసహనం వ్యక్తంచేసింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నతస్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది.
బాంకీ బిహారీజీ ఆలయ దర్శనవేళల్లోనే కాకుండా మతపరమైన పూజా విధానాల్లోనూ మార్పులుచేసారని పిటిషనర్ల న్యాయవాది శ్యామ్ దివాన్ న్యాయవాది తన్వి దూబే సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయం కొన

>>2



సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ దృశ్యం

# నైపుణ్య గణనకు సహకరించండి..

## కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన మంత్రి లోకేష్

## వివిధ ప్రాజెక్టులపై చర్చలు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఎఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఎఐ ఆధారిత ఇంటర్వ్యూ

>>2

**కేంద్రమంత్రి జయంత్ చౌదరితో మంత్రి లోకేష్ భేటీ** 2లో

# పహల్గాం దాడి కేసు

## ఛార్జిషీటు దాఖలు చేసిన ఎన్ఐఎ

### 1597 పేజీల అభియోగపత్రం



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పహల్గాం ఉగ్రదాడి కేసును దర్యాప్తుచేస్తున్న జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ ఛార్జిషీటును దాఖలుచేసింది. గత ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంవ్‌ను సందర్శించిన పర్యాటకులపై ముష్కరులు కర్కశంగా జరిపిన కాల్పుల్లో 26మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. ఈకేసులో 1597 పేజీల అభియోగ పత్రాన్ని దాఖలుచేసింది. ఈ దాడివెనుక పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్రలు సాక్ష్యాలను ఎన్ఐఎ తన అభియోగపత్రంలో వెల్లడించింది. పాక్ లష్కరేతోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి కుట్రపన్ని అమలు చేసాయని ఎన్ఐఎ వెల్లడించింది. పాక్‌లోని సాజిద్ జాట్ అనే హ్యాండ్లర్

>>2

# పిపిపి మోడల్‌తో వైద్యంలో విప్లవం



- దాదాపు 2 వేలకు పెరగనున్న మెడికల్ సీట్లు
- పేద, మధ్యతరగతికి 850 సీట్లు కేటాయింపు
- ఒక్క రూపాయి ఖర్చు చేయని జగన్ ప్రభుత్వం
- గత ఐదేళ్లలో వ్యయం చేసిన మొత్తం కేంద్ర నిధులే: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్ ద్వారా వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ విధానం పేద ప్రజలకు, మధ్య తరగతి విద్యార్థులకు అనుకూలంగాఉండేలా రూపు దిద్దబడిందని ఆయన అన్నారు. వైఎస్సార్‌సి ధర్నా పేరుతో మాయాజాలం చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ పార్టీ గత ఐదు ఏళ్లలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనుకకి తానీడిచి, ప్రజలను నిర్లక్ష్యానికి వదిలేసిందని, కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, అసెంబ్లీకి రాకుండా చరిత్రలో నిలిచిపోతున్నారని, ఇలాంటి పార్టీకి ప్రజా ఉద్యమాలు చేసే అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పిపిపి మోడల్ ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతుందని, గతంలో అదేపనికి 20 యేళ్లు పడుతుందని వివరించారు. పిపిపి విధానం ద్వారా మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700–2000కి పెరుగుతాయని, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం 850 సీట్లు కేటాయింపుగా ఉంటాయని చెప్పారు. అదనంగా 220 సీట్లు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు పెరుగుతాయని,పిపిపి ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వసతులు, హైక్వాలిటీ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**వైఎస్సార్‌సి పాలనలో వైఫల్యాలు..**

గత ఐదేళ్లలో వైఎస్సార్‌సి పాలనలో మెడికల్ రంగంలో చేసిన విఫలతలనుకూడా మంత్రి అచ్చెన్నాయుడు ఎత్తిచూపారు. ఈ సమయంలో ఖర్చు చేసిన రూ. 1550 కోట్లు కేవలం కేంద్ర నిధులే, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయిందని తెలిపారు. జగన్ ప్రారంభించిన ఐదు కాలేజీలను నేషనల్ కౌన్సిల్ పాఠశాల స్థాయిలో నిర్మాణం అని గుర్తించి సీట్లు తగ్గించిందని, కోవిడ్ సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో లేరని, పేదవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు కూడా పొందలేకపోయారని, ప్రజలకు కఠిన పరిస్థితులు ఎదురయ్యాయన్నారు.

**ప్రజలకు భవిష్యత్ లాభాలు..**

మహిళలు, పిల్లలు, పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, కూటమి ప్రభుత్వం పిపిపి మోడల్‌ద్వారా 2 సంవత్సరాల్లో మెడికల్ కాలేజీలు పూర్తిచేయగలుగుతుందని, మొత్తం సీట్లు 1700–2000కి పెరుగుతాయని, పేదవారికి ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయించబడుతాయని, ఆసుపత్రుల్లో 1500 బెడ్స్ వరకు విస్తరణ జరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్సీ చేసే నాటకాన్ని ప్రజలు తెలుసుకోవా లన్నారు. పిపిపి మోడల్ ద్వారా పేదలకు, మధ్య

>>2



సోమవారం అమ్మాన్‌లో జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా ఇబిన్ అల్‌హుస్సేన్‌తో భేటీ అయిన ప్రధాని నమోడీ

# బంధం పటిష్టం

## అమ్మాన్‌లో ప్రధాని మోడీకి ఘనస్వాగతం

## జోర్డాన్ రాజు అబ్దుల్లా హుస్సేన్‌తో భేటీ

**అమ్మాన్, డిసెంబరు 15:** మూడుదేశాల పర్యటనకు బయలుదేరిన ప్రధాని నరేంద్రమోడీకి మొదటి పర్యటన జోర్డాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అపూర్వస్వాగతం లభించింది. అమ్మాన్ ఎయిర్ పోర్టులో జోర్డాన్‌ప్రధాని జాఫర్ హసన్ మోడీకి సాదరస్వాగతం పలికారు. భారత్ జోర్డాన్‌ల మధ్య దౌత్యసంబంధాలు 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న తరుణంలో ప్రధానిమోడీ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. 75 వసంతాల రెండు దేశాల దౌత్యబంధం మరింత బలపడుతుం దని, వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు ఇరుదేశాల మధ్య వాణిజ్యం మరింత పెరుగుతుందనే తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని ఈసందర్భంగా పేర్కొన్నారు. జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా ఇబిన్ అల్ హుస్సేన్ ఆహ్వానంమేరకు జోర్డాన్‌లో పర్యటిస్తున్న ప్రధానిమోడీ సోమవారం జోర్డాన్ రాజును కూడా మర్యాదపూర్వకంగా కలిసారు. భారతీయ సంతతికి చెందిన కుటుంబాలు ప్రధానికి ఘనస్వాగతం పలికారు.
ప్రధాని బసచేసిన హోటల్‌వద్దకు చేరిన వీరంతా భారత పతాకాలను చేతబట్టి మోడీ మోడీ అంటూ నినాదాలుచేసారు. భారత్‌జోర్డాన్‌ల మధ్య దౌత్య సాంస్కృతిక సంబంధాలను బలపడటానికి ప్రవాస భారతీయులేమూలం అని జోర్డాన్

>>2

# రిపబ్లిక్ డేకు ఇద్దరు విశిష్ట అతిథులు

**న్యూఢిల్లీ డిసెంబరు 15:** వచ్చే ఏడాది గణతంత్ర వేడుకలకు విశిష్ట అతిథులుగా యూరోపియన్ యూనియన్ ప్రతినిధులను ఎన్డీయే ప్రభుత్వం ఎంపికచేసింది. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్, యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. భారత్ గణతంత్ర వేడుకలకు తొలిసారిగా యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఇద్దరు నేతలు హాజరవుతున్నారు. భారత్ ఐరోపా కూటమి మధ్య బలపడుతున్న వ్యూహాత్మక బంధాలకు నిదర్శనంగా భారత్ ఈనిర్ణయం తీసుకుంది. ఐరోపా కూటమితో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం సంప్రదింపులు జరుగుతున్న వేళ వీరిరాక మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్ ఐరోపాల

>>2

# కొరికేస్తున్న చలి!

## అరకులో అతి తక్కువగా 4.4°

**విజయవాడ, డిసెంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను చలి గజగజలాడిస్తోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. కోస్తాంధ్ర, యానంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1.6 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో తీవ్రత ఎక్కువగా ఉంది. చిన్నరులు,వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రానున్న మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తగ్గే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. గత రాత్రి రాష్ట్రంలోనే అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో కనిష్ట ఉష్ణోగ్రత 4.4 డిగ్రీలుగా నమోదైంది. దుంబ్రిగుడలో 5.1, జి.మాడుగులలో 5.5., ముంచంగటిపుట్టులో 6,హుకుంపేటలో 7.3,చింతపల్లిలో 7.5,పాడేరులో 8.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అల్లూరి సీతారామరాజు శ్రీసత్యసాయి అన్నమయ్య,అనంతపురం చిత్తూరు, పార్వతీపురం, మన్యం,నంద్యాల,కర్నూలు జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలలోపే ఉంటున్నాయి.ఏజెన్సీ ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురుస్తుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విజయవాడ– హైదారాబాద్ నడుమ 65వ జాతీయ రహదారి,ఎన్‌హెచ్– 15 దట్టంగా పొగమంచు ఉంటుంది. విజయవాడతో సహా ఎన్టీఆర్ జిల్లా అత్యల్ప ఉష్ణోగ్రతలుంటున్నాయి.9–11 నడుమ ఇవి ఉంటున్నాయంటున్నారు.



# హాస్టళ్లకు వెళ్లండి

## ఉన్నతాధికారులకు మంత్రి సబిత ఆదేశం

## విద్యార్థుల ఆరోగ్య భద్రత ముఖ్యం

## టెన్త్, ఇంటర్‌లో 100% ఫలితాలు వచ్చేట్లు చూడాలి

**సచివాలయం, డిసెంబరు15,ప్రభాతవార్త :** రాబోయే టెన్త్,ఇంటర్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు రాబట్టాలని, ఇందుకోసం ఇప్పటినుంచే విద్యార్థులను సమాయాత్తం చేయాలని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఫలితాలతోపాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎబిసిడబ్ల్యూ ఈవోలు, డిబిసిడబ్ల్యూ ఈవోలు, ఎంజేపి కన్వీనర్లు,ప్రిన్సిపాళ్లతో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ,డైరెక్టర్ మల్లికార్జున,ఎంజేపి కార్యదర్శి మాధవీలతతో కలసి మంత్రి సవిత జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే టెన్త్,ఇంటర్ పరీక్షల నేపథ్యంలో జిల్లాల వారీగా ఆయాన హాస్టళ్లు, ఎంజేపి గురుకులాల్లో తీసుకుంటున్న చర్యలగురించి మంత్రి అడిగి తెలుసు కున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి,వారిపై ప్రత్యేకశ్రద్ధ సారించాలన్నారు.

**విద్యార్థుల ఆరోగ్యం,భద్రత ఎంతో ముఖ్యం**

ప్రస్తుతం రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు తాజా,వేడి ఆహారం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలన్నారు .విశ్రాంత,తరగతి గదుల్లో దోమలు చొరబడకుండా ద్వారాలు,కిటికీలదగ్గర

>>2

# విశాఖలో జిఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ

## 160 ఎకరాల్లో నిర్మాణం

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలి ఏవియేషన్,ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని విజయనగరంజిల్లా భోగాపురంలో ఏర్పాటు చేయనుంది. జిఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ పేరుతో రానున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ రేపు విశాఖలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (1215), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా

>>2



సోమవారం కన్హా శాంతి వనాన్ని సందర్శిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, పక్కన రామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్

# ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం

## హైదరాబాద్ శివారులోని కన్హా శాంతివనం సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 15.ప్రభాతవార్తప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతి వనాన్ని సిఎం చంద్రబాబు సోమవారం సందర్శించారు. వనానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్ ఘన స్వాగతం పలికారు. శాంతి వనాన్ని సందర్శించిన తరువాత దాజీతో సిఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కన్హా శాంతి వనంలో హార్ట్ ఫుల్నెస్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను గురించి చర్చించారు. శాంతి వనంలో జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి, పర్యావరణం, వ్యవసాయం, ధ్యానం, యోగా శిక్షణపై చంద్రబాబుకు దాజీ వివిధ అంశాలను వివరించారు. ఏపిలో హార్ట్ ఫుల్నెస్ కార్యాలయం ఏర్పాటు చేయడంపై దాజీతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేశారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో మొత్తం 1400 ఎకరాల్లో కన్హా శాంతి వనాన్ని శ్రీరామచంద్ర మిషన్ అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌ను ఈ ఆశ్రమంలో ఉంది. 8 లక్షలకు పైగా వివిధ జాతుల వృక్షాలతో బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ ఆశ్రమం పెద్దఎత్తున పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. కన్హా ధ్యానమందిరం అధ్యక్షులు దాజీతో

>>2

## 'ఓటు చోరీ'పై రగడ..

### రాహుల్, ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పాలన్న బిజెపి సభ్యులు

## కొలంబియాలో లోయలో పడిన బస్సు 17 మంది విద్యార్థులు దుర్మరణం

## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

9లో

వార్త

ఒక మంచి పని చేసి ఊరుకో! దాని బాగోగుల గురించి చర్చించుకోవలసింది ఇతరులు నీవు కాదు.

-పైథాగరస్

# విశ్వ 'దీపావళి'!

భారతీయుల సంస్కృతి, జీవన విధానంలో వేలాది సంవత్సరాలుగా దీపావళి వెలుగులు నింపుతోంది. తాజాగా అంతర్జాతీయంగా యునెస్కో వారసత్వ సంపద జాబితాలెక్కి మరింత ప్రపంచవ్యాప్త సొబగులందుకుంటోంది. యునెస్కో ఇన్‌టాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ జాబితాలో ఈ పండుగను చేర్చారు. ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో యునెస్కో తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీపావళి అనగానే నరకాసుర వధ అనంతరం జనం కేరింతలతో ఆనందమైఉత్సాహంతో ఇంటింటా దీపాలను వెలిగించి చేసుకున్న సంబరం గుర్తొస్తుంది. పురాణ కథలు వింటుంటే అలనాడు త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు 'దీపావళి'ని జరుపుకున్నట్లు పౌరాణిక కథకులు చెప్తుంటారు. అమావాస్య నాటి చీకట్లను తొలగించుకుని జిలుగువెలుగులు విరజిమ్ముతూ జనాన్నిఆనంద డోలికల్లో ముంచెత్తేదే దీపావళి. ఇప్పటికే భారత్‌కు సంబంధించిన కళా సాంస్కృతిక వారసత్వ సంపదలో 10అంశాలకు యునెస్కో గుర్తింపు లభించింది. కోల్‌కతా దుర్గాపూజ, కుంభమేళా, యోగా, వేదపఠన సంప్రదాయం, గుజరాత్‌లోని గర్బా నృత్యం రామాయణ ఇతిహాసగాథను ప్రస్ఫుటింపచేసే రామ్‌లీలా సంప్రదాయ ప్రదర్శనలతోపాటు 16వ అంశంగా నవ్య దీపావళి స్థానం దక్కించుకుంది. ఈ సంప్రదాయాలన్నీ చిరకాలంభద్రంగా కాపాడుకోవాల్సిందే. తరతరాలకు అందించాల్సిందే. భారతీయత నుంచి విడ దీయలేని, విడదీయరాని పండుగ. భారత్‌లో తొలిసారి జరిగిన యునెస్కో ఇంటాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ సమావేశంలో 80 దేశాలు సమర్పించిన 67 నామినేషన్లను కమిటీ పరిశీలించింది. 'దీపావళి'ని ప్రస్తుతించిన ఈ సందర్భంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పండుగను,దానికి వచ్చిన విశేష గుర్తింపును భారతీయ సంస్కృతి, నైతిక విలువలకు దగ్గర సంబంధమున్న పండుగగా మరింత ప్రతిభావంతంగా జరుపుకునేవారసత్వ సంప్రదాయానికి వచ్చినట్లుగా కొనియాడారు. ఈ విధమైన గుర్తింపుతో ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగకు మరింత ప్రజాదరణ పెరుగుతుందని అభిలషించారు.కాగా ఈ విషయాన్ని ఈ వేడుకను ప్రపంచానికి బలంగా తెలియచేయడానికి ప్రత్యేక దీపావళి వేడుకలను నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది.యునెస్కో గుర్తింపుతో 'దీపావళి' విశ్వవేదికకు ఆలంబనగా మిరుమెట్లు గొలుపుతోంది. దీపాలు వెలిగించి 'తిమిరం మీద సమరా'నికి సన్నద్ధమైనట్లు వెలుగులు విరజిమ్మేదే ఈ పండుగ. ఈ పండుగను లక్ష్మీదేవి మన ముంగిటకొచ్చినట్లుగా కూడా భావిస్తారు.అందుకే ఆ రోజున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే తమ లోగిళ్లను శుభ్రపరుచుకొని రంగవల్లులు, ఫలపుష్పా లతో అలంకరించి దీపాలు వెలిగిస్తారు. మహిమాన్వితమైన లక్ష్మీ పూజ చేసి ఆ దేవతను ఆహ్వానిస్తారు. అలాంటి పండుగలు సంపద వృద్ధికి,వెలుగుల సంవృద్ధికి ప్రతీకలుగా విరాజిల్లుతుంటాయి. ఇంతటి ఆధ్యాత్మిక భావనలతో పాటు లౌకికంగా కూడా ప్రాశస్త్యమున్నఈ పండుగను ఇతర దేశాల్లో ఉన్న మన వాళ్లంతా ఆచరించి తరిస్తారు.ఇప్పుడు ఆ పండుగకు యునెస్కో గుర్తింపుతో విశ్వభావన మొదలౌతుంది. ప్రతి భారతీయుడికి, దీపావళి అనేది లోతైన భావోద్వేగం.ఇది తరతరాలుగా అనుభూతి చెందుతోంది. జీవిస్తోంది. ఆస్వాదిస్తోంది అంటూ దీపావళిని యునెస్కో గుర్తింపుకు స్వీకరించినవేళ కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఎంతో భావోద్వేగంతో ప్రసంగించారు.ఈగుర్తింపు నేపథ్యంలో యునెస్కో పునరుద్ధరణ, శాంతి చెడుపై మంచి విజయం సాధించాలన్న మానసిక భావనను మానవాళి వాంఛను గౌరవిస్తోందని అన్నారు. దీపావళిని యునెస్కో వారసత్వం సంపద జాబితాలో చేర్చినందుకు పాకిస్థాన్ దౌత్యవేత్త షోయాజ్‌స ద్వారా భారత్‌ను అభినందించారు. ఇదే సమ యంలో బంగ్లాదేశ్ ప్రతిపాదన తంగైల్ సంప్రదాయ చీర నేత కళ, అఫ్ఘానిస్థాన్ నుంచి బెహజాద్ శైలిలో సూక్ష్మ చిత్రలేఖనాన్ని కూడా యునెస్కో జాబితాలో చేర్చారు. పురుషులు ప్రత్యేకించి చేసే అబా బిస్త్ తయారీ కళ. అభ్యాసాలను కూడా యునెస్కో స్వీకరించడం సర్వే సర్వత్రా అందరూ సంతోషించారు.ఇరాక్, జోర్డాన్, కువైట్ దేశాలకు చెందిన కొన్ని సాంస్కృతిక కళాంశాలకు కూడా భారత్‌వేదికగాయునెస్కో తన జాబితాలోకి తీసుకోవడం శోభస్కరమైన కార్యాచరణగా భావించారు.యునెస్కో అంతర ప్రభుత్వ కమిటీసమావేశానికి భారత్ ఆతిధ్యమివ్వడం అదే సభలో యునెస్కో నిర్ణయాలు ప్రకటించడం భారతీయ కళా జగతికి ప్రాణం పోసినట్లయింది. దీపావళిని యునెస్కో మానవజాతి అవ్యక్త సాంస్కృతిక వారసత్వ సంపదగా లిఖించడం సర్వమానవాళికి పాటించదగిన వేడుకలా కీర్తించబడడమే. ఎంతోమంది వ్యాపారస్తులు కొత్తఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించే ధనలక్ష్మి పూజలకు పక్రమిస్తారు.నూతనవాణిజ్య దస్త్రాలను ప్రారంభిస్తారు. దీపావళి అనగానే మానవ కుటుంబ బంధాలను సామాజిక బంధాలను ఒకే వేదికపై తెచ్చే వేడుకగా భాసిల్లుతుంది. ఒక విధంగా అజ్ఞానాంధకారంలో మునిగిన ప్రపంచాన్ని దీపావళి శాసిస్తుందని వెలుగులు నింపుతుందని ఆశిస్తుంటారు. అందుకే టపాసుల వంటి బాణసంచాలతో దేశం యావత్తూ దేదీప్యమానంగా వెలిగిపోతుంది. దీపావళి గుర్తుగా వరుసగా దీపాలను వెలిగిస్తారు.చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా 'దీపావళి'పండుగ జరుపుకుంటారని, 'తమసోమా జ్యోతిర్గమయా' అనేవేదవాక్కు ఈ సందర్భంలో ప్రస్తావనార్హం. చీకటిలోంచి నన్ను వెలుగులోకి నడిపించు అనే ప్రగతి శీల దృక్పథాన్ని ప్రతిఫలించేదే దీపావళి.



అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.

వి. జాన్సన్



ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.

అబ్రహంలింకన్

# యాచక రహిత దేశంగా భారత్?

**పట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వృత్తిలో వున్నవారిని గుర్తించి వారికి ఉపాధి,ఉద్యో గ అవకాశాల కల్పనకు దోహదపడే 'స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో' శిక్షణ ఇవ్వాలి.యాచక వృత్తిలో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వృత్తిలో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం యాచక వృత్తిలో వున్నవారికి ఉచిత విద్య,వైద్యం అందించాలి. అలాగే బాలలకు విద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య, వృత్తి విద్య అందించాలి. వారి సామాజిక, ఆర్థిక సాంస్కృతిక,వికాసానికి దోహద పడే వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీల పరిధిలో నగరాలలో మెట్రోనగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వృత్తి నిషేధచట్టాల అమలు, వారి పునరావాసం కోసం 'నోడాల్ అధికారిని' నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.**

నేదునూరి కనకయ్య

సమాజంలో ఆడుక్కోవడం (యాచక వృత్తి) సంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ వరకు కొనసాగుతూనే వుంది. ఆనాడు ధర్మంకోసం ప్రజా రక్షణ కోసం ఉండేది కానీ నేడు యాచక వృత్తివిధానాలు మారాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు'నోట్ దేవో వోట్ లేవో' నినాదంతో యాచక వృత్తి కొత్త రూపురేఖలు మార్చుకుంది.1956లో హైదరాబాద్ నగరం ఎ.పి. రాజధానిగా ఏర్పాటైన రోజుల్లో యాచక వృత్తి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. యాచకరహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం యాచకవృత్తి (భిక్షాటన)పై ఆధారపడి జీవిస్తున్న వారిపై సర్వే చేసింది. 1956లో ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలోయాచక వృత్తిపై ఆధారపడిన వారి సాంఘిక 'సామాజిక ఆర్థిక' ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేత సర్వే చేయించింది.1956లో భిక్షాటన వృత్తిలో వున్న వారిసంఖ్య 5000మంది వుండగా 2016 నాటికి 25000కు పెరిగింది. గత 60ఏళ్ల హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో యాచకుల సంఖ్యలో పెరుగుదల400 శాతం వుంటే ఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వృదిరేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్లో పెరిగిన జనాభాతో సమానంగా భిక్షగాళ్ల(యాచకుల)సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. వ్యక్తులు భిక్షాటనను వృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం 'వృద్ధాప్యం' పేదరికం నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి వలస వచ్చిన వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థిక ఒత్తిడి అప్పుల భాధలు తట్టుకోలేని వారు హైదరబద్ వచ్చి భిక్షాటన వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ వెల్ఫేర్ స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్లో యాచకవృత్తిపై ఆధారపడినవారు 10466వరకు ఉన్నారని వారి వార్షికాదాయం రూ.15కోట్లవరకు ఉంటుందని అంచనా వేసింది. వీరి ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం,నివాసం, తాగుడు 'డ్రగ్స్' సినిమా మొన్నగువాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలో తేలింది. యాచకవృత్తిలో(భిక్షాటన వృత్తి) వున్న 82 శాతం సమాజంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన వారేనని స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వేలో తేలింది.వాస్తవంగా యాచక వృత్తి లోవున్న వారు2 శాతం మాత్రమే మిగతా వారుఇతర వృత్తులు చేసుకునే శక్తి వుండి కూడా బద్ధకించో మాఫియాగా మారో ఈ వృత్తిపై స్థిరపడ్డారని సర్వేలో తేలింది. దేశం గణనీయమైన అభివృద్ధి జరిగిన యాచకవృత్తి ఒక సామాజిక సమస్యగా నిలిచింది. దేశంలో భిక్షాటన పేరు మీద పలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు అక్రమార్కులు భిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తు మందు ఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేనివారు పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు.వర్ధమాన పేద దేశాలతో పాటు అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా యాచకుల సమస్య ఉంది. భిన్న సంస్కృతులు,ఆచారాలు,జీవన విధానాలు, తీవ్ర జీవవైవిధ్యం ఉండే భారత్ లాంటి దేశంలో యాచకులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని. అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు



లేని వారు భిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేశాయి. 1959 లో బాంబే భిక్షాటన నిషేధిత చట్టం అమలుకునోచుకోలేదు. దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు,మసీదులు, చర్చిల వద్ద భిక్షగాళ్లు ఎక్కవ సంఖ్యలో ప్రత్యక్షమోతున్నారు. దేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం4లక్షల మందికి పైగా యాచకులున్నారు.వీరిలో పురుషులు 2.21లక్షలు, మహిళలు1.91 లక్షలు వున్నారని తేలింది. వెస్ట్ బెంగాల్లో 81 వేల మంది భిక్షాటనలో ప్రథమ స్థానంలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్,బీహార్ మధ్యప్రదేశ్, రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.భిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పసి పిల్లలను ఎత్తుకవెళ్లి వారిని వికలాంగులను చేసి దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో భిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. ట్రాఫిక్ జంక్షన్లలో యాచకుల ద్వారా ఆక్సిడెంట్లు జరిగిన కేసులు కూడా నమోదైనాయి. పట్టణాలలో గంజాయి వర్తకులు భిక్షగాళ్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. డ్రగ్స్,మాదకద్రవ్యాల అమ్మకందార్లు భిక్షగాళ్లను రక్షణ కవచంగా వాడుకొని వ్యాపారం చేస్తున్నారు. అలాంటి వారిని కట్టడిచేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి సూచించింది. భిక్షాటనలో వున్నవారి సంఖ్యపై సర్వే చేయాలని, వారి పునరావాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చెయ్యాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. దేశంలో వున్న పురపాలకసంఘాలు భిక్షాటనలో వున్నవారికి నివాసం,ఆహారం, ప్రాణరక్షణ మందులు ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని సూచించింది.భిక్షగాళ్ల పునరావాసం సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం "స్మైల్" పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. రాబోయే ఐదేళ్లలో20 వేల మంది భిక్షగాళ్లను భిక్షాటన వృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవ ప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించింది. 'స్మైల్ పథకంలో హిజ్రాలను చేర్చారు.'హిజ్రాల పట్ల' సమాజంలో వున్న చిన్నచూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రథమైన జీవితానికి భరోసా,భద్రత కల్పించాలని నిర్ణయించడమైంది.'యాచక వృత్తి' నిషేధిత చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అయినప్పటికీ కొన్ని ప్రభుత్వాలు చట్టాల అమలులో ఉదాసీనత 'నిరక్ష్య వైఖరి' అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించకపోవడం లేదా వేరే కార్యక్రమాల కొరకు నిధులను మళ్లిస్తున్నాయి.కర్ణాటక రాష్ట్రప్రభుత్వం బెంగుళూర్‌లో భిక్షగాళ్లు ఎక్కువ వున్న 70 ప్రాంతాలను గుర్తించింది. భిక్షాటన చేస్తున్న101మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగుళూరులో 720 మంది భిక్షాటనలో వున్నట్లు లీగల్ సర్వీసెస్ అథారిటీ గుర్తించింది.భిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు1098 టోల్ ఫ్రీనెంబర్ ఏర్పాటు చేసింది. బీహారులో కూడా భిక్షాటన వృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు ట్రంప్ అతని కూతురు ఇవాంఖ ఢిల్లీకి వచ్చిన సందర్భంగా 'భారత్‌ను యాచక రహిత దేశంగా' చెయ్యాలన్న ప్రతిపాదన వచ్చింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం' ఫైలెట్ ప్రాజెక్టుగా' రూ.100 కోట్లతో హైదరాబాద్‌ను ఎంపిక చేసింది. ఈనిధులను సద్వినియోగం చేసుకుంటే యాచకులను భిక్షాటన నుండి తప్పించవచ్చు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలుచేసి హరిజన,గిరిజన, బిసి,మహిళా మైనార్టీ వర్గాల సంక్షేమానికి యువత సాధికారిత సాధనకు పాటుపడాలి. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం యాచకులు వర్తింప చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించి పేదరికం నుండి విముక్తి కలిపించాలి. పట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వృత్తిలో వున్నవారిని గుర్తించి వారికి ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు దోహదపడే 'స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో' శిక్షణ ఇవ్వాలి.యాచక వృత్తిలో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వృత్తిలో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం యాచక వృత్తిలో వున్నవారికి ఉచిత విద్య,వైద్యం అందించాలి. అలాగే బాలలకు విద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య,వృత్తి విద్య అందించాలి.వారి సామాజిక,ఆర్థిక సాంస్కృతిక,వికాసానికి దోహద పడే వృత్తి విద్యా కోర్సులద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి.ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీల పరిధిలోనగరాలలోమెట్రో నగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వృత్తి నిషేధచట్టాల అమలు, వారి పునరావాసం కోసం 'నోడాల్‌అధికారిని' నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.యాచకుల కొరకు షెల్టర్లు నెలకొల్పాలి.షెడ్స్‌ల్లో మౌలికసదుపాయాలుకల్పించాలి. యచకులకు గుర్తింపుకార్డులు రేషన్‌కార్డులు ఇవ్వాలి. ●

# రాజకీయ వారసత్వానికి చరమగీతం లేదా?

బుగ్గన మధుసూదనరెడ్డి

రాజకీయ వారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతాఉద్యమించాలి. ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే కొంతమంది నాయకులకు, పాలకులకు పుణ్య కాలం కాస్త గడిచిపోతుంది. ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది, తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పి కొట్టాలి.అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే అలా వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి, నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు. మన నోట్లో మట్టి కొట్టడం తప్ప. అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టు పట్టి పోయింది. ఉదాహరణకు కేంద్ర ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. జవహర్ లాల్ నెహ్రూ మొదలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వరకు కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతవని ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం. వాటి నుంచి నేటికీ భారత మాత ప్రజలు బయట పడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఒక దౌర్భాగ్య స్థితిగా,ఒక దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా ఇంకా,మరింతగా వెసలుబాటుతనానికి గురి అయ్యి మున్ముందు భారీమూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకం ఈ నిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా, సమాధి చేసేలా మనం చైతన్యమవ్వాలి. లేకపోతే మన పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందలా తయారు అవుతుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఏదిఏమైన సుదీర్ఘ కాలంగా భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని, రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థకంగా మారిపోవడం తథ్యం.ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకే త్రాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా తగలకుండా ప్రతిఘటించాలి.అందుకు అందరూ చెయ్యి చెయ్యి కలిపి ఈ వారసత్వ రాజకీయాలను తరిమితరిమి కొట్టి కనీసం నామరూపాలు లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యతఅందరి భుజస్కంధాలపై ఎంతైనా వుంది.అప్పుడే మన ముందు తరాల ప్రజలకు ఒక మంచి భవిష్యత్‌ను ఇచ్చిన వారమవుతాము. కాబట్టి మన ప్రజలంతా ఈ రాజకీయ వారసత్వంపై కన్నెర్ర చేసి మరీ మన ఉనికిని కాపాడుకోవాల్సిన మంచి శుభ తరుణం ఇదే! ప్రజాస్వామ్యం వర్థిల్లాలి! రాజకీయ వారసత్వం అనే అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతా యుద్ధప్రాతిపదికన ఉద్యమించాలి! ●

# ప్రజావాక్కు



## ఆదిలాబాద్‌కు పర్యాటక బలం

**ఆధ్యాత్మికతకు,**ప్రకృతి సౌందర్యానికివిడదీయలేని సంబంధం ఉంది. ఆధ్యాత్మిక ప్రశాంతతను కోరుకునే భక్తులకు కొండలపై కొలువైన దేవాలయాలు ప్రత్యేకఆకర్షణగా నిలుస్తున్నాయి.ఆదిలాబాద్ జిల్లాలోని కైలాస్ టేకిడీ శివాలయం, బహరాంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం ఇటువంటి ఆధ్యాత్మిక కేంద్రాలుగా వెలుగులోకి వస్తున్నాయి. సహజ వనరులతో నిండిన కొండ ప్రాంతాల్లో నెలకొన్న ఈఆలయాలు భక్తులను విశేషంగాఆకర్షిస్తున్నాయి. కైలాస్ టేకిడీ శివాలయం శివభక్తులకు పవిత్ర క్షేత్రంగా పేరుగాంచింది. కొండపైఉన్న ఈఆలయానికి చేరుకునే ప్రయాణం భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. రవాణా, చిన్నవ్యాపారాలు, వసతి సదుపాయాలు వంటి రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం రావడానికి ఇది దోహదపడుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

**సమాజంలో** చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడులసంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది.యునిసెఫ్‌నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతంబాలికలు లైంగిక వేధింపులకు గురవు తుండగా, వాటిలో90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది.ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి.బాధితులు భయంతో మౌనంగా ఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

- కె.ఎల్. రామారావు, హైదరాబాద్

## గురుకులాల్లో ఎలుకలు?

**తెలంగాణ** రాష్ట్రంలో ఉన్న వివిధ గురుకులాల్లో ఎలుకల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. భోజన శాల, స్టోర్ రూమ్, వంట సామాగ్రి, ఆహార పదార్థాలనుపాడు చేయడం, విద్యార్థులు నిద్రపోతున్నప్పుడు కొరకడం వంటివి ఎక్కువగా జరుగుతున్నాయి. ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులు ఎలుకల నివారణకు బోన్‌లు, మందులు పిచికారీ వంటి తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

## రసాయనాలను నియంత్రించాలి

**ఆధునిక** వ్యవసాయంలో అధికదిగుబడి కోసం రసాయన పురుగుమందుల వాడకం అనివార్యమైంది. అయినప్పటికీ, వీటి అశాస్త్రీయ వినియోగం మానవఆరోగ్యంపై, పర్యావరణంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ స్థితిలో, వీటి వాడకాన్ని నియంత్రించి,సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యవసరం.రసాయన శేషాలు పంటలలో నిలిచిపోయి, వాటిని తినే ప్రజల్లో క్యాన్సర్, నాడీ వ్యవస్థ లోపాలు, వంధ్యత్వం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. సరైన రక్షణ లేకుండా మందులు కొట్టే రైతులకు ఊపిరితిత్తులు, చర్మ సంబంధిత రుగ్మతలు వస్తున్నాయని పరిశోధనలు నిరూపించాయి. అంతేకాక, ఈ మందులు పంటలకు మేలు చేసే తేనటీగలు వంటి స్నేహపూర్వక కీటకాలను నాశనం చేసి, పరాగ సంపర్కానికి అడ్డుకట్ట వేస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ముప్పైఐదు పాస్ మార్కులు!

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో విద్యాశాఖలో విప్లవాత్మకమైన మార్పులు చేస్తూ ఉన్నారు.భారత ప్రధానిగా ముచ్చటగా మూడుసార్లు ఎన్నికైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పరీక్ష పై చర్చ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చదువు చెబుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విధిగా అత్యధిక సంఖ్యలో పాల్గొనమనివిజ్ఞప్తి చేస్తూఉన్నారు. ప్రచారం మాధ్యమాల ద్వారా కోరుతూ ఉన్నారు. మరీ ముఖ్యంగా విద్యాశాఖ అధికారులు విద్యార్థిని విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చేయమని రిజిస్ట్రేషన్ చేయమని చెబుతూ ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇది జరుగుతూ ఉన్నది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## భారతదేశ ఆస్తి యువతే

**తెలంగాణ** రాష్ట్రంలో ఈరోజు ప్రజాస్వామ్య పండుగ నడుస్తోంది. ఒకవైపు ఐడియాస్ ఫర్ ఇండియా సంస్థ భారత దేశంలో ప్రజాస్వామ్యం తిరోగమనంలో ఉంది అంటూ అంటున్న వేళా యువత రాజకీయాలను బాగా ప్రభావితం చేస్తున్నారు. మరో వైపు యువతే విధాన నిర్ణయాలు చేసే స్థాయికి చేరుకున్నారు. అయితే అన్నిరాష్ట్రాలలో ఇదేకదా జరిగేది అని మీకు అనుమానం రావొచ్చు. కలాం గారు అన్నట్టు భారత దేశ ఆస్తి ఈ యువతే కాబట్టి ఈ యువత ప్రోత్సహించాలి.

- భారత అవినాష్, జనగామ

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సంక్షోభం అంచున రైతులు

బొల్లిముంతసాంబశివరావు

నేడు ఆంధ్రప్రదే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. సమస్యల వలయంలో కొట్టుకొట్టుమిట్టాడుతున్నారు. పంటలకు సరైన ధరలు లభించకపోవడం, పెట్టుబడికి తగినంత ఆదాయం రాకపోవడం, అప్పుల భారం, మార్కెట్ దోపిడీ, రుతుపవనాల మార్పు, కరువు,వరదలు, తెగుళ్లు, సరైన మౌలికసదుపాయాలు లేకపోవడం వంటి సమస్యలు ఆంధ్రప్రదే రైతులను ముట్టడించి ఉన్నాయి. రైతురోజువారి సంపాదన 27 రూపాయల కన్నా తక్కువ ఉందంటే రైతుల పరిస్థితి ఏమిటో తెలుస్తుంది. పంటల సేద్యపు ఖర్చులు పెరుగుతున్నా, పంటలకు న్యాయమైన ధరలు మాత్రం లభించడం లేదు. కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రైతాంగ ప్రయోజనాలకు కాకుండా, బడావ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటున్నాయి. అసలుకేంద్రం ప్రకటించే మద్దతు ధరల నిర్ణయమే రైతాంగ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంది. సేద్యం ఖర్చు, కుటుంబ శ్రమ, కౌలుఖర్చు, అప్పులకు వడ్డీ తదితరాలు కలిపి పంటఖర్చును నిర్ణయించకుండా, పంటఖర్చు, కుటుంబ శ్రమను మాత్రమే లెక్కించి, దానిపై 50శాతం పెంచి మద్దతుధర ప్రకటించి స్వామినాథన్ సిఫార్సులు అమలు జరిపినట్లు కేంద్రప్రభుత్వం మోసంచేస్తున్నది. ఫలితంగా మద్దతుధర రైతుకు ప్రయోజనంగా ఉండడం లేదు. కేంద్రప్రభుత్వం మద్దతు ధరల ప్రకటన, ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకోవడానికి మూడు వ్యవసాయ చట్టాలనుచేసి, రైతాంగ తీవ్ర ప్రతిఘటన వల్ల వాటిని విరమించుకున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన వాటిని అమలు జరుపుతూనే ఉంది. నేడు కొత్త విత్తన చట్టం ముసాయిదాను ప్రకటించి దాన్ని చట్టంగా మార్చి విత్తనంపై బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని నెలకొల్పనుంది. వ్యవసాయాన్నిదేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాలు అమలు చేస్తున్నది.అందులో భాగమే పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించకపోవడం, వరి క్వింటాల్ వాస్తవ ఉత్పత్తి ఖర్చు 2,090రూపాయలు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం 3,135 రూపాయల మద్దతుధర ప్రకటించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరమేలు రకానికి 2,388 రూపాయలు,మిగతా పంటలకు ప్రకటించక మద్దతు ధరలు కూడా ఈవిధంగానే ఉన్నాయి. కేంద్రప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుంటున్నది. మద్దతుధరల ప్రకారం పంటల కొనుగోళ్లను పక్కనపెడుతున్నది. కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొన్నామంటే, కొన్నామన్న విధంగా వ్యవహరిస్తూ ఉన్నాయి. ఏరాష్ట్రంలోనూ కనీసం మద్దతుధర కూడా పంటలకు లభించడంలేదు.ఆంధ్రప్రదేశ్‌లో ఏపంటకు మద్దతుధర లభించడం లేదు. వరి రైతుల పరిస్థితి దుర్భరంగా మారింది.తుఫాన్, భారీవర్షాలకు పంట దెబ్బతినగా, మిగిలిన పంట అమ్ముకుందామంటే మార్కెట్లో ధర ఒక్కసారిగా పడిపోయింది. తాలు, తేమశాతం, మట్టి వంటి నిబంధనల పేరుతో రైతుకు మద్దతు ధర దక్కడం లేదు.నూర్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయమని కేంద్ర ప్రభుత్వ సంస్థలు తిరస్కరించడంతో వరిరైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చిన్న,సన్నకారు రైతులు అవసరాల రీత్యానూర్చిన వెంటనే అమ్మడం జరుగుతుంది.వారి అవసరాలను గమనించిన వ్యాపారులు 75బస్తాకుఅదనంగా మరో రెండు కేజీలు తీసుకుని రూ.1450 మాత్రమే ఇస్తున్నారు. ఫలితంగా రైతులు బాగా నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మనం పండించే వరిని మనమే తినడంలేదని, అలాంటి వరిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఏమిచేస్తుందని ప్రశ్నించారు.బియ్యం తినడంవల్ల డయాబెటీస్తో పాటు ఇతరజబ్బులన్నీ వస్తాయని, రాబోయే రోజుల్లో ఎవరూ వరిని తినరని చెప్పారు. రైతులు క్రిమిసంహారక మందులు ఎక్కువ వాడుతున్నారని, వాటి కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడంలేదని, ఈసంవత్సరం 55 లక్షలటన్నులు కొనుగోలు చేశామని, వచ్చే సంవత్సరం కొనుగోలు చేయమని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటలు చాలా వింతగా ఉన్నాయి. రాష్ట్రప్రజలే కాకుండా,దేశ, విదేశాల్లో కూడా ప్రజలు బియ్యాన్ని ఆహారంగా తీసుకుంటున్నారు. బియ్యం తినకుండా మరి ఏమితినాలో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు.బియ్యం ఎవరూ కొనడం లేదనిచెప్పే చంద్రబాబు గారు, రేషన్ బియ్యంతో సహాపెద్దఎత్తున విదేశాలకు బియ్యం ఎగుమతి ఎలా జరుగుతున్నది. అమెరికా తదితర దేశాల నుంచి దేశంలోకి బియ్యం దిగుమతి ఎలా జరుగుతున్నది. బహుళజాతి సంస్థల దోపిడీ ప్రయోజనాల కోసం క్రిమిసంహారక మందులు దిగుమతి చేసుకుంటున్నది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలేగదా!వాటిని ఎందుకు నియంత్రణ చేయలేకపోతున్నారు. చంద్రబాబు చెప్పే మాటలన్నీ ధాన్యం ఉత్పత్తిని విడనాడి విదేశాల నుంచి దిగుమతి చేసుకునే విధానం మాత్రమే.ఇది కేంద్రప్రభుత్వ విధానంలోభాగమే.గత మూడు సంవత్సరాలుగా పెసరకు మద్దతు ధర లభించడంలేదు.ఎకరాకు దిగుబడి 2నుంచి4క్వింటాళ్లు వస్తుంది. క్వింటాఉత్పత్తి ఖర్చు 5 వేలు. ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర8,768 రూపాయలు. మద్దతు ధరకు ప్రభుత్వసంస్థలు కొనుగోళ్లు చేయడం లేదు. ప్రైవేట్ వ్యాపారులు 6 వేలకు మించి ధర ఇవ్వడంలేదు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదు.మొక్కజొన్నకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 2,400రూపాయలు. మొక్కజొన్న కొనుగోళ్లను ప్రభుత్వ సంస్థలు చేపట్టకపోవడంవల్ల ప్రైవేట్ వ్యాపారులు 17 వందలకు మించి ధర ఇవ్వకపోవడంవల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.కందికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 7,550రూపాయలు.బహిరంగ మార్కెట్లో 6వేలు మాత్రమే క్వింటాల్‌కి లభిస్తున్నది.శనగ,జొన్న,మినుములు,పత్తి,మిరప మొదలైన పంటలకు కూడా మద్దతుధరలు లభించడంలేదు. 2024 సాధారణ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పంటలన్నింటికి ధరలు పెంచిచేసి రైతులకు మేలుజరిగేలా చేస్తానని, ధరల స్థిరీకరణ కోసంనిధిని ఏర్పాటు చేస్తానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలు మర్చిపోయారు. ఏపంటరైతుకు ఆశించిన ధర కల్పించలేకపోయారు.ధరల స్థిరీకరణ నిధికి వైసిపిప్రభుత్వం 3వేలకోట్లు కేటాయిస్తే,చంద్రబాబు ప్రభుత్వం 300వందల కోట్లు మాత్రమే కేటాయించారు.దీనిద్వారా పంటలు కొనుగోళ్లు ఎలాసాధ్యం. కేంద్ర,రాష్ట్రప్రభుత్వ రైతాంగవ్యతిరేక విధాలకు వ్యతిరేకిస్తూ, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధరలు ప్రకటించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంస్థలే కొనుగోళ్లు చేయాలని,కార్పొరేట్ సంస్థలకు భూములు అప్పగించే విధానాలు విరమించాలని రాష్ట్రరైతాంగం ఉద్యమించాలి. ●

## విద్యార్థులకు రోబోటిక్ విద్యలో శిక్షణ కార్యక్రమం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం ఆధ్వర్యంలో ఐ4 రోబోటిక్ ఇన్స్టిట్యూట్ మరియు టెక్నోరీచ్ యూఎస్ఏ వారి సహకారంతో ఈ నెల 13, 14 తేదీలలో కరవధిలోని శివానంద విద్యాలయంలో విద్యార్థులకు రోబోటిక్ విద్యలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా జెఎస్ సిద్ధార్థ, అనర్హ్య పోలిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు అలాగే ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఆరు పాఠశాలలు నుండి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆసక్తికరంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ట్రస్ట్ తరఫున రాయని సుబ్బరామయ్య పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఎక్కువగా పీజీఎన్ఎఫ్ తరఫునుంచి నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా జడ్పీ హైస్కూల్స్ అయినా బూదవాడ రావినూతల ఇంకొల్లు దుద్దుకూరు, చెన్నారెడ్డిపల్లి, కరవది శివానంద పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు వారోత్సవాలు ప్రారంభం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఇంధన పొదుపు వారోత్స వాలు 2025లో భాగంగా సోమవారం ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ కట్టా వెంకటేశ్వర్లు వారి ఆధ్వర్యంలో ఇంధన పొదుపు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలికి ముఖ్య అతిధిగా జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ హజరై జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని విద్యుత్ భవన్ వద్ద నుంచి చర్చి సెంటర్ వరకు కొనసాగించి అక్కడ మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఇంధన పొదుపు చాలా ముఖ్యమని భావితరాలకు మనం ఇంధనం అందించాలంటే పొదుపుగా వినియోగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి.గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. సూపరింటెండింగ్ ఇంజినీరు కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శిలాజి ఇంధనం తరిగిపోతుందని వాటికి బదులుగా పునరుత్పాదక విద్యుత్ శక్తిని వినియోగించాలి అని జిల్లా ప్రజలను కోరారు. అందుకోసమే ఈ అవగాహన ర్యాలీ అని తెలిపారు. ఈ ర్యాలిలో విద్యుత్ శాఖ ఈఈలు నాగేశ్వరరావు, ఉషారాణి, సీనియర్. అక్కౌంట్స్. ఆఫీసర్ సుబ్బారావు, డిఈఈలు పాండురంగా రావు మోహన్, విద్యుత్ శాఖ సిబ్బంది, ఏపిటీఏస్ ఎస్.ఐ పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 74వ వర్ధంతి ఘన నివాళులు

**జె.పంగులూరు డిసెంబరు 15 ప్రభాతవార్త**



గాంధీజీ దేశ స్వతంత్రం కోసం పోరాడితే పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర కోసం పోరాడి అసువులర్పించారని ఉపాధ్యాయుడు వి.పి. సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన పంగులూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 74 వ వర్ధంతి ని పురస్కరించుకుని సోమ వారం పంగులూరులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వి.పి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర కోసం రాష్ట్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని పలువురు వ్యాఖ్యానించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం, తొలి భాషా ప్రయుక్త ర్నాష్ట్ర కోసం జీవితాన్ని త్యాగం చేశాడన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ సోము నాగేశ్వరరావు, నున్న వెంకట్రావు, పోలిశెట్టి సాయిబాబు, పోలిశెట్టి రామచంద్ర రావు, నున్న శ్రీనివాసులు, కోట జగదీష్, తవ్వ వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కరణం హనుమంతరావు, షేక్ కాలేశావలి, బాచిన ఆంజనేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిచిన తాసిల్దార్ పి. సింగారావు

**జె. పంగులూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని రామకూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తాసిల్దార్ పి. సింగారావు, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి సోమవారం ప్రారంభించారు . వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరి పంట సాగుచేసిన పంట నమోదు చేయించు కున్న ప్రతి రైతు ఉపయోగించుకోవాలని, ఏ ఒక్కరు రైతు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు 2,389 రూపాయలు కంటే తక్కువకి అమ్ముకోవద్దని తెలియజేశారు. వడ్లు అమ్మిన తర్వాత 24 గంటల్లోపు రైతు ఖాతాలకి డబ్బులు జమ అవుతాయన్నారు. కావున ఈ అవకాశాన్ని వరి సాగు చేసిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్. ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, కొండమందులూరు సొసైటీ సీ.ఈ.ఓ. శ్రీనివాసరావు, సొసైటీ టెక్నికల్ అసిస్టెంట్లు, వ్యవసాయ సహాయకులు సి.హెచ్. హరిబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

## రూ.కోటి 45 లక్షలతో పనులకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ శంకుస్థాపన

**సంతనూతలపాడు, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని వీఐపీ రహదారి చర్చి సమీపంలో కోటి 45 లక్షల రూపాయలు వ్యయంగా గల ఆర్అండ్‌బి రహదారి సీసీ రోడ్లు, సైడు కాలువలకు సోమవారం నాడు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. సుదీర్ఘంగా గత ఎంతో కాలంగా నిలిచిపోయిన సంతనూతలపాడులోని పశువుల హాస్పిటల్ రహదారి పక్కన నుండి ఎమ్మెస్సార్ కళాశాల కొణిజేడు డొంక టర్నింగ్ వరకు గల సీసీ రోడ్లను, సైడు కాలువలను అదే విధంగా సంతనూతలపాడు పోలీసు స్టేషన్ పక్కన గల పంచాయతీ రహదారి మొదటి నుండి బ్రహ్మంగారి గుడి వరకు సీసీ రోడ్లు, సైడు కాలువలను ఈ సందర్భంగా నిర్మించనున్నారు. మొత్త 760 మీటర్లలో రహదారికి సీసీ రోడ్లు, సైడు కాలువలను ఆర్అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. వర్షం పడితే ఈ వీఐపీ రహదారి ప్రధానంగా మాగాణిగా మారి తరచూ ప్రజలు సుదీర్ఘ కాలం నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షం పడితే ఈ రహదారి చిత్తడి, చిత్తడిగా మారి ప్రజలు అవస్థలు వర్ణణాతీతంగా మారిపోయింది. ఎట్టకేలకు దెబ్బతిన్న ఈ రహదారికి ఎమ్మెల్యే విజయ్‌కుమార్ శంకుస్థాపన చేయడంతో ఆయా కొనిజేడు డొంక వాసులు ఆనందోత్స వాలను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో టీడీపీ పాలనలో అభివృద్ధిసంక్షేమం ముందంజలో ఉన్నట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సభకు మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు అధ్యక్షత వహించారు. మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు కోరిక మేరకు తాను ఆర్అండ్‌బి శాఖ ద్వారా ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసినట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా వివిధా గ్రామాలకు రోడ్లు, సైడు కాలువలకు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. బేస్తవారిపేట నుండి ఒంగోలుకు 4 వే లైన్ నిర్మాణానికి కృషి జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంతనూతలపాడు అంబేద్కర్ నగర్లో ఒక బ్రహ్మాండమైన కమ్యూనిటీ హాల్ త్వరలో నిర్మిస్తామన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తన వద్దకు రావాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా సంతనూతలపాడు నియోజకవర్గంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు తాను ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ జాన్ వలి, ఆర్అండ్‌బి జేఈఈ దాసరి మాధవరావు, తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, ఎంపీడీవో డి.సురేష్‌బాబు, ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, పారిశ్రామిక వేత్త కొప్పోలు రామారావు, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, ఆలయాల చైర్మన్‌లు దుంపా సుబ్బారెడ్డి, ఎస్.ఉమామహేశ్వరరావులు, గుమ్మలం పాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్, గుమ్మలం పాడు సొసైటీ అధ్యక్షుల బి.రంగనాయ కులు, మార్కెట్ కమిటీ డైరక్టర్ కేవీ శ్రీలత, సొసైటీ డైరక్టర్ టి.నరసింహా రావు, విద్యుత్ లైన్ మెన్ షేక్ వహాబ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎస్‌వి సుబ్బారావు, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు షేక్ నాయబ్, కాలేషా, నువ్వుల మీరయ్య, నాదెళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## బూచేపల్లి ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ

**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం చిలకపాడు హైస్కూల్లో సోమవారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 37 మంది పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.స్వప్న రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు పీఎంకే ఆత్రేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అమరజీవి ప్రాణత్యాగ ఫలితమే తెలుగురాష్ట్రం అవతరణ









**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి**

**ఒంగోలు, ప్రభాతవార్త**

అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు రాష్ట్రం అవతరించిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ ఎదురుగా ఉన్న శ్రీ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజలందరికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి 15 కేజీల కిలోల బరువు తగ్గిన తర్వాత ప్రజలందరూ కూడా ఆయనకు సంఘీభావం తెలిపి మహా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అమజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి మరణించిన 10 నెలల తర్వాత ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రభుత్వం ప్రకటించిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మ అర్పణ దినోత్స వంగా గత సంవత్స రం అధికారకంగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఆయన చెప్పారు. శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగానికి చిహ్నంగా అమరావతి రాజధాని లో 55 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పట్టుదల దేశ వ్యాప్తంగా వ్యాపించే విధంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని ఆయన చెప్పారు. ఆంధ్రుల పౌరుషానికి ప్రతీకగా భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. మహాత్మాగాంధీ చేపట్టిన స్వాతంత్ర్య ఉద్యమంలో శ్రీ పొట్టి శ్రీరాములు చురుకుగా పాల్గొన్నారన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎన్ విజయ్ కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అవోక్‌రెడ్డి, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ నాయక్, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, ఒంగోలు అర్బన్ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ హామీలు ఇస్తా ఎక్కువ పనులు చేస్తా

- మెరుగైన విద్యా వ్యవస్థ కై కూటమి ప్రభుత్వం కృషి
- కష్టపడి చదివితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు
- ప్రజల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ
- నియోజకవర్గానికి 30 హెల్త్ సెంటర్లు మంజూరు
- మంత్రి గొట్టిపాటి వెల్లడి









**కొరిశపాడు, డిసెంబరు 15, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని రావినూతల గ్రామంలో సోమ వారం అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభోత్స వాలు చేశారు. ఉదయం 10 గంటల ప్రాం తంలో గ్రామానికి వచ్చిన ఆయన ముందుగా గ్రామపంచాయతీ ఆఫీసు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం సభా వేదిక వద్దకు చేరుకున్న ఆయన ఆంధ్ర రాష్ట్ర అవతరణకై ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ టిడిపి నాయకులు ఆర్ఎస్ సిఏ అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు ముందుగా కారుసాల నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి మంత్రి సహకారంతోతమ గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించి ఇంకా తమ గ్రామానికి అవసరమైన పనులను ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తాను నియోజక వర్గంలో తక్కువ హామీలు ఇచ్చి అమలులో మాత్రం ప్రజల సంక్షేమానకై గ్రామాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం నుంచిఎక్కువ పనులు మంజూరు చేయించి ఆ పనులు పూర్తయ్యేలా చూస్తా అన్నారు. అందులో భాగంగానే ఈరోజు ఉపాధి హామీ నిధులుమండల మరియు పంచాయతీ నిధులు కోటి 30 లక్షలతో నిర్మితమైన పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జల జీవన నిధులు కూడా 70లక్షల దాకా గ్రామానికి మంజూరయ్యాయని వాటితో గ్రామంలో అవసరమైన పనులు చేపట్టాల న్నారు. ఎన్నికల హామీ లలో భాగంగా మేదరమెట్ల రాచపూడి రోడ్డును డబల్ రోడ్డు గా నిర్మిస్తామని హామీ ఇచ్చాను అన్నారు. అలాగే నియోజకవర్గంలో తాను పర్యటించిన ప్రతి గ్రామాలలో పెన్షన్లు కావాలని ప్రజలు కోరుతున్నారన్నారు ఆర్థిక వెసులుబాటు చూసుకొని ప్రభుత్వం నూతన సంవత్స రంలో కొత్తగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యా సంరక్షణకై నియోజక వర్గానికి 30కి పైగా హెల్త్ సెంటర్లు ఒక్కొక్కటి 36 లక్షల అంచనా వ్యయంతో మంజూరయ్యాయన్నారు. వాటి నిర్మాణానికి మండలంలోని హెల్త్ సెంటర్లు మంజూరైన గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని కొరిసపాడు తాసిల్దార్ జీవి సుబ్బారెడ్డిని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు లభ్యం కాకపోతే ప్రైవేటు వ్యక్తులు వారి సొంత స్థలాలను ఇస్తే వారి పేరున భవనాలను నిర్మిస్తారు అన్నారు. అలాగే రావినూతల గ్రామ ప్రజలు చైతన్యవంతులు అవ్వటం వలన ఈ గ్రామానికి జూనియర్ కళాశాల కావాలని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఈ గ్రామంతో పాటు నియోజకవర్గంలోని చందలూరు గ్రామానికి కూడా కళాశాలను మంజూరు చేశారన్నారు. గ్రామస్తులు తమ పిల్లలు జూనియర్ కళాశాలలో చదివించి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం తాము రాష్ట్రాన్ని పరిపాలించిన ఐదు సంవత్స రాల కాలంలో గృహాలు నిర్మించిన పేదలకు బిల్లులు మంజూరు చేయలేదని అంతకు ముందు టిడిపి ప్రభుత్వంలో ఇల్లు నిర్మించుకున్న వారిని కూడా విస్మరించిందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు వారికే కాక నూతనంగా గృహాలు నిర్మించుకున్న వారికి కూడా త్వరితగతిన బిల్లులు మంజూ రయ్యాలా చూస్తుందన్నారు. గ్రామాలలో విద్యుత్ బిల్లులు తగ్గేటందుకు కేంద్ర ప్రభుత్వం సూర్య ఘర్ పథకం ద్వారా దేశం మొత్తం కోటి మంది లబ్ధిదారులని ఎంపిక చేయాలని నిర్ణయించి ఒక్క మన రాష్ట్రానికి 25 లక్షలు యూనిట్లు కేటాయించిందన్నారు. కొరిసపాడు ఎత్తిపోతల పథకం పూర్తి అయ్యేం దుకు సీఎం చంద్రబాబుతో మాట్లాడి 90 కోట్లు దాకా మంజూరు అయ్యేలా చూశానని వాటి ద్వారా ఆ పథకం త్వరలోనే పూర్తి అయ్యేలా కృషి చేస్తానన్నారు. తాను నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు ప్రగతి పదంలో పయనించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ల సహకారంతో పాటు పడుతానని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఎస్ఎస్ఆర్ ప్రాజెక్టు, అసిస్ట్ సంస్థల సహకారంతో రావినూతల ఉన్నతపాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా సైకిళ్ళను అందజేశారు. అనంతరం గ్రామంలో పలు ప్రారంభోత్స వాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తహసిల్దార్ జి వి సుబ్బారెడ్డి ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి సర్పంచ్ విజయ వీణ అద్దంకి మార్కెట్ యార్డ్ చైర్మన్ వరగాని పద్మావతి టిడిపి మండల అధ్యక్షుడు చింబోతుల సత్యనారాయణ, టిడిపి నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరావు ,రవ్వవరపుబ్రహ్మయ్య చావా రాజేష్, ఎడం భవానీప్రసాద్ రెడ్డి, సింగమనేని శ్రీనివాసరావు, సాదినేని మస్తాన్రావు, కోట శ్రీనివాసరావు, పలువురు అధికారులు టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమంలో కదం తొక్కిన వైకాపాశ్రేణులు







*- ఒంగోలు నగరంలో వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు*
*- దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి భారీ ర్యాలీతో మినీస్టేడియం వరకు చేరుకున్న ర్యాలీ*
*- జై జగన్ నినాదాలతో దద్దరిల్లిన ఒంగోలు నగరం*

**ఒంగోలు, ప్రభాతవార్త**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీ చేపట్టింది. ర్యాలీ తరువాత జిల్లా కేంద్రమైన ఒంగోలు నుంచి ప్రత్యేక వాహనంలో తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాల్లో భాగంగా జిల్లాలో 5లక్షల 26వేల 500 సంతకాల ప్రతులను తీసుకెళ్లారు. వాటిని ఈ నెల 18న గవర్నర్‌కు అందజేయనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను నిలిపివేయాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గవర్నర్‌ను కోరనున్నారు. అక్టోబర్ 10న ప్రారంభమైన రచ్చబండ కార్యక్రమంలో కోటిసంతకాలను సేకరించిన విషయం విధితమే. రాష్ట్రంలో ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ(ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్యంలో) అభివృద్ధి చేయాలనే నిర్ణయం తీసుకోగా ఈ చర్య పూర్తిగా మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు. మెడికల్ విద్య సామాన్యులకు దూరమవుతుందనే ఆందోళనతో ఈ ఉద్యమాన్ని చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకర నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తప్పయ్య అంటూ కోటి మందికి పైగా ఏపీ ప్రజలు చంద్రబాబుకు బుద్ధిచెప్పారని అన్నారు. చంద్రబాబు సర్కారు ప్రైవేటుకర నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజాభిప్రాయాన్ని వైఎస్సార్‌సీపీ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికి అంతకుమించి అనూహ్య స్పందన లభించిందన్నారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంతకాల పత్రాలతో సోమవారం అన్ని జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీ నిర్వహించారన్నారు. జగన్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారని కోటి సంతకాలు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కే.నాగార్జునరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు, కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల శ్రీనివాసులురెడ్డి, కే.ఆదెన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. అనం తరం ఒంగోలు నుంచి సంతకాల ప్రతులను తరలించే కార్యక్రమానికి దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అంతకముందు వైఎ స్సార్‌సీపీ కార్యాలయం నుంచి వాహనంలో బాక్సులను స్వయంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,ఇతర నేతలతో కలిసి ఎక్కించారు. అందరూ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు అందరూ కలిసి తాడేపల్లికి వెళ్లారు.

6_6.qxd 12/15/2025 11:49 PM Page 1



## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మక్కెన వారి పాలెం



**సంతమాగులూరు ,డిసెంబర్ 15 ,ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలంలోని మక్కెన వారి పాలెం గ్రామం సోమవారం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. గ్రామంలో కుల మత పార్టీలకతీతంగా 40 మంది అయ్యప్ప మాల ధరించారు. 40 రోజుల దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు ఒకే రోజు శబరిమల యాత్రలకు బయలుదేరేందుకు ఇరుముడులో కట్టి ఊరేగింపుగా ఒక చోటకు చేరి ప్రయాణానికి సిద్ధమయ్యారు. గ్రామంలో 40 మంది స్వాములు అయ్యప్ప దర్శన యాత్రకు బయలుదేరడంతో గ్రామం యావత్తు ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కుల మత అలా కతీతంగా అన్ని గడపలు చుట్ట బంధువులతో కలకలలాడాయి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## ఇంటింటికి కుళాయి అంటూ

### - పైపులైన్ల కోసం సిమెంట్లు రోడ్లు ఛిద్రం చేశారు పూడ్చడం మరిచారు
### - కొమ్మలపాడులో అవస్థలు పడుతున్న ప్రజానీకం



**సంతమాగులూరు ,డిసెంబర్ 15 ,ప్రభాతవార్త**
గ్రామాలలో జలజీవన్‌మిషన్ పనులు ప్రజలకు తాగునీరు అందించడం ఎలా ఉన్నా ముందు జనజీవనానికి ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఇంటింటికి కుళాయి పేరుతో పైపులైన్లు వేసేందుకు సిమెంట్ రోడ్లు సైతం ధ్వంసం చేస్తున్న కాంట్రాక్టర్లు పైపులైన్లు వేసిన తర్వాత అవి తిరిగి కాంక్రీట్ వేయడం మాత్రం మర్చిపోతున్నారు. పైపులైన్ల కోసం రోడ్లు పగలగొట్టిన చోట రోజుల తరబడి వారాల తరబడి పూడ్చక పోవడంతో జీవనానికి ఇబ్బంది కలుగుతుంది. సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో జల జీవన్ మిషన్ పైపులైన్ల కోసం సిమెంట్ రోడ్లు ధ్వంసం చేసి వారాల తరబడి గడుస్తున్న వాటిని తిరిగి పూడ్చి కాంక్రీట్ వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ఇంటికి ఇంటి ముంగిట సిమెంట్ రోడ్లు గోతుల మయంగా మారడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు చేస్తోంది. అధికారులు స్పందించి రోడ్లను తిరిగి పూర్తి కాంక్రీట్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బొప్పాయి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోండి




**బల్లికురవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండలంలో బొప్పాయి పంట సాగు చేపట్టిన రైతులు కాయ కోతకు వచ్చిన ప్రస్తుత సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల జీడీ మామిడి ఉద్యానవనశాఖ సీనియర్ శాస్త్రవేత్త కే.ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పుమాగులూరులో బొప్పాయి, మిరప పంటల రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు మాట్లాడుతూ బొప్పాయి పంట ప్రస్తుతం కాయలు ఏర్పడి కోత దశలో ఉన్నందున ఈ దశలో వచ్చే తెగుళ్ళను ఏ విధంగా ఎదుర్కోవాలో సస్యరక్షణ చర్యలను వివరించారు. మిరపలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో రైతులకు నల్ల తామర పురుగులు, ముడత(జెమిని వైరస్)లకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యల వివరాలను రైతులకు వివరించారు. బొప్పాయి సాగు చేసుకునే రైతులకు ఈ సంవత్సరం ఎంఐడీహెచ్ పథకం కింద ఒక్కో రైతుకు ఒక హెక్టారుకు రూ.18వేలు చొప్పున మల్చింగ్ వేసి సాగు చేస్తున్నట్లయితే వారికి అదనంగా ప్లాస్టిక్ మల్చింగ్ పథకం కింద ఒక్కో రైతుకు ఒక హెక్టారుకు రూ.20వేలు చొప్పున దరఖాస్తు స్వీకరించడం జరిగిందని, త్వరలోనే వీరందరికి సబ్సిడీ డబ్బులు వారి అకౌంట్లలో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఖలీమ్, మార్టూరు ఉద్యానవన శాఖ అధికారి హనుమంత నాయక్, నీటి సంఘం అధ్యక్షులు సుబ్బారావు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతల విశ్వాసంతో అగ్రస్థానంలో నోవా గ్రూప్స్

### - నోవా ధృవ, డిఫెండర్ ప్రొడక్ట్‌ల ఆవిష్కరణ
### - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఏలూరి




**మార్టూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
అన్నదాతల విశ్వాసమే పెట్టుబడిగా, రైతన్నలఆశలు ఆకాంక్షల, అవసరాలకు అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులతో ఉత్పత్తులను అందిస్తూ నోవా గ్రూప్స్ వ్యవసాయ రంగంలో అగ్రభాగాన నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. చీరాలలో నోవా అగ్రి గ్రూప్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ వేడుకకు ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిథిఆ హాజరయ్యారు. నోవా అగ్రి గ్రూప్స్ మేనేజింగ్ డైరక్టర్ ఏటుకూరి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న నోవా గ్రూప్స్ సేవలు అభినందనీయమని ఆయన ప్రశంసించారు. గత 15 సంవత్సరాలుగా నోవా గ్రూప్స్ నిరంతరం రైతు అవసరాలకు అనుగుణంగా మారుతున్న సాంకేతిక పద్ధతులతో ఉత్పత్తులను రూపొందిస్తూ రైతన్నలకు అండగా నిలుస్తూ అభ్యున్నతికి పాటుపడుతున్నారు. కోట్లాది మంది రైతుల అభిమానాన్ని సొంతం చేసుకుని నోవా నిరంతరం అన్నదాతల పక్షాన నిలుస్తున్నారు. రైతు నిలబడితేనే దేశం మనుగడ, ప్రజలకు కడుపునిండా రెండు పూటలా తిండి అధిక వ్యవస్థ బలోపేతం, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తుల కంపెనీలు ప్రగతి దిశగా అడుగులు వేస్తాయన్నారు. కంపెనీలు తాత్కాలిక ప్రయోజనాల కోసం రూపొందించడంతో రైతులకు మేలు జరిగే ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేలా అన్నదాతకు చేయూతనివ్వాలన్నారు. రైతుల ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తేనే వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ :**
నోవా గ్రూప్స్ ఆధ్వర్యంలో రైతు ప్రయోజనాలు లక్ష్యంగా రూపొందించిన నోవా ధృవ, డిఫెండర్ అనే నూతన ఉత్పత్తులను ఘనంగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ అవసరాలకు తగ్గట్టుగా పరిశోధనాత్మకంగా రూపొందించిన ఈ ఉత్పత్తులు రైతులకు మరింత లాభదాయకంగా మారుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా, వారి పంట దిగుబడులు పెరిగేలా నూతన సాంకేతికతతో ఉత్పత్తులను రూపొందించడం నోవా గ్రూప్స్ ప్రత్యేకత అని తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమమే లక్ష్యంగా నోవా గ్రూప్స్ మరిన్ని వినూత్న ఉత్పత్తులను అందించాలన్నారు. ప్రధానంగా నోవా ధృవ డిఫెండర్ ప్రొడక్ట్ మొక్కజొన్న పంటకు రక్షణ కవచంలా నిలుస్తుందని పేర్కొన్నారు. మొక్కజొన్నలో బీడీపేడలను తట్టుకుని అధిక దిగుబడులు సాధించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నోవా గ్రూప్స్ ప్రతినిధులు, వ్యవసాయ నిపుణులు, డీలర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటేశ్వరావుకు కరణం నివాళి



**బల్లికురవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పమిడిపాడు పంచాయతీ అనుబ్రోలువారిపాలెం గ్రామానికి చెందిన అనుబ్రోలు కోటేశ్వరరావు సోమవారం అనారోగ్యంతో మరణించారు. సమాచారం అందుకున్న చీరాల వైకాపా ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు వారి నివాసానికి వెళ్లి కోటేశ్వరరావు పార్థివ దేహానికిపూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక నేతలు ఉన్నారు.

## రూ.2కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**యర్రగొండపాలెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలం యగోపాలెం గ్రామంలో రూ.2కోట్లతో జరుగుతున్న తారు రోడ్డు నిర్మాణానికి అక్కడి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి సోమవారం శంకుస్థాపన చేశారు. యర్రగొండపాలెం మండలం యగోపాలెం గ్రామంలో యర్రగొండ పాలెం నుండి యగోపాలెం మీదుగా కొలుకుల వరకు రూ.2కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి ఇన్‌ఛార్జి సోమవారం యగోపాలెం గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు, పలువురు మాట్లాడుతూ యర్రగొండపాలెం నుంచి కొలుకుల గ్రామం వరకు రోడ్డు పనులు పూర్తయితే వాహన చోదకులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండనున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగలరెడ్డి, ఆ పార్టీకి సంబంధించిన గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటలతో కూడా అభివృద్ధి

### - రైతు సంఘం సీనియర్ నాయకులు నాగబోయిన



**మార్టూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని అనంతవరం గ్రామంలో జరిగిన అనంతవరం వాలీబాల్ ప్రీమియం లీగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు చదువులో ఇతర పనులలో ఉన్న ఆటలు ఆడాలని అన్నారు. ఆటల ద్వారా జీవితంలో అభివృద్ధి చెందవచ్చని మంచి గుర్తింపు పొందవచ్చన్నారు.ఈ సమావేశానికి పర్చూరు నియోజకవర్గ ఎస్‌సీఆర్‌పీ సొసైటీ పర్చూరు నియోజకవర్గ కన్వీనర్ రాము అధ్యక్షత వహించారు. మొదటగా పాఠశాల విద్యార్థినులు అక్షిత, సుచరిత, ఫ్రైజీ, న్యాన్సీ, అన్విత వందేమాతరం, మా తెలుగు తల్లి పాటలను ఆలపించారు. ఓపీడీఆర్ కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ భాషా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ యువకులకు విద్యార్థులకు అన్యాయం చేస్తుందన్నారు. నిబంధన విరుద్ధంగా పేదవారికి అన్యాయం చేస్తూ ప్రభుత్వానికి సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని విమర్శించారు. నూతన విద్యావిధానం తెచ్చి పేదలను విద్యకు దూరం చేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షుడు చిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించుకోవాలని, అదే విధంగా ఓటు యొక్క విలువను తెలుసుకుని సరి అయినవ్యక్తికి ఓటు వేయాలన్నారు. ఎడ్లపాడు కేఎఫ్‌సీ యూత్ విన్నర్స్, రన్నర్స్ వీటిఎం యూత్ వేటపాలెం మూడో ప్రైజర్ విన్నర్స్ చిలకలూరిపేట వీరికి మొదటి బహుమతి కింద మూడు వేల రూపాయలు నగదు మెడల్స్ రెండో బహుమతి కింద రూ.2ఏవుల నగదు మెడల్స్ ఇచ్చారు. అదే విధంగా మూడో ప్రైజ్ గెలుచుకున్నారు. టీఎంపీ యూత్ చిలకలూరిపేట వారికి వెయ్యి రూపాయల నగదు షీల్డ్ మెడల్స్ బహుకరించారు. అతిధులకు నిర్వహణ కమిటీ కన్వీనర్ అభి అనంతవరం యువకులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాలు సీఐటీయు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు, ప్రయదర్శిని, మహిళా మండలి అధ్యక్షురాలు విజయమ్మ, ఏఐఎస్ మార్టూరు మండల కన్వీనర్ బాబు, యనమదల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, యువకులు సాతులూరి ఉదయ్ భాస్కర్, పండు, భరత్, రాజేష్, రాజు, ప్రేమ్ మద్దిరాల రాజేశ్వరరావు, గ్రామ పెద్దలు కోటయ్య, ఎం.రాజ, జస్సిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించండి



**బల్లికురవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని రైతన్నలు తమ ధాన్యాన్ని రైతు సేవ కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని వ్యవసాయాధికారి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం మండలంలోని ముక్తేశ్వరం, అంబడిపూడి గ్రామాలలో రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకుని ఈకేవైసీ పూర్తయిన రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించేందుకు అర్హత పొందుతారని అన్నారు. దళారులు, మధ్యవర్తులు మాటలు విని మోసపోవద్దని, తమ ధాన్యాన్ని ఈ కేంద్రాల ద్వారానే విక్రయించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల రైతులతో ప్రత్యేకంగా సమావేశమై ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రాధాన్యతను వివరించారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**మార్టూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మార్టూరులో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లివింగ్ లెట్ అపొస్తలీస్ మినిస్ట్రీస్ పాస్టర్ పి.సతీష్ కుమార్ దైవ సందేశాన్ని వినిపించారు. క్రీస్తు మరణించి తిరిగి మూడవ రోజు పునరుద్దానం కలిగి పాపుల కొరకు యేసు ప్రభువుగా జన్మించిన సందేశంను తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అట్లూరి వెంకయ్య, మైలా చిన్న నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల నాయకులు అట్లూరి జపాల్, కృష్ణారావు, లింగారావు, సురేష్, గాంధీ, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత కలిగిన చదువు భవిష్యత్తును మారుస్తుంది



**పుల్లలచెరువు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని పుల్లలచెరువు పిడికిటివానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సోమవారం విద్యాశాఖ అధికారి ఎంజే ఇందిరా ప్రసాద్ తనిఖీ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుల్లలచెరువు, పిడికిటివారి పల్లిలో 10వ తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్రణాళికలో భాగంగా స్టడీ అవర్స్‌ను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు అందరూ ప్రభుత్వం కల్పిస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ స్టడీ అవర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పదో తరగతి విద్యార్థులు మంచి నడవడికతో చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి భాగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు,పీవీపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభు, జి.జయమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం మెడికల్ విద్యార్థులకు శాపంగా మారనుందా

### - ఒంగోలులో వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి భారీగా తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు



**పుల్లలచెరువు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సోమవారం జిల్లా వైసీపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన ఒంగోలుకు పుల్లలచెరువు మండలం నుంచి భారీ స్థాయిలో నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వైసీపీ నాయకులు కార్యకర్తలు ఒంగోలుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని వైసీపీ వ్యతిరేకిస్తుందన్నారు. ఈనెల 17న వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఒంగోలులో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నుండి సేకరించిన సంతకాల పత్రాలను రాష్ట్ర వైసీపీ కార్యాలయానికి పంపారు. మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘు, పట్టణ అధ్యక్షులు ఖాశీంవలి, షేక్ బాజీ, వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దావాఖానా పర్యవేక్షించిన తెలుగుదేశంపార్టీ శ్రేణులు



**యర్రగొండపాలెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ప్రతి నెల 15వ తేదీన ప్రభుత్వం ఆసుపత్రులను ఆ పార్టీ గెలిచిన చోట ఎమ్మెల్యేలు, ఓడినచోట ఇన్‌చార్జిలు పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లుగా చెబుతున్నారు. అందులో భాగంగా యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఇన్‌చార్జి పర్యటించారు. యర్రగొండ పాలెం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బంది ఇన్‌ఛార్జికి పలు సూచనలు చేశారు. పేరుకు 100 పడకల ఆసుపత్రి అని 30 పడకల ఆసుపత్రికి సంబంధించిన వసతులు మాత్రమే ఇక్కడ ఉన్నాయని తెలిపారు. జిల్లాలోనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఎక్కువ జరిగే సెంటర్ ఇదేనని, జిల్లాలోనే ఓపీ ఎక్కువ నమోదు జరిగే సెంటర్ కూడా ఇదేనని ఆసుపత్రి సిబ్బంది ఇన్‌చార్జి దృష్టికి తీసుకొచ్చారు. సిబ్బంది చెప్పిన పలు సూచనలను సానుకూలంగా విన్న ఇన్‌ఛార్జి, ఈ సమస్యలన్నీ కాగితం రూపంలో తనకు అందించాలని ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకునిపోయి ఆసుపత్రి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి ఆసుపత్రి కమిటీ సభ్యులతో తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యంలతో పాటు రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల ఉపాధ్యాయులు ముత్తులూరి మల్లిఖార్జున చారి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



**సింగరాయకొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
తెలుగు ప్రజల ఆత్మగౌరవం, భాషాభిమానానికి ప్రతీకగా నిలిచిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సింగరాయకొండ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రైల్వే రోడ్డులో బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం నాయకులు కొత్తూరు రంగనాయకులు మాట్లాడుతూ, తెలుగు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములని కొనియాడారు. ఆయన త్యాగం ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. యువత ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని భాష, సంస్కృతి పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్రికెట్లో ఎస్.కొండ జట్టు విజయం




**సింగరాయకొండ, డిసెంబర్ 15,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్‌లో డివిజన్ స్థాయి పోటీల్లో సింగరాయకొండ మండల ఉపాధ్యాయుల జట్టు విజయం సాధించింది. సోమవారం ఒంగోలు పి.వి.ఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో టంగుటూరు మండల జట్టును సింగరాయకొండ జట్టు ఓడించింది.బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో సమన్వయంతో ఆడిన సింగరాయకొండ జట్టు ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ విజయంతో సింగరాయకొండ ఉపాధ్యాయుల జట్టు తదుపరి దశకు అర్హత సాధించింది.జట్టు సభ్యులను ఉపాధ్యాయ సంఘ నాయకులు,సహచర ఉపాధ్యాయులు అభినందించారు.ఉపాధ్యాయుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడుతున్నాయని వారు తెలిపారు.

## అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌ల నియామకం



**పెద్దదోర్నాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలోని తిమ్మాపురం చిన్నగుడిపాడు ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించడం జరిగిందని సోమవారం మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్ తెలిపారు. మండలంలోని తిమ్మాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ నందు చెల్లి మల్లేశ్వరిని, చిన్నగుడిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(బీసీ) నందు లింగాల సలోమిని అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌గా నియమించడం జరిగింది. ఈ మేరకు వారికి నియామక పత్రాలను అందించడం జరిగింది. సోమవారం వారు విధులలో చేరడం జరిగింది. వీరికి గౌరవ వేతనం కింద నెలకు రూ.10వేలు ఇవ్వడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్ తెలిపారు.

### యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి భారీగా బయలుదేరిన వైసీపీ శ్రేణులు




**యర్రగొండపాలెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి ఒంగోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి భారీగా కదలి వెళ్ళిన యర్రగొండపాలెం నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గం శాసనసభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపు మేరకు నియోజకవర్గంలో 60 రోజుల పాటు వైసీపీ శ్రేణులు కృషితో జరిగిన సంతకాల సేకరణ గ్రామ గ్రామాన గడపగడపకు చేరి 66 వేల సంతకాలను సేకరించిన విషయం విధితమే. ఆ సంతకాలకు సంబంధించిన సంరంజామాను జిల్లా కేంద్రానికి చేరవేసే క్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు పాల్గొని పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు నుంచి జిల్లా వైసీపీ కార్యాలయంకు భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డిలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, వైసీపీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### ఒంగోలు మెడికల్ కాలేజీలో భర్తీ చేసే టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకంలో

## అక్రమాలు జరగకుండా నిరోధించాలి

### - సుజన్ మాదిగ



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీలో భర్తీ చేసే టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్ పోటీల నియామకంలో అక్రమాలు జరగకుండా నిరోధించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. సోమవారం ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గీతాంజలికి పోస్టుల భర్తీలో అక్రమాలు జరగకుండా ఉండాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీలో జరుగుతున్న టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్ల ఉద్యోగాల నియామకాల్లో నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలకు చాలా మంది అప్లై చేసుకున్నారని, వారి యొక్క సర్టిఫికేట్లను గుర్తించి నిజమైన అర్హులకు ఉద్యోగాలు వచ్చు లాగున చూడాలని, దాంతో పాటుగా రిజర్వేషన్‌లో రోస్టర్ విధానాన్ని పాటించాలని, మెడికల్ కాలేజీలో ఉన్న తక్కువ పోస్టుల్లో నాన్ లోకల్ వారికి ఉద్యోగాలు ఇస్తే లోకల్‌లో ఉన్న వారు ఇబ్బంది పడతారని వాటిని కూడా సరి చేయాలని ఏవో గీతాంజలిని కోరడం జరిగింది. దీనిపై స్పందించిన ఏవో తప్పనిసరిగా రిజర్వేషన్ రోస్టర్ విధానాన్ని పాటిస్తామని, నకిలీ సర్టిఫికేట్లతో అప్లై చేసుకున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, తేళ్ళ జయరాజ్, పొగడ్త నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణను నిరసిస్తూ ఒంగోలు తరలిన వైఎస్సార్‌సీపీ నేతలు



**సీఎస్‌పురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లిఖార్జునరెడ్డి ,ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఒంగోలులో చేపట్టిన నిరసన ర్యాలీకి పార్టీ అద్యక్షుని ఆధ్వర్యంలో భారీగా వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, బసివి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ బి.వెంకటయ్య, ఎం.అటేలయ్య, వై.ప్రవీణ్, జి.చంద్రశేఖర్‌రెడ్డి, మనేనపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజు, బొట్లా చిరంజీవి, మోరం మొరార్జి, నాగరాజు, వాడా లక్ష్మీరెడ్డి, చంటెమ్మ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముండ్లమూరు ఇన్‌చార్జి తహశీల్దార్‌గా బీవీ రమణారావు



**ముండ్లమూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా సోమవారం నూతన బాధ్యతలు చేపట్టిన బీవీ రమణారావు. ఈయన తాళ్లూరు తహసీల్దార్‌గా పని చేస్తూ ముండ్లమూరు మండలానికి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేస్తున్న తహసీల్దార్ ఎల్.లక్ష్మీ నారాయణ రెండు నెలలు సెలవు పెట్టగా, ఈయన స్థానంలో బీవీ రమణారావుని నియమించారు. ఈ సందర్భంగా బీవీ రమణారావుకి మండల డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, రాధాకృష్ణ, వీఆర్వోలు దయానందం,శేషగిరిరావు, తేజ,గురవయ్య,అయపరెడ్డి,సుజాత, రాఘవరెడ్డి, నాగేశ్వరరావు, పెద్దన్న, కోటయ్య, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త**
ఒంగోలు కలెక్టర్ భవన్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ రాజాబాబును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గానికి సంబంధించిన పలుప్రజా సమస్యలను ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పశ్చిమ ప్రకాశం జిల్లాలో గిద్దలూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతంగా ఉందని పేర్కొంటూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ సహకారం అందించాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కోరారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అటల్ బిహారి వాజ్‌పేయ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న బిజెపి నాయకులు



**గిద్దలూరు, డిసెంబరు 15 ,ప్రభాతవార్త**
భారతరత్న, భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ ఒంగోలు పట్టణంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాసరెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు మట్టి మల్లె పుల్లయ్య, ఓబీసీ మోర్చా నాయకులు ఎన్ వీరచక్రం, ఎస్వీ మోర్చా జిల్లా సెక్రెటరీ కే పుల్లయ్య, ఉమామహేశ్వర, ఓబీసీ నాయకులు మహేష్ కన్వీనర్ (రాచర్ల), కృష్ణారావు, డాక్టర్ జై వి నారాయణ, జిల్లా జనరల్ సెక్రెటరీ పసుపులేటి వెంకటేశ్వర్లు, వై.రవీంద్రతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమతోటి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి



**కొమరోలు, డిసెంబర్ 15 ,ప్రభాతవార్త**
నియోజకవర్గ టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి సోమవారం కొమరోలులో జరిగిన దోమతోటి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. కోమరోలు లోని శ్రీ రామయోగి కళ్యాణ మండపంలో జరుగుతున్న దోమతోటి వారి వివాహ మహోత్సవంలో ముత్తుముల క్రిష్ణ కిశోర్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులు సురేష్ కుమార్, అనూషలను ఆశీర్వదించారు. కొమరోలు సొసైటీ చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు తిరుమల రెడ్డి, చలిచీమల శ్రీనివాస చౌదరి, పలువురు మండల టిడిపి నాయకులు పాల్గొని ఆశీర్వదించారు.

## నేడు ముత్రాసుపల్లె గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేత



**కొమరోలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ముత్రాసుపల్లె గ్రామంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ముత్రాసుపల్లె గ్రామంలో ఉదయం 9 గంటల నుండి, సాయంత్రం 6గంటల వరకు ఆర్డిఎస్ఎస్ కొత్త లైన్ వేయడం జరుగుతుంది కావున విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా తెలిపారు.

## పల్స్ పోలియోపై శిక్షణ కార్యక్రమం



**కంభం, డిసెంబరు 15,ప్రభాతవార్త**
కంభం మండలంలో ఈనెల 21వ తేదీ జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతమయ్యేలా కృషి చేయాలని తురిమెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్. రమేష్ కుమార్ సిబ్బందికి సూచించారు. కంభం మండలం తురిమెళ్ళపి.హెచ్.సిఆవరణలో సోమవారం అంగన్వాడి సిబ్బందికి వైద్య ఆరోగ్యశాఖ, ఆశా కార్యకర్తలకు పల్స్ పోలియో కార్యక్రమం గురించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిబ్బంది మీకు కేటాయించిన ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలలో పల్స్ పోలియోపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ పర్వీన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**రాచర్ల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఎం శ్రీకాంత్ రాచర్ల జడ్పీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సమకూర్చగా సోమవారం ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరి భవిష్యత్తుకు పదవ తరగతి ప్రాముఖ్యత కలిగి ఉన్నందున కష్టపడి బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పై చదువులకు ఉద్యోగాలకు అర్హత పొందాలన్నారు. సహకారం అందించిన దాతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టిఎల్ రామానాయక్, జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో ఒబికె శ్రీనివాసకుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.20లక్షల నిధులతో సిమెంట్ సైడు కాలువల నిర్మాణ పనులు ప్రారంభం



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ ఉప్పుగుండూరు ఎస్సీ కాలనీలో రూ.20లక్షల నిధులతో సిమెంట్ సైడు కాలువల నిర్మాణ పనుల కొరకు నిధులు మంజూరు చేశారు. సోమవారం ఆ పనులకు భూమి పూజ కార్యక్రమం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కాట్రగడ్డ బాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కూకుటాల సెల్లం, టీడీపీ మహిళా అధ్యక్షురాలు కుంభా పార్వతి, క్లస్టర్ కోఆర్డినేటర్లు గోనేని శేషగిరి, మిండాల శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ పెంట్యాల శ్రీనివాసరావు, మని ముమ్మనేని భాస్కరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తెలగతోటి జాన్సన్, పిన్నిక శ్రీకాంత్, గ్రామ టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సుబ్బయ్య, టీడీపీ నాయకులు నల్లూరి భాస్కరరావు, బెల్లం శ్రీనివాసరావు, దేవరపల్లి ఆదిశేషు, మాజీ ఎంపీటీసీ కొండు ఆశీర్వాదం, తెలుగునాడు ట్రేడ్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాసరావు, కొండ్రపాటి, కందుల బాలయ్య, శివసం వసంతరావు, జూపూడి బాబురావు, తెలగతోటి సుబ్బయ్య, గోగులమూడి సింగరయ్య, వెంకన్న, మాజీ వార్డు సభ్యులు కోటి, కందుల బుజ్జి పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
ఒంగోలులో కలెక్టర్ ఆఫీసులో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబును జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా ఎన్నికైన సుచిత్ర వీరయ్య చౌదరి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ రైతు అధ్యక్షులు జంబూరి శ్రీనివాసరావు, పదవ క్లస్టర్ ఇన్‌చార్జి ఈదర వెంకట కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న షేక్ షంషార్



**పామూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
పామూరు పట్టణంలోని కరెంట్ ఆఫీసు కాలనీలో నివసిస్తున్న షేక్ సద్దాం గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ షంషార్ వారికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పలువురు పట్టణ టీడీపీ నాయకులు తడికమళ్ల సుబ్బారావు, మెంటా నరసింహారావు, కోడిగుంపల నాయబ్ రసూల్, షేక్ షకీల్, రహమతుల్లా పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆరాధ్యదైవం అమరజీవి



**హనుమంతునిపాడు,డిసెంబర్ 15, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురం నందు ఆంధ్రుల ఆరాధ్య దైవం అమరజీవి పొట్టి శ్రీరాములు అమూల్య ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ పొట్టి శ్రీరాములు దేశభక్తిని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వారు చేసిన ఆమరణ నిరాహార దీక్షను ప్రాణ త్యాగంను విద్యార్థులకు వివరించి చెప్పారు. సీనియర్ ఉపాధ్యాయుని నాగమణి మాట్లాడుతూ శ్రీరాములు సంఘ సంస్కరణను, హరిజనోద్ధరణ కొరకు వారు చేసిన కృషిని తెలియజేశారు. పాఠశాలలో వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థుల ఆలపించిన జాతీయగేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉపాధ్యాయ క్రీడా పోటీలు

### - క్రికెట్ పోటీలో కొనకనమిట్ల జట్టు విజయం



**కొనకనమిట్ల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ఏపీ ప్రభుత్వ ఉపాధ్యాయులకు పొదిలి, కనిగిరి డివిజన్ స్థాయిల క్రీడా పోటీలు మంగళవారం పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా జరిగాయి. క్రికెట్ మ్యాచ్‌లో కొనకనమిట్ల మండలం ఉపాధ్యాయ జట్టు, పొన్నలూరు మండల జట్టుపై 62 పరుగుల తేడాతో విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల ఎంఈఓలు డాంగే షరీఫ్, బరిగె నరసింహారావు, మండల ఎంఎన్‌పీ శ్రీనివాసరెడ్డిలు గెలిచినా కేకేమిట్ట మండల జట్టును అభినందించారు.

## నేడు వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొనకనమిట్ల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
కనిగిరి 132 కేవీ విద్యుత్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా కొనకనమిట్ల మండలంలోని వ్యవసాయ బోర్లకు మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇన్‌చార్జి విద్యుత్ ఏఈ రమణారెడ్డి తెలిపారు. ఉప్పలపాడు సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని గమనించి సహకరించగలరు.

## మద్యం షాపుల్లో సురక్ష యాప్‌తోనే విక్రయాలు జరపాలి



**సింగరాయకొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సురక్ష యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు చేయాలని ఒంగోలు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ అధికారులను ఆదేశించారు. సింగరాయకొండ ఎక్సైజ్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, ఆఫ్‌టేక్, పీఐ, పీటీతో పాటు లోక్అదాలత్‌కు సంబంధించిన డిస్పోజల్ కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నూతన విధానంతో నకిలీ మద్యం గుర్తించేందుకు మద్యం దుకాణాల్లో అమ్మకాలు తప్పనిసరిగా సురక్ష యాప్ ద్వారానే నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏఈఎస్ జనార్ధన్, సింగరాయకొండ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. శివకుమారి పాల్గొన్నారు.

## చరిత్ర ఎన్నటికి మరువలేని మహోన్నత వ్యక్తి అమరజీవి

### - వైసీపీ పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి



**పామూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు తన ప్రాణాలు కోల్పోయిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనలతో పామూరు మండలం వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో పామూరు పార్టీ ఆఫీసు నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా హుస్సేన్ రెడ్డి, రామిరెడ్డి మాట్లాడుతూ 58 రోజుల నిరాహార దీక్షతో తెలుగువారికి ప్రత్యేకరాష్ట్రం కోసం పోరాటం చేసిన త్యాగధనుడు ఆయన అని అన్నారు. చరిత్ర ఎన్నటికి మరువలేని మహోన్నత వ్యక్తిత్వం, తన ప్రాణాలను కూడా లెక్కచేయని ఆయన త్యాగం ప్రత తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికిన ఆ మహనీయుని బలిదానం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య, ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షుడు కల్లూరి రామిరెడ్డి, కో ఆప్షన్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, షేక్ గయాజ్, పిన్నిక రత్తయ్య, తుపాకుల ఆంజనేయులు, సూతినేని రమణయ్య, షేక్ బారా షరీఫ్, తుమ్మ రవి, కందుల సుబ్బారెడ్డి, పోలు మోహన్‌రెడ్డి, గాజులపల్లి బాబు, రేగలగడ్డ నాగరాజు, కోటపాటి రాము, మితికేల బాలకృష్ణ, పాలేటి ప్రేమ్, చింతలపూడి మల్లిఖార్జునరెడ్డి, షేక్ ఆరీఫ్, మన్నం మాధవ, బొట్ల హాజరత్, తుమ్మ పిచ్చిరెడ్డి, తాతిరెడ్డి రాజు, సైకం సుబ్బారెడ్డి, పాలకొండ హజరత్‌రెడ్డి, పుట్ట కొండయ్య, చింతలపూడి గురుస్వామి, ఉడుముల లక్ష్మీరెడ్డి, శ్యామల నరసింహారెడ్డి, కందుల నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో యామా సుబ్బయ్య వర్ధంతి వేడుక



**దర్శి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
దర్శి పుట్ట బజార్ వాస్తవ్యులు యామా సుబ్బయ్య వర్ధంతి సందర్భంగా దర్శి శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన వారు కుమారులు యామా శ్రీనివాసులు, యమ శివకుమార్, కోడళ్ళు స్రవంతి, అనూష, మనవళ్లు, మనవరాలు వెంకట నాగ సాయి, యామా వెంకట నాగ సాయి పవన్ శశిక్, మోక్షిత్, మౌనిక, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు మోటారు సైకిళ్లు ఢీ

## - ఒకరు మృతి, భార్యభర్తలకు గాయాలు

### - తలమళ్ల- అగ్రహారం మధ్య ప్రమాదం



**కొనకనమిట్ల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
పొదిలి మండలంలోని తలమళ్ల- అగ్రహారం గ్రామాల మధ్య రెండు మోటారు సైకిళ్లు సోమవారం సాయంత్రం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఆవుల నాగరాజు (27) అక్కడికక్కడే మృతి చెందగా భార్య భర్తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి పొదిలి మండలం సల్లూరు గ్రామానికి మోటారు సైకిల్‌పై భార్య భర్తలు మందా కోటేశ్వరరావు, రోజాలు వెళ్తుండగా పొదిలి వైపు నుంచి ఒంగోలుకు మోటార్ సైకిల్‌పై ఆవుల నాగరాజు వస్తూ ఎదురెదురుగా మోటార్ సైకిళ్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నాగరాజు మృతి చెందాడు. బార్య భర్తలు కోటేశ్వరరావు, రోజాలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన నాగరాజు కొమరోలు మండలం లల్లీనగరం గ్రామంగా గుర్తించారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ వాహనం సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను పొదిలి వైద్యశాలకు తరలించి అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. పొదిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## త్రో బాల్ టీంకు టీ షర్టులు బహుకరించిన ఏఎంసీ చైర్మన్ దారం నాగమణి సుబ్బారావు



**దర్శి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున ప్రభుత్వ ఉపాధ్యాయులకుడివిజనల్ లెవల్ ఆటల పోటీల సందర్భంగా దర్శి మండలంలోని 16 మంది మహిళా టీచర్స్‌కి టీ షర్టులు బహుకరించిన దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు. ఈ సందర్భంగా నాగవేణి సుబ్బారావు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు ఆటల పోటీలో విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దర్శి మండల ఎంఈఓ-1 కేదరి మలకొండయ్య, ఎంఈఓ-2 రమాదేవి, మహిళా టీచర్స్ దారం నాగవేణి సుబ్బారావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్, మండల ఆర్యవైశ్య సంఘం, స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం, బస్టాండ్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు చలువాది చంద్రావతి, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి మునగా మారుతీరావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాదరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి జీఎల్ ప్రసాదరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం సెక్రటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం సహాయ కార్యదర్శి చెక్క సుబ్బరాయుడు, వాసవి మహిళ క్లబ్ మాజీ అధ్యక్షురాలు జి.సులోచన, జి.శ్రీలక్ష్మీలు వాసవి మహిళా క్లబ్ సెక్రటరీ ఎస్.జయశ్రీ, నూతన వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, సెక్రటరీ ఎస్.రాజేష్, వాసవిక్లబ్ ఆర్యవైశ్యనాయకులు జి.కృష్ణమూర్తి, వేమాసుబ్బారావు, శ్రీను, సీహెచ్ బ్రహ్మయ్య, ఎం.పోలిశెట్టి, మద్ది సుబ్బయ్య పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సంతనూతలపాడు తెలుగుదేవం పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు మండల టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అదే విధంగా సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో పొట్టి శ్రీరాములు గాంధీ విగ్రహాలకు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఆర్యవైశ్య నాయకులు మట్టా పోలిశెట్టి బియ్యపు రామదాసు, ఎస్వి సుబ్బారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి టి.మాధవరావు, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, నియోజకవర్గ టీఎన్‌టీయుసీ అధ్యక్షులు మండాది వెంకటేశ్వర్లు, మండల టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, గుమ్మలంపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్, సొసైటీ డైరక్టర్ టి.నరసింహారావు, టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, జాగర్లమూడి సుబ్బారావు, సాదినేని శ్రీరామమూర్తి, సీహెచ్ వెంకట సుబ్బయ్య, మద్దిరాల సుబ్బారావు, బోసు శ్రీనివాసరావు, యల్లమంద కొప్పోలు శ్రీనివాసరావు, బొడ్డు శంకర్ బాబు, మార్పుడి జనార్ధన్, మార్పుడి అంజయ్య, పి.భాస్కరరావు, కుంచాల ఆంజనేయులు, తదితరులు పొట్టి ఎరాములుకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## శబరిమలై బయలుదేరిన మాలధారులు



**తాళ్లూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త**
మండలంలోని నాగంబొట్ల పాలెంలో అయ్యప్ప భక్తులు సోమవారం ఇరుముడులు కట్టించుకున్నారు. అయ్యప్ప భక్తులు శబరిమలైలో కొలువైన అయ్యప్పస్వామి మాల ధరించి 40 రోజులపాటు నియమనిష్టతో పూజలు చేశారు. మాలదీక్షబూనిన భక్తులు 41వ రోజు గురుస్వాములు దాదాపు 110 మంది అయ్యప్ప భక్తులకు ఇరుముడులు కట్టారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఇరుముడులతో స్వామియో శరణం అయ్యప్ప.. అంటూ గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరిగి, అన్నీ దేవాలయాలు, గ్రామదేవతల వద్ద టెంకాయలు కొట్టి శబరిమలైకు బయలుదేరి వెళ్లారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బిజెపి నేతలు



**దొనకొండ ,డిసెంబర్ 15 ,ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత భారతీయ జనతా పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ ఎన్నికైన తర్వాత రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలు సంచరిస్తూ పార్టీకి సంబంధించి నటువంటి అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా ప్రతి జిల్లాలో వారి విగ్రహాలను నెలకొల్పుతు అటల్ మోదీ సుపరిపాలన యాత్ర చేయడం జరుగుతుంది, అటల్ ఆశయం మోదీతో సుసాధ్యం అనే అంశంతో ముందుకెళ్లడం జరుగుతుంది. ప్రకాశం జిల్లా ఒంగోలు హెడ్ క్వార్టర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి తో దొనకొండ బిజెపి మా అధ్యక్షులు రోడ్డ వెంకట్రావు, బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు బత్తుల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతురాజు వెంకట్రామయ్య, దర్శి కురిచేడు మండల అధ్యక్షులు, తదితర కార్యకర్తలు కలవడం జరిగింది.

## గొట్టిపాటి లక్ష్మీని కలిసిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుచిత్ర



**దర్శి ,డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సోమవారం నరసరావుపేటలోని టీడీపీ దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీని ఆమె నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశంజిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి, ఈ సంద్భంగా సుచిత్రని శాలువాతో సత్కరించి గ్రంధాలయం చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి. ఈ సందర్భంగా సుచిత్రని శాలువాతో సత్కరించి గ్రంధాలయం చైర్మన్‌గా ఎన్నికైనందున అభినందనలు తెలియజేసి జిల్లాలోనిరాజకీయ పరిణామాలపై చర్చించుకున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
Together Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695. ఇ-మెయిల్ : armvij@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.05.01.2026న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

**ఇ-వేలం తేది & సమయం : తేది.05.01.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 05.01.2026, మ॥ 12.00 గం॥ల లోపు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 05.01.2026, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ మెస్సర్స్ శ్రీ ప్రసన్నాంజనేయ స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ ముత్యాల వీరాంజనేయులు (మరణించినారు), ప్రాతినిధ్యం వహిస్తున్న లీగల్ వారసులు : శ్రీమతి ముత్యాల శారద (లీగల్ వారసురాలు), భర్త: లేటు శ్రీ | డాక్యుమెంట్ నెం.1295/2012 ప్రకారం: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్ రిజిస్ట్రేషన్, బల్లికురవ మండలం, ముక్తేశ్వరం గ్రామ పంచాయితీ పరిధిలో, డి.నెం.13/బి లోని ఎ.5.40 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.3.80 సెంట్లు లేదా 18392 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ యావత్తు ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. పైన తెలిపిన ఆస్తి యొక్క CERSAI Id : 400011160694 | రూ. 57.50 లక్షలు | రూ. 5.75 లక్షలు |

ముత్యాల వీరాంజనేయులు, శ్రీ ముత్యాల హర్షవర్ధన్ (లీగల్ వారసుడు), తండ్రి : లేటు శ్రీ ముత్యాల వీరాంజనేయులు, శ్రీ ముత్యాల రఘువర్ధన్ (లీగల్ వారసుడు), తండ్రి : లేటు శ్రీ ముత్యాల వీరాంజనేయులు, (మైనర్ అయినందున ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు శ్రీమతి ముత్యాల శారద), శ్రీ వానిపెంట అంజిరెడ్డి, తండ్రి : వానిపెంట రత్న రెడ్డి, మరియు (హామీదారులు) శ్రీ ముత్యాల వీరాంజనేయులు (మరణించినారు), ప్రాతినిధ్యం వహిస్తున్న లీగల్ వారసులు : శ్రీమతి ముత్యాల శారద (లీగల్ వారసురాలు), భర్త: లేటు శ్రీ ముత్యాల వీరాంజనేయులు, శ్రీ ముత్యాల హర్షవర్ధన్ (లీగల్ వారసుడు), తండ్రి : లేటు శ్రీ ముత్యాల వీరాంజనేయులు, శ్రీ ముత్యాల రఘువర్ధన్ (లీగల్ వారసుడు), తండ్రి : లేటు శ్రీ ముత్యాల వీరాంజనేయులు (మైనర్ అయినందున ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు శ్రీమతి ముత్యాల శారద), శ్రీ వానిపెంట అంజిరెడ్డి, తండ్రి : వానిపెంట రత్న రెడ్డి, శ్రీ ఇప్పల నర్సిరెడ్డి, తండ్రి : రామిరెడ్డి, శ్రీమతి సిరిగిరి అనంత కుమారి, భర్త: వానిపెంట అంజి రెడ్డి.
బకాయి మొత్తం : రూ.58,72,343.32 పై + వడ్డీ + ఇతర ఖర్చులు

**ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.03.01.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు**
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నట్లయితే రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb" , హెల్ప్ డెస్క్ : 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్ : support.baanknet@psballiance.com

తేది : 12-12-2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

8_8.qxd 12/15/2025 11:55 PM Page 1



### ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు స్నేహహస్తం

## ఉచిత భోజన వసతితో ఆపన్న హస్తం

**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం పేద రోగులు, వారి బంధువులు, ఆహార వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసి ఆపన్న హస్తం అందజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి బంధువులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అనాధలకు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రస్టు సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్టు కన్వీనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం అందించడం ద్వారా కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశను నింపుతుంది. ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తూ మరెందరికో ఉపశమనం కలిగించాలని మా లక్ష్యం అని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమం ద్వారా అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే పేదలు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ భోజన వసతితో పాటు వైద్య సహాయం వంటి సేవలను విస్తరించేందుకు కృషి చేస్తామని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు సభ్యులు శివశంకర్, మీరా మొహిద్దీన్, కాశీం పీరా, లక్ష్మణాచారి, శృతి, కిషోర్‌బాబు, మెర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని దూరం చేసే కుట్ర

### - కోటి సంతకాల ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కదిరి విమర్శలు

**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



పేదలకు నాణ్యమైన, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు తీవ్రంగా విమర్శించారు. సోమవారం విశాఖపట్నం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ పేదలకు అందుబాటులో ఉండాల్సిన ఉచిత వైద్య సేవలను క్రమంగా దూరం చేస్తూ విద్య-వైద్య రంగాలను పూర్తిగా ప్రైవేటీకరణ వైపు నెట్టడం అన్యాయమన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మందికి పైగా ప్రజలు సంతకాలు చేయడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో ప్రజలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు అన్ని వర్గాల వారు భాగస్వాములయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కేకే రాజు, రీజనల్ కోఆర్డినేటర్ కన్నబాబు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయంలో వంటశాల ప్రహరిగోడ ప్రారంభం

### - సొంతనిధులతో నిర్మించి సేవాభావం చాటిన చింతలచెరువు దంపతులు

**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని కొండకింద శివాలయంలో శివస్వాములు సేవా సమితికి ఉపయోగపడేలా వంటశాల ప్రహరి గోడను సొంత నిధులతో నిర్మించి, సోమవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి,ఆయన సతీమణి ధర్మపత్ని పద్మజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రహరి గోడను నిర్మించామని చింతలచెరువు సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఆలయ సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో శివస్వాములు,ఆలయ సిబ్బంది పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలచెరువు సత్యనారాయణరెడ్డి దంపతులను శివస్వాములు ఆశీర్వదించారు. ఆలయ వసతుల అభివృద్ధితో భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

### - రామాలయం వద్ద ఆర్యవైశ్యుల ఘన నివాళులు

**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కనిగిరి పట్టణంలోని రామాలయం వద్ద ప్రముఖ ఆర్యవైశ్యులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన అపూర్వ త్యాగాలను స్మరించుకున్నారు. వక్తలు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తి నేటి యువత శాశ్వత ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, లక్ష్యాలు ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవీలర్ మనోహర్, కొలిపర్తి మారుతి కుమార్, వెలుగురి చంద్రశేఖర్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, దెన్నా వెంకట సుబ్రహ్మణ్యం, అద్దంకి రంగబాబు, పైడిమర్రి సత్యనారాయణ, చెక్కావర, ఒలేటి కృష్ణ, శ్రీరాం సురేష్, రావుపూడి వెంకటేశ్వర్లు, కాకమాని బాబు, అంగలూరి అనిల్, మామిడిశేఖర్, కొప్పరపు సత్యాలు, దర్శి సుబ్రహ్మణ్యం, సుబ్బారెడ్డి, దింటకుర్తి సుబ్రహ్మణ్యం, గండికోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఇంధన పొదుపు ప్రతి పౌరుడి బాధ్యత ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలో విద్యుత్ సబ్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ అవసరాల నేపథ్యంలో ఇంధన పొదుపు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు బాధ్యతగా విద్యుత్‌ను వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎల్ఈడీ బల్బుల వినియోగం, అనవసర విద్యుత్ వృథాను నివారించడం, సోలార్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఎమ్మెల్యే ప్రశంసించారు. విద్యుత్ కార్యాలయం నుంచి పామూరు బస్టాండ్ చర్చి వద్దకు ర్యాలీగా ఉద్యోగులు బయలుదేరి ఇంధన పరిరక్షణ చిట్కాలను ప్రజలకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ ఉమాకాంత్ ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్ బిజిలీ యోజన పథకం గురించి వివరించారు. ఏడీ సురేష్, ఏఈ పవన్ కుమార్, ఏఈ మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లు, లైన్‌మెన్‌లు, జూనియర్ లైన్‌మెన్‌లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొని ఇంధన పొదుపుపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు విద్యుత్ శాఖ సిబ్బందిని ఎమ్మెల్యే ఉగ్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షుడు అల్లూరి రవి, తమ్మినేని వెంకటరెడ్డి, ఎంపీటీసీ దంతులూరి ప్రకాశం, రావుపూడి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ అధ్యక్షుడు అద్దంకి రంగబాబు, షేక్ అహ్మద్, షేక్ ఖాజా రెహ్మాన్, మస్తాన్‌బాబు, యువరాజ్, చిరంజీవి, వెన్న శ్రీనివాసరెడ్డి, బాల బాబు, ఐవీ నారాయణ, కొలిపర్తి మారుతి కుమార్, కొప్పరపు సత్యాలు, వెలుగురి చంద్రశేఖర్, గయాజ్, నారపుశెట్టి నరసయ్య నాయుడు, ఉండేల శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



కనిగిరి అమరావతి గ్రౌండ్‌లో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. మహనీయుల ఆశయాలను, లక్ష్యాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తెలుగుయువత అధ్యక్షుడు అల్లూరి రవి, తమ్మినేని వెంకటరెడ్డి, ఎంపీటీసీ దంతులూరి ప్రకాశం, రావుపూడి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ అధ్యక్షుడు అద్దంకి రంగబాబు, షేక్ అహ్మద్, షేక్ ఖాజా రెహ్మాన్, మస్తాన్‌బాబు, యువరాజ్, చిరంజీవి, వెన్న శ్రీనివాసరెడ్డి, బాలబాబు, ఐవీనారాయణ, కొలిపర్తి మారుతి కుమార్, కొప్పరపు సత్యాలు, వెలుగురి చంద్రశేఖర్, గయాజ్, నారపుశెట్టి నరసయ్య నాయుడు, ఉండేల శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో కళ్యాణం

**అద్దంకి, డిసెంబరు 15, ప్రభాతవార్త**

సింగరకొండ పై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణం జరుగుతుందని ఒక ప్రకటనలో ఆలయ ఈఓ తెలియజేశారు. ఈకళ్యాణంలో పాల్గొనదలచిన దంపతులు దేవస్థాన వద్దకు 9.30గంటలకు చేరుకోవాలని ఆలయ ఈఓ తెలిపారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

**అద్దంకి, డిసెంబరు 15, ప్రభాతవార్త**



పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గురవయ్య మహాలక్ష్మి దంపతులకు జన్మించినాడు. 1901 లో జన్మించి 1952లో మరణించినాడు. 51 సంవత్సరాలు నెల్లూరు జిల్లా జువ్వల దీన్నే పాలెం గ్రామం నుండి మద్రాసుకి వలస వచ్చినారు. ఆంధ్ర రాష్ట్రం కోసం 56 రోజులు ఆమరణ నిరాహారదీక్షలు చేసి అమరజీవి అయ్యారు.పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తిచేసి, 250 జీతంతో రైల్వే శాఖలో ఇంజనీర్ గా కూడా పనిచేశాడు. అంతటి మహానుభావుడికి గుర్తు చేసకోవడం గర్వకారణం అని పలువురు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ద్వారా 58 అడుగుల కాంస్య విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేయుచున్నారని, వచ్చే సంవత్సరం మార్చి 26 కల్లా ఈ విగ్రహం అవిష్కరణ కార్యక్రమం కూడా తేదీ నిర్ణయించడం జరిగిందన్నారు. అంతటి మహానుభావుడిని తెలుగుదేశం పార్టీ గుర్తించి స్థలం ఇచ్చి విగ్రహం ఏర్పాటు చేసినందుకు తెలుగుదేశం పార్టీ కూటమి, ప్రభుత్వానికి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని పట్టణ ఆర్యవైశ్య నేతలు ప్రకటించారు. పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన వారిలో సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ రావు, స్టేట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, 12 వార్డు కౌన్సిలర్ అత్తులూరిరమేష్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశ్ పద్మేష్, మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ కురిచేటిసుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు, భోజన పల్లి సత్యనారాయణ, చామర్తి శ్రీనివాసరావు, గుంటూరు మాధవరావు, అరవపల్లి హనుమంతరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జవ్వాజి నాగమల్లేశ్వరరావు, సంక బాబు, మామిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అశువులు బాసిన మహోన్నత వ్యక్తి అమరజీవి

### - షేక్ షంషూర్, పాలపర్తి, తడికమల్ల, కోడిగుంపల నాయబ్‌రసూల్

**పామూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. సోమవారం తడికమల్ల సుబ్బారావు క్యాంపు కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి షేక్ షంషూర్, పాలపర్తి వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి పొట్టి శ్రీరాములు ప్రాణాలర్పించారన్నారు. ఆయన త్యాగం వల్లే ఆనాడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడడానికి పొట్టి శ్రీరాములే కారణమని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని, ప్రజలందరి వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ పారిశ్రామిక వేత్త షేక్ షంషూర్, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మాజీ యువత అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు, కోడిగుంపల నాయబ్ రసూల్, బత్తుల సత్యం, బూత్ ఇన్‌ఛార్జి షేక్ షకీబ్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి గణిత వేడుకలలో మెరిసిన బాలుర ఉన్నతపాఠశాల ఆణిముత్యాలు

### - ప్రతిభకు ప్రభుత్వ, కార్పొరేట్ పాఠశాలలనే తారతమ్యాలు ఉండవు

### - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం, డిసెంబరు15, ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి గణిత వేడుకలలో ప్రతిభ కనబరిచి మా పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఈ నెల 13, 14 తేదీలలో విజయవాడ శ్రీరస్తు కళ్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గణిత వేడుకలలో మాథ్స్ ఫెయిర్ వీడియో మేకింగ్ విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థి భానుసాకేత్ రూపొందించిన ప్రూఫ్ అఫ్ పైతాగరస్ థియరం వీడియోకు అత్యధిక మార్కులు లభించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా అతనికి సర్టిఫికెట్‌తో పాటు రూ.4వేల నగదు బహుమతి అందజేశారు. అలాగే భారతీయ విజ్ఞాన మండలి నిర్వహించిన కౌశల్-2025 రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్ష క్విజ్ విభాగంలో విద్యార్థి హరికిరణ్ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికై, ఈ నెల 27న తిరుపతిలో జరిగే పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయికి ఎంపికైన భానుసాకేత్, హరికిరణ్‌లకు చెరో రూ.2,500 చొప్పున మొత్తం రూ.5వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. గణితంలో విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న గణిత ఉపాధ్యాయుడు కాళంరాజు వేణుగోపాల్ సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, తమ ఇష్టమైన విషయాల్లో కృషి చేసి మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖ అధికారులుశార్వాణి,సుజాత సుబ్రమణ్యం,శ్రీనివాసులు, మల్లునాయక్ లతో పాటు వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు

### - నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి

**మార్కాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త**



మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం మార్కాపురం పట్టణంలోని 4వ వార్డులో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ శాసనసభ్యులుకందుల నారాయణరెడ్డిలకు కృతజ్ఞతగా పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని గతంలోనే ప్రజలు కోరారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ మార్కాపురం ప్రాంతాన్ని వివక్షతో విస్మరించారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఈ ప్రాంత ప్రజలు జన్మజన్మల వరకు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఆంధ్ర రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

### -ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

**చీరాల,డిసెంబర్ 15, ప్రభాతవార్త**



తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సోమవారం వేటపాలెంలో పొట్టిశ్రీరాములు వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక దృఢ నిశ్చయంతో పొట్టి శ్రీరాములు సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగం మనందరిలో దేశభక్తిని, నిస్వార్థ సేవను నింపాలని, ఆయన కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే పోరాడలేదని, దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతోనే నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక రసాయన ఎరువులు వాడకం అనర్థదాయకం

**అద్దంకి , డిసెంబరు 15, ప్రభాతవార్త**



అధిక రసాయన ఎరువులు వాడకం అనర్థదాయకమని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము తెలిపారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయం నందు నిర్వహించిన భూమి ఆరోగ్యం, భూ సారం పై శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ భూమిలో అధిక రసాయన ఎరువులు వాడకం వలన మంచి చేసే సూక్ష్మజీవిలు చనిపోతున్నాయని తెలిపారు.భూమిలో పేరుకు పోయిన భాస్వరంనీ కరిగించడానికి పాస్ఫో సాల్యూబుల్ బాక్టీరియా బాగా పని చేస్తుంది అని ఒక హెక్టార్ కి ఒక లీటర్ బాక్టీరియా తీసుకొని పశువుల ఎరువులో కలుపుకొని పొలంలో చల్లుకున్నచో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు కార్యక్రమం 30 మంది రైతులకు 50 కేజీల చొప్పున జింక్ సల్ఫేట్, పాస్ఫో సాల్యూబుల్ బాక్టీరియా ఒక లీటర్ పొటాష్ సాల్యూబుల్ బాక్టీరియా ఒక లీటర్ ఉచితం గా అందించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ కొరిశపాడు వ్యవసాయాధికారి రామ్మోహన్ రెడ్డి, రాధారాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సుపరిపాలన యాత్రను విజయవంతం చేయండి

### - మంత్రి గొట్టిపాటి

**అద్దంకి, డిసెంబరు 15,ప్రభాతవార్త**



దార్శనిక నాయకులు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అటల్-మోదీ సుపరిపాలన యాత్ర" ను జిల్లాలో విజయవంతం చేయాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం బాపట్ల జిల్లాలో అటల్-మోదీ సుపరిపాలన యాత్ర",బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కూటమి నేతలు, కార్యకర్తలకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## జనసేన నేతల ఆర్థిక సహాయం

**అద్దంకి, డిసెంబరు 15,ప్రభాతవార్త**



అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలం రాచపూడి గ్రామం జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ కందుల ప్రసాద్,భార్య కందుల సుప్రియ దిశానిర్దేశం కార్యక్రమంలో పాల్గొని అద్దంకి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నుండి 22000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొరిశపాడు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**అద్దంకి, డిసెంబరు 15, ప్రభాతవార్త**



సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు అద్దంకి మండల కమిటీ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్నాయని ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా సిఐటియు నాయకత్వం మరియు కార్మిక వర్గం లక్షలాదిగా పాల్గొంటున్నారని నాలుగో తేదీ లక్ష మందితో భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను జయప్రదం చేయాలని తెలియజేస్తూ ఈరోజు అద్దంకిలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ మున్సిపల్ ఆఫీస్ ఏడవ వార్డులో మూడు ప్రాంతాల్లో సిఐటియు జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రావులపల్లి కోటేశ్వరరావు మున్సిపల్ వర్కర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి ఆదాం ఉసుపాటి శామ్యూల్ ఫ్రూట్ వెండర్స్ యూనియన్ నాయకులు తోటా వెంకటేశ్వర్లు. కోటేశ్వరరావు జ్యోతి రాఘవయ్య. ఎస్.కె మస్తాన్ పాల్గొన్నారు.

## 10 వేల రూపాయల విలువ కలిగిన దుప్పట్లు బహుకరణ

**అద్దంకి, డిసెంబరు 15,ప్రభాతవార్త**



సింగరకొండలోని భక్తులకు వసతి రూములలో అవసరాలను దృష్టిలో పెట్టుకొని అద్దంకి పట్టణానికి చెందిన సందిరెడ్డి కొండలరావు 10వేల రూపాయల విలువ కలిగిన దుప్పట్లను ఆలయ చైర్మన్ చుండూరిమురళీసుధాకరరావు అందజేశారు.

## వైద్యసేవలకు ఎల్‌ఓసి మంజూరు

### - పత్రాన్ని అందజేసిన మంత్రి, స్వచ్ఛభారత్ డైరెక్టర్

**అద్దంకి, డిసెంబరు 15, ప్రభాతవార్త**



అద్దంకి పట్టణంలోని 12వ వార్డులో తోనా వెంకటేశ్వర్లు ఆరోగ్యం బాగా లేనందున ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌లో వైద్యసేవలు పొందుతున్నారు.అత్యవసరవంగా అతనకు వైద్యం నిమిత్తం అతని భార్య ద్వారా సమాచారం అందుకున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ద్వారా అతనికి వెంటనే రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి మంజూరు చేయించి, సంబంధిత పత్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్‌లు అందజేశారు.

## నాణ్యమైన విద్య విలువైన జీవితానికి పునాది

**అద్దంకి, డిసెంబరు 15,ప్రభాతవార్త**



అద్దంకి మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "కెరియర్ గైడెన్స్" కు సంబంధించి ఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ లోని "గోపాల్స్" అనే సంస్థ సభ్యులు జై శివకుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుమాట్లాడుతూ "ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా కోర్సు ను ఎంచుకోవటమే గాక, అందులో పూర్తి స్థాయి పరిజ్ఞానాన్ని పొందడం ద్వారా మంచి కెరీర్ వైపు జీవితాన్ని మలుచుకోవచ్చు" అని అన్నారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జె శివకుమార్ మాట్లాడుతూ " పరీక్షలు ర్యాంకుల లక్ష్యం కాకుండా ప్రతి విషయంలో పూర్తి నాణ్యమైన అభ్యసనం , అధ్యయనం ఉంటే విలువైన పనిలో ఉద్యోగంలో ఉత్తమంగా రాణిస్తూ దేశానికి మంచి సేవలు చేయడం ద్వారా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని" అన్నారు. అంతేకాక ఈ విషయాలకు సంబంధించి పాఠశాల విద్యార్థులను ప్రత్యక్షంగా చర్చలో పాల్గొనే లాగా పలు ప్రశ్నలతో వారి మనోభావాలను వ్యక్తిపరిచేలాగా చక్కని ప్రసంగం కొనసాగింది. జీవితంలో కాలం విలువను, చదువు గొప్పతనాన్ని, జీవనశైలిని వివరిస్తూ పిల్లల సహజ తప్పిదాలను వారికి వారే గుర్తుపట్టేలాగా అందర్నీ ఆకట్టుకునేలా పలు ఉదాహరణతో పిల్లలు విద్య పట్ల, విలువల పట్ల అవగాహన కలిగే విధంగా ప్రసంగించారు. పేరుతో పాటే ఉత్తమ రైతుగా సేంద్రియ ఎరువులు వాడకుండా పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన గోవాడ గ్రామానికి చెందిన నరిసెట్టి రమేష్ బాబు వ్యవసాయం గురించి, రాబోయే కాలంలో వచ్చే సమస్యల గురించి వివరించారు. అనంతరం వీరు ఇరువురిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.అదేవిధంగా పాఠశాలలో ప్రతిభను కనబరిచిన పదవ తరగతి విద్యార్థులు అశోక్ బాబు, వైష్ణవి, విజయ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పసాద్, చందలూరు నారాయణరావు, బండినాగేశ్వరరావు, కృష్ణారావు, ఖాదర్‌బాషా, సంధిరెడ్డి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఆర్ సిబ్బందికి వెంటనే జీతాలు చెల్లించాలి

**అద్దంకి, డిసెంబరు 15, ప్రభాతవార్త**

అద్దంకి డివిజన్ ఎన్ఎస్‌పి సాగర్ కాల్వలపై తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న 90మంది సిబ్బందికి జీతాలు వెంటనే చెల్లించాలని ఎన్ఎస్‌పి ఈఈకి సంబంధిత సిబ్బంది వినతిపత్రం అందజేశారు. అద్దంకి, సంతమాగులూరు,కోనంకి సబ్‌డివిజన్‌లలో పనిచేస్తున్న సిబ్బంది ఈ వినతి పత్రాన్ని అద్దంకి ఎన్ఎస్‌పి ఈఈకి సమర్పించారు.

16-12Pg 9_16-12Pg5.qxd 15/Dec/25 9:47 PM Page 1



# అమెరికాలో భారీగా హెచ్-1బి హెచ్-4 వీసాలు 'రద్దు'!





**వాషింగ్టన్, డిసెంబరు 15:** హెచ్-1బి వీసా దరఖాస్తుదారులపై 'వెట్టింగ్'ను ప్రారంభించిన అమెరికా ప్రభుత్వం మరో బాంబు పేల్చింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా భారీ ఎత్తున హెచ్-1బి, హెచ్-4 వీసాలను 'ప్రుడిన్షియల్ రద్దు' చేసింది. ఈ మేరకు వర్కింగ్ వీసాలు రద్దయినట్లు ప్రభావిత వీసాదారులకు కాన్సులేట్ నుంచి ఈ మెయిల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. హెచ్-1బి, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ ప్రుడెన్షియల్ రద్దు తాత్కాలికమేనని తెలుస్తోంది. ఇది శాశ్వత వీసా తిరస్కరణ కిందకు రాదని ఇమిగ్రేషన్ అటార్నీ ఎమిలీ నాయ్‌మెన్ వెల్లడించారు. 'ఈ తాత్కాలిక వీసా రద్దు వీసాదారుల చట్టబద్ధ నివాస హక్కును ప్రభావితం చేయదు. కానీ, తదుపరి వీసా అపాయింట్‌మెంట్ సమయంలో దీన్ని పరిగణనలోకి తీసుకుని వారి దరఖాస్తులను మరింత క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంది' అని ఎమిలీ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ఏమిటీ ప్రుడెన్షియల్ రద్దు.. వీసాదారుల చట్టబద్ధ నివాస అర్హతలో ఏదైనా సమస్య ఉందని ప్రభుత్వం అను మానించిన సమయంలో విదేశాంగ శాఖ వివేకవంతంగా వీసా రద్దుపై నిర్ణయం తీసుకుంటుంది. దీన్నే ప్రుడెన్షియల్ వీసా రివోకేషన్‌గా పిలుస్తారు. అయితే, ఇలా తాత్కాలికంగా రద్దు చేసిన ప్పటికీ.. వీసాదారులు తమ గడువు పూర్తయ్యే వరకు అమెరికాలో నివాసం కొనసాగించొచ్చు. అయితే, ఒకసారి అగ్రరాజ్యం నుంచి బయటకు వెళ్తే.. వీసా గడువు ఉన్నప్పటికీ మళ్లీ అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉండదు.

తాత్కాలిక రద్దు సమయంలో వీసాల స్టాంప్ చెల్లుబాటు కాదు. మొదలైన వెట్టింగ్.. ఇదిలా ఉండగా.. హెచ్-1బి, హెచ్-4 వీసా దరఖాస్తు దారుల ఆన్‌లైన్ ఉనికిని సమీక్షించే వెట్టింగ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. హెచ్-1బి, హెచ్-4, ఎఫ్, ఎం, జె వీసాలకు దరఖాస్తు చేసిన వారంతా వెట్టింగ్‌కు వీలుగా తమ సోషల్ మీడియా సెట్టింగ్‌లను ప్రైవేటు నుంచి పబ్లిక్‌కు మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనల వల్ల ఇప్పటికే భారతీయులు సహా అనేకమంది హెచ్- 1బి వీసాల ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి.

# 'ఓటు చోరీ' పై రగడ

## రాహుల్, ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పాలన్న బిజెపి సభ్యులు - పార్లమెంట్ ఉభయ సభలు పలుమార్లు వాయిదా - వాయుకాలుష్యంపై చర్చకు విపక్షాల పట్టు - లోక్‌సభలో రెండు కీలక బిల్లులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఓట్ చోరీ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు ప్రధాని మోడీనుద్దేశించిన చేసిన వ్యాఖ్యలు సోమవారం పార్లమెంట్‌ను కుదిపేశాయి. తక్షణమే రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే క్షమాపణలు చెప్పాలని బిజెపి సభ్యులు ఉభయ సభల్లో డిమాండ్ చేశారు. సభ్యుల ఆందోళనలు, నిరసనలతో సభా కార్యకలాపాలకు అంతరాయం కల్గించడంతో పలుమార్లు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ వెలుపల కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ... ప్రధాని మోడీపై అలాంటి వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరం, విషాదకరమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి వాటికి తావు లేదన్నారు. కార్యకర్తల తప్పుడు చేష్టను కాంగ్రెస్ నేతలు నామమాత్రంగా ఖండించి వదిలేస్తే సరిపోదన్నారు. దీనిపై పార్లమెంటు వేదికగా లోక్‌సభ విపక్ష నేత రాహుల్, కాంగ్రెస్ చీఫ్ ఖర్గే క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. కాంగ్రెస్ నేతల్లో మానవత్వం మిగిలి ఉంటే, దేశ ప్రజలపై గౌరవం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్లమెంటు ఉభయసభల్లో క్షమాపణ చెబుతూ ప్రకటన చేయాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సూచించారు. విపక్ష నేతలను రాజకీయ ప్రత్యర్థులుగా చూస్తానే తప్ప, శత్రువులుగా చూడనని ప్రధాని మోడీ నిత్యం చెబుతుంటారని ఆయన గుర్తుచేశారు. "పార్లమెంటులో అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం. విపక్షాలే చర్చ నుంచి తప్పించుకుంటున్నాయి. ప్రధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే దేశానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తన తప్పును గుర్తిం చాలి. లోక్ సభ, రాజ్యసభలకు క్షమాపణ చెప్పాలి" అని కిరణ్ రిజిజు తెలిపారు.


**లోక్‌సభలో కీలక బిల్లులు**

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన పథకంగా మార్పు చేసిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు మోడీ ప్రభుత్వం యోచిస్తోంది. అందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్ సభ సభ్యులకు అందించింది. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఈ బిల్లు ఉద్దేశం తెలుపుతూ పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. అందులో గత 20 ఏళ్లుగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల కోట్లాది మంది పల్లె ప్రజలు ఉపాధి పొందారని తెలిపారు. అయితే సామాజిక భద్రత పథకాల ప్రయోజనాలను మరింత విస్తరించేందుకు, ప్రభుత్వ పథకాలను మంత సంతృప్త స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వికసిత్‌భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, భారతదేశం లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నారని సమాచారం. కొత్త బిల్లులో, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణాభివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. అలాగే వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. విద్యకు సంబంధించి అన్ని వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

**మోడీ సర్కారుపై ప్రియాంక గాంధీ విమర్శలు**

ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయబోతున్నారన్న వార్తలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. పార్లమెంట్ వెలుపల ఆమె మీడియాతో మాట్లాడుతూ, "ఏదైనా పథకం పేరు మార్చినప్పుడల్లా, కార్యాలయాల్లో, స్టేషనరీలో చాలా మార్పులు చేయాల్సి వస్తుంది. దీని కోసం చాలా డబ్బు ఖర్చు అవుతుంది. ఇంత చేసినప్పటికీ దీని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? ఎందుకు ఇలా చేస్తున్నారు? ముఖ్యంగా మహాత్మా గాంధీ పేరును ఎందుకు తొలగిస్తున్నారు? మహాత్మా గాంధీ మన దేశంలోనే కాకుండా, ప్రపంచమంతా ఆయనను గొప్ప నాయకుడిగా పరిగణిస్తుంది. అయినప్పటికీ ఆయన పేరును తొలగించడం వెనుక ఉద్దేశం ఏమిటో నాకు నిజంగా అర్థం కావడం లేదు? ఇంతకీ మీ ఉద్దేశం ఏమిటి?" అని ప్రశ్నించారు.

# మెస్సీతో సిఎం భార్య ఫోటోపై ఫ్యాన్స్ ఫైర్!



**ముంబయి, డిసెంబరు 15:** ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనలో ఊహించని వివాదం చోటుచేసుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవిస్, మెస్సీతో సెల్ఫీ దిగిన తీరుపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ప్రవర్తన అగౌరవంగా ఉందంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన మెస్సీ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాడు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రాజెక్ట్ మహాదేవ" అనే ఫుట్‌బాల్ అభివృద్ధి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించాడు. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, భారత ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రీతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా అమృత ఫడ్నవిస్ ప్రవర్తన వివాదాస్పదమైంది. ఆమె పదేపదే మెస్సీతో సెల్ఫీల కోసం ప్రయత్నించడం, చూయింగ్ గమ్ నములుతూ ఫొటోలకు పోజులివ్వడం వంటివి ఒక వీడియోలో రికార్డ్ అయ్యాయి. మెస్సీ పక్కన నిలబడటం కోసం ఫుట్‌బాలర్ రోడ్రిగో డి పాల్‌ను పక్కకు జరగమని ఆమె కోరినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వీడియో వైరల్ కావడంతో మెస్సీ అభిమానులు మండిపడుతున్నారు. అసలు ఆమెకు మైదానంలో ఏం పని అని, ఒక లెజెండరీ ఆటగాడి పట్ల ఇంత అగౌరవంగా ప్రవర్తిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. అనంతరం అమృత ఫడ్నవిస్, మెస్సీతో దిగిన ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా ఆపోస్టుపైనా వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# దేశ రాజధానిని కమ్మేసిన దట్టమైన పొగమంచు!

## 300 విమానాలు ఆలస్యం

## ఆలస్యంగానే ప్రధాని మోడీ జోర్డాన్ పయనం



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని ఢిల్లీని ఈరోజు ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో నగరం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో దృశ్యమానత తగ్గింది. ఫలితంగా విమాన, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే ప్రధానిమోడీ జోర్డాన్ పర్యటన విమానం కూడా మంచుకారణంగా ఆలశ్యంగా బయలుదేరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం, ఇవాళ ఉదయం 6 గంటలకు ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 456గా నమోదైంది. ఇది ఈ సీజన్‌లోనే రెండో అత్యంత గరిష్ఠ స్థాయి. ఆదివారం ఏక్యూఐ 461గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అక్షర్‌ధామ్ వద్ద ఏక్యూఐ 493గా, బారాఖంబా రోడ్డులో 474గా నమోదైంది. కాలుష్యం కారణంగా ఏర్పడిన పొగమంచుతో ఢిల్లీ విమానాశ్రయంలో సుమారు 100 విమాన సర్వీసులు రద్దు కాగా, 300కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# కొలంబియాలో అదుపుతప్పి లోయలో పడిన బస్సు

## 17 మంది విద్యార్థులు దుర్మరణం.. మరో 20 మందికి తీవ్రగాయాలు



**బొగోటా, డిసెంబరు 15:** స్కూల్ బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 17 మంది విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కొలంబియా నైరుతి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులు కొలంబియా తీరంలోని కరేబియన్ బీచ్‌లో తమ గ్రాడ్యుయేషన్‌ను సెలబ్రేట్ చేసుకుని తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. యాంటియోక్వియా గవర్నర్ ఆండ్రెస్ జులియన్ రెండాన్ ఈ ప్రమాదంపై స్పందించారు. బస్సు కరేబియన్ బీచ్ నుంచి మెడిల్లిన్‌కు వస్తుండగా ప్రమాదానికి గురైందని చెప్పారు. ఒక్కసారిగా బస్సు 40 అడుగుల లోతైన లోయలోకి జారిపోవడంతో భారీ ప్రాణనష్టం జరిగిందని రెండాన్ అన్నారు. మృతుల్లో డ్రైవర్ కూడా ఉన్నారని చెప్పారు. క్షతగాత్రులను మెడిల్లిన్ లీగల్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్‌కు తరలించినట్లు తెలిపారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

# చైనా, టర్కీల అండతో రెచ్చిపోతున్న పాకిస్థాన్

## ఆపరేషన్ సిందూర్ మళ్లీ తప్పేలాలేదు..

## విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ దుశ్యంత్‌సింగ్

**అహ్మదాబాద్, డిసెంబరు 15:** చైనా, టర్కీల అండదండలతో కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ పదేపదే రెచ్చగొడుతున్న నేపథ్యంలో, భారత్‌కు ఆపరేషన్ సిందూర్ 2.0 తప్పదనిపిస్తోందని విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ దుశ్యంత్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ దళాలు దీనికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం సెంటర్ ఫర్ ల్యాండ్ వార్‌ఫేర్ స్టడీస్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న ఆయన, గుజరాత్‌లోని సౌత్‌వెస్టర్న్ ఎయిర్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్థాన్ నిరంతరం ఉల్లంఘిస్తోందని దుశ్యంత్ సింగ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ ఒక ముగింపు కాదు, యుద్ధ నిర్వహణలో ఒక కొత్త అధ్యాయానికి నాంది. భవిష్యత్తులోనూ శత్రువులతో వివాదాలు తప్పవు. అందుకే, ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం మనం ఎంత త్వరగా సిద్ధమైతే అంత మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆనాటి ఆపరేషన్ పాకిస్థాన్ బలహీనతలను బయటపెట్టిందని, 1971 యుద్ధం తర్వాత మన త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో పనిచేయడం అదే తొలిసారని గుర్తుచేశారు. అంతర్జాతీయంగా దేశ వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టడంలో భారత్ వెనుకబడి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రభుత్వ నెట్‌వర్క్‌లపై సైబర్ దాడులు ఏడు రెట్లు పెరిగాయన్నారు.

# 'నేను చచ్చిపోతున్నా.. నా కుటుంబానికి చెప్పు'

## సిడ్నీ 'హీరో' అహ్మద్



**కాన్‌బెర్రా, డిసెంబరు 15:** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో యూదులపై ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ భయానక ఘటనలో ఉగ్రవాదులకు ఎదురొడ్డి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు 'రియల్ హీరో' అహ్మద్ అల్ అహ్మద్. దాడి సమయంలో ఆయన అన్న మాటలు అందరి హృదయాల్ని కదిలిస్తున్నాయి. ఈ పోరాటంలో తాను చనిపోతానేమోనని, తన కుటుంబానికి చెప్పాలని అహ్మద్ పక్కనున్న వారితో అన్నారు. సిరియా నుంచి వచ్చి.. అహ్మద్ అల్ అహ్మద్ స్వదేశం సిరియా. నిత్యం అంతర్యుద్ధంతో నలిగిపోయే ఆ దేశాన్ని వీడి భవిష్యత్తుపై కలలు కంటూ దశాబ్దం క్రితం ఆస్ట్రేలియాకు వలస వచ్చారు. కుటుంబంతో కలిసి దక్షిణ సిడ్నీలోని సదర్లాండ్ షైర్‌లో కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఈయనకు ఇద్దరు చిన్నపిల్లలు. స్థానికంగా ఓ పండ్ల దుకాణం పెట్టి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉగ్రదాడి జరిగిన ఆదివారం ఉదయం అహ్మద్ బోండి బీచ్‌లో తన బంధువు జోజీ అల్కాంజ్‌తో కలిసి కాఫీ షాప్‌లో ఉన్నారు. ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించగానే వీరిద్దరూ భయపడిపోయారు. కాసేపటికి అహ్మద్ తేరుకున్నారు. ఉగ్రవాదులను చూడగానే వారిని ఎలాగైనా అడ్డుకోవాలనుకున్నారు. ఈ క్రమంలోనే తన ప్రాణాలు పోతాయని తెలిసినా ఆయన వెనకడుగు వేయలేదు. 'నేను చనిపోబోతున్నా.. నా కుటుంబాన్ని చూసుకో. ఒకవేళ నాకేదైనా జరిగితే ఇతరుల ప్రాణాలను కాపాడే క్రమంలో నేను నేలకొరిగానని నా కుటుంబానికి చెప్పు' అని అహ్మద్ తన బంధువుతో చెప్పారు. ఈ విషయాన్ని అల్కాంజ్ మీడియాకు వివరంచారు. ఈ ఘటన సమయంలో కాల్పులు జరుపుతున్న దుండగుల్లో ఒకడిని అహ్మద్ అడ్డుకున్నాడు. వెనక నుంచి వచ్చి తుపాకీ లాక్కున్నాడు. దీంతో దుండగుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఉగ్రవాదిని అడ్డుకునే సమయంలో అహ్మద్ గాయపడగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ట్రంప్ ప్రశంసలు.. అహ్మద్ సాహసాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఆయన ఎంతో ధైర్యంగా ఉగ్రవాదులకు ఎదురు నిలిచారని, ఆయన చేసిన పనికి గర్వపడుతున్నానని అన్నారు. అహ్మద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చేపల వేటకని వచ్చి ఉగ్రదాడి.. సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఉత్సవం సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 16 మంది మరణించారు. కాల్పులు జరిపిన వారు తండ్రీకొడుకులని, వీరిని సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24)గా పోలీసులు గుర్తించారు. వీరి కుటుంబం పాకిస్థాన్ నుంచి వచ్చి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో నివాసం ఉంటోంది. సాజిద్ స్థానికంగా పండ్ల దుకాణం నడుపుతుండగా.. నవీద్ రెండు నెలల కిందటే ఉద్యోగం కోల్పోయినట్లు తెలిపారు. చేపల వేటకు వెళ్తున్నామని వీరిద్దరూ చెప్పారు.

# రెండేళ్లక్రితం తప్పిపోయిన బెల్జియం యువతి కేసు కీలక క్లూ లభ్యం

**టాస్మేనియా, డిసెంబరు 15:** ఆస్ట్రేలియాలోని టాస్మేనియాలో రెండేళ్ల క్రితం తప్పిపోయిన బెల్జియం యువతి కేసులో కూ దొరికింది. ఆమె మొబైల్ ఫోన్ దొరకడంతో నిలిచిపోయిన గాలింపు చర్యలను పోలీసులు తిరిగి ప్రారంభించారు. సెలిన్ క్రీమర్ అనే బెల్జియం మహిళ జూన్ 2023లో ఫిలాసఫర్ ఫాల్స్ సమీపంలోని అటవీ ప్రాంతంలో అదృశ్యమైంది. అప్పట్లో పోలీసులు ఆమె కారును గుర్తించినా, ఎంత గాలించినా ఆచూకీ మాత్రం లభించలేదు. దీంతో ఆమె స్నేహితులు, కుటుంబ సభ్యులు తాజాగా స్వయంగా గాలింపు చేపట్టారు. బెల్జియం నుంచి వచ్చిన ఆమె స్నేహితులు శనివారం గాలిస్తుండగా, గతంలో అధికారులు వెతికిన ప్రదేశంలోనే సెలిన్ మొబైల్ ఫోన్‌ను కనుగొన్నారు. ఈ విషయాన్ని నిర్ధారించిన పోలీసులు, ఫోన్‌ను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపినట్లు తెలిపారు. చీకటి పడుతుండటంతో సెలిన్ తన కారు వద్దకు త్వరగా వెళ్లేందుకు ఫోన్‌లోని యాప్ సహాయంతో షార్ట్ కట్ మార్గంలో వెళ్లి ఉండొచ్చని భావిస్తున్నాం. ఆ క్రమంలో ఆమె ఫోన్ జారవిడుచుకుని, దట్టమైన అడవిలో దారి తప్పిపోయి ఉండొచ్చంటున్నారు.

# శాశ్వత భద్రత హామీ ఇస్తే నాటో సభ్యత్వం డిమాండ్ వదులుకుంటాం!

## మా భూభాగాలను వదులుకునే ప్రసక్తే లేదు

## శాంతిచర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, డిసెంబరు 15:** రష్యాతో యుద్ధాన్ని ముగించే దిశగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ కొత్త ప్రతిపాదన చేశారు. పశ్చిమ దేశాలు తమకు స్పష్టమైన భద్రతా హామీలు ఇస్తే, నాటో కూటమిలో చేరాలన్న తమ ప్రయత్నాలను విరమించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. అయితే, రష్యాకు భూభాగాన్ని అప్పగించాలన్న అమెరికా ఒత్తిడిని మాత్రం తీవ్రంగా వ్యతిరేకించారు. ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లతో జరిపిన చర్చల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, కొన్ని ఐరోపా దేశాలు నాటో సభ్యత్వానికి అంగీకరించనందున, కనీసం ఆ కూటమి సభ్యులకు లభించే తరహాలో తమకు భద్రతా హామీలు ఆశిస్తున్నామని జెలెన్‌స్కీ తెలిపారు. భవిష్యత్తులో రష్యా మళ్లీ దాడి చేయకుండా ఈ హామీలు నిరోధిస్తాయని, ఇది తమ వైపు నుంచి ఒక రాజీ సూత్రమని ఆయన పేర్కొన్నారు. ఈ హామీలకు అమెరికా కాంగ్రెస్ చట్టబద్ధమైన మద్దతు ఉండాలని ఆయన తెలిపారు. తూర్పు దొనెట్స్క్ ప్రాంతం నుంచి ఉక్రెయిన్ వైదొలగినట్లు చెప్పారు.

# అణునిఘా పరికరం ఏర్పాటు కాంగ్రెస్ పాపమే!

## బిజెపి సీనియర్‌నేత నిషికాంత్ దూబే

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** మాజీ ప్రధాన మంత్రులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాందీలు భారత్‌లోని ఒక పర్వతంపై నిఘా పరికరం అమర్చేందుకు అమెరికా కు అనుమతిచ్చారని బీజేపీ సీనియర్ నేత, ఎంపీ నిషికాంత్ దూబే సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు సోమవారం ఎక్స్ వేదికగా ఆయన ఒక పోస్టుపెట్టారు. చైనా కార్యకలాపాలపై నిఘా కోసం మన దేశంలో అమెరికాకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నేతృత్వంలో కోవర్ట్ ఆపరేషన్ దశలవారీగా జరిగిందని, నెహ్రూ హయాంలో తొలిసారి అణు ఆధారిత నిఘా పరికరాన్ని నందాదేవీ పర్వత శిఖరాన ఉత్తరాఖండ్‌లో అమర్చేందుకు అనుమతించారని దూబే తన పోస్టులో పేర్కొన్నారు. తర్వాత ఇందిరాగాంధీ హయాంలోనూ అందుకు అనుమతి లభించిందని ఆరోపించారు. ఆ తర్వాత అగ్రరాజ్యం నందాదేవి నుంచి తన కార్యకలాపాలను ఉపసంహరించుకుందని దూబే తెలిపారు. పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయన్ ప్రాంతంలో ఆ ప్రమాదకర పరికరాన్ని వదిలేసి వెళ్లిపోయిందని పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..

## శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు




**పతనంతిట్ట, డిసెంబరు 15:** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఏడాది మండల మకరవిళక్కు వేడుకలు గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. దీంతో అయ్యప్ప దర్శనానికి కేరళ, తమిళనాడు సహా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 25 లక్షల మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుత సీజన్‌లో ఆ సంఖ్య 25 లక్షలు దాటినట్లు శబరిమల చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్ ఎడీజీపీ ఎస్ శ్రీజిత్ తెలిపారు. డిసెంబర్ చివరినాటికి రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనాలు సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## విజయ్ ఈరోడ్ ప్రచారానికి 84 షరతులు

**ఈరోడ్, డిసెంబరు 15:** కరూర్ తొక్కిసలాట తర్వాత ప్రముఖ నటుడు, టీవీకే చీఫ్ విజయ్ మరో ర్యాలీకి సిద్ధమయ్యారు. ఇటీవలే పుదుచ్చేరిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన విజయ్ ఈసారి తమిళనాడు లోని ఈరోడ్‌లో ప్రచార ర్యాలీకి సిద్ధమయ్యారు. ఈ ర్యాలీకి ఈరోడ్ పోలీసులు తాజాగా పర్మిషన్ ఇచ్చారు. ఈనెల 18న ఈరోడ్‌లోని విజయపురిలో విజయ్ తన తదుపరి ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ర్యాలీ జరగనుంది. దాదాపు 16 ఎకరాల ప్రైవేట్ ఆలయానికి సంబంధించిన ల్యాండ్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ ర్యాలీకి పోలీసులు షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేశారు. కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో శాంతిభద్రతలకు సంబంధించి 84 కండిషన్స్ పెట్టారు. నిర్వాహకులు రూ.50 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని కోరారు.

## ఐసిఐసిఐ బ్యాంకు రికవరీ ఏజెంట్ సజీవదహనం



**ముంబయి, డిసెంబరు 15:** మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. ఓ యువకుడిని గోనె సంచిలో కట్టి, కారులో బంధించి నిప్పంటించి సజీవదహనం చేశారు. ఈ ఘటన నిన్న జరుగగా, పోలీసులు దీనిని హత్యగా నిర్ధారించి దర్యాప్తు ప్రారంభించారు. ఆసా తాండకు చెందిన గణేశ్ చవాన్ అనే యువకుడు ఐసీఐసీఐ బ్యాంకులో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని ఓ సంచిలో బంధించి, అతని కారులోనే ఉంచి నిప్పంటించారు. గణేశ్ ఫోన్ స్విచాఫ్ వస్తుండటంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, స్నేహితులు అతని కోసం గాలించారు.

## నటిపై లైంగిక దాడి కేసులో ఆరుగురికి 20యేళ్ల జైలు శిక్ష

**తిరువనంతపురం, డిసెంబరు 15:** మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేసిన ప్రముఖ నటిపై లైంగిక దాడి కేసులో ఎర్నాకుళం సెషన్స్ కోర్టు ఆరుగురిని దోషులుగా నిర్ధారించి, వారికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పుపై బాధిత నటి సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, 8 ఏళ్ల 9 నెలల 23 రోజుల బాధాకరమైన ప్రయాణంలో ఇప్పుడు ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. ఆమె పోస్టును ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ షేర్ చేస్తూ, నమస్కారం ఎమోజీతో తన మద్దతు తెలిపారు. ఈ తీర్పుపై నటి మంజు వారియర్ కూడా స్పందిస్తూ, బాధితురాలికి పూర్తి న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. "నేరం చేసిన వారికి శిక్ష పడింది. కానీ, ఈ దారుణానికి ప్లాన్ చేసిన అసలు వ్యక్తి స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. అది భయంకరమైన విషయం.

## తమిళనాడులో బిజెపి ఆటలు సాగనీయం: సిఎం స్టాలిన్

**చెన్నై,డిసెంబరు 15:** ఇది తమిళనాడు ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవలేదు. ఇక్కడ ఆ పార్టీ ఆటలు సాగవు.అహంకారం కలిగిన ఏ పార్టీకి ఇక్కడ అవకాశం లేదు. అలాంటి ఏ రాజకీయ శక్తినైనా మేం ప్రతిఘటిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ లక్ష్యం తమిళనాడు అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో స్టాలిన్ పైవిధంగా మాట్లాడారు. తిరువణ్ణామలై జిల్లాలో జరిగిన పార్టీ యూత్ వింగ్ నార్త్ జోన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమిత్ షా లేదా సంఘ పరివార్ తమిళనాడులో విజయం సాధించలేరని అన్నారు. బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. ప్రేమతో మా వద్దకు వస్తే ఆలింగనం చేసుకుంటామని, అహంకారంతో వస్తే మాత్రం తలవంచే పరిస్థితి లేదని అన్నారు.

16-12Pg6exHMNWJQE 10_16-12Pg6exHMNWJQE.qxd 15/Dec/25 11:34 PM Page 1





## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా

# కల్యాణం శివశ్రీనివాస్

### - హోంమంత్రి అనిత సమక్షంలో బాధ్యతలు స్వీకరణ

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కల్యాణం శివ శ్రీనివాస్ (కె. కె) నియమితులయ్యారు. మంగళగిరి ప్రైమ్ హిల్ క్రెస్ట్‌లోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం పదవీ బాధ్యతల చేపట్టారు. కార్యాలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం సీటులో ఆశీనులయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హోం మంత్రి వంగలపూడి అనిత, జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, చిల్లపల్లి శ్రీనివాసరావు, చక్రవర్తి, పలువురు కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన శివ శ్రీనివాస్‌కు హోం మంత్రి అనిత, కార్పొరేషన్ ఎండి రవిప్రకాష్, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) సీతారామరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ తరపున అనేక మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.509 కోట్లతో అనేక భవనాల నిర్మాణం చేశామన్నారు. అలాగే అనేక మోడల్ పోలీస్ స్టేషన్‌ల నిర్మాణం చేపట్టామని వివరించారు. నేడు పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చేతిలో వెయ్యి కోట్ల ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. ఎపి రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రెవెన్యూలో సమస్యలు కోకొల్లలు!

## డాట్ ల్యాండ్ సమస్యలు ఎన్నెన్నో...

- చుక్కల భూముల సమస్యలపై దళారుల కన్ను
- అమాయక రైతులను మోసం చేస్తున్న వైనం
- గ్రీవెన్స్ సెల్స్‌లోనూ ఫిర్యాదుల వెల్లువ
- కలెక్టర్ల సదస్సులోనైనా పరిష్కారం జరిగేనా?

సచివాలయం, డిసెంబరు 15 ప్రభాతవార్త: రెవెన్యూ లోపాలు సవరించడంలో అధికారులతో పాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి విఫలమయ్యారని ఆరోపణలు రైతుల నుండి వినవస్తున్నాయి. 22ఏ లో ఉన్న భూములకు మినహాయింపు ఇవ్వాలంటూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలినాళ్ళలోనే ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ ఇంతవరకు అది ఆచరణ సాధ్యం కాలేదు. ఆ సమస్యపై రెవెన్యూ మంత్రి పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించినప్పటికీ రైతులకు మాత్రం న్యాయం జరగలేదు. అమరావతి మండల పరిధిలోని వైకుంఠపురం రెండో విడత పూలింగ్‌కి తీసుకుంటున్నప్పటికీ అక్కడ అది ప్రధాన సమస్యగా ఉండడం గమనార్హం.ఆ గ్రామంలోల దాదాపు 20శాతం భూములు 22ఏ లోనే ఉండడంతో సిఆర్డిఎ అధికారులకు తల పట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు తీర్చుకునేందుకు సన్న చిన్నకారు రైతులు భూములు అమ్ముకోవాలంటే 22ఏ అడ్డంకిగా మారటం తెలిసిన విషయమే. ఈ విషయంపైనే గతంలో ఎన్నికల పర్యటనకు వచ్చినప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పలు జిల్లాల నుండి ఈ సమస్యల ఎదురైంది దీన్ని అధికారం చేపట్టిన మరుక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో జరిగే ప్రతి క్యాబినెట్ సమావేశంలోనూ రెవెన్యూ సమక్షలో ముఖమంత్రి రెవెన్యూశాఖ మంత్రికి రెవెన్యూ అధికారులకు పలుమార్లు సూచించినప్పటికీ పరిష్కారానికి నోచుకోకపోవడంతో రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మరి ముఖ్యంగా దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అంతరంగంపై ఉండగా ఆ విషయాలపై కూడా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఇటీవల రెవెన్యూ సమస్యల్లో ప్రధానంగా ఫిర్యాదుల వచ్చాయి. ఈ నెలలో జరిగిన రెవెన్యూ సమీక్షలో ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో డాట్ ల్యాండ్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ఈ సమస్యపై దృష్టి సారించక పోవడం ఉన్నతాధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం జరుగుతుందని రైతులు విమర్శిస్తున్నారు. చుక్కల భూములను సాకుగా చూపి రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని పలుమార్లు ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై అధికారులను రైతులు తప్పుపడుతున్నారు. అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించే క్రమంలో చుక్కల భూములకు పరిష్కారం చూపిస్తామంటూ కొందరు దళారులు రెవెన్యూ యంత్రాంగంతో పరిచయాలను సాకుగా చూపి అమాయక రైతులను మోసం చేస్తున్న సంఘటనలో భాగంగా పలు ఫిర్యాదులు అందాయి. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు తీవ్రంగా రైతన్న ఎదుర్కొంటున్నప్పటికీ పరిష్కరించే క్రమంలో రెవెన్యూ మంత్రి కఠినంగా వ్యవహరించక పోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ముఖ్యమంత్రి ఆదేశాలను నెరవేర్చాలని లేదంటే ధర్నాలు చేసేందుకు కూడా సిద్దంగా ఉన్నట్లు పలువురు రైతులు వివరిస్తున్నారు.




## కదం తొక్కిన కలువాయి ప్రజలు

### - ప్రజల వద్దకే కలెక్టర్ శుక్ల వచ్చి అర్జీ స్వీకరణ

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 15 ప్రభాతవార్త: ఆత్మకూరు రెవెన్యూ డివిజన్లో ఉన్న కలువాయి మండలాన్ని గూడూరు రెవిన్యూ డివిజన్‌కు మారుస్తూ వెలువడిన గెజిట్ వలన కలువాయి మండల ప్రజల్లో ఆందోళన నెలకొంది. అందులో భాగంగా సోమవారం కలువాయి మండల ప్రజలు 100 కార్లతో, 5 ప్రవైట్ బస్సులలో 500 మంది నెల్లూరు చేరుకొని నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి కలెక్టరేట్ వరకు తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు, సేవ్ కలవాయి, ఐ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో ర్యాలీ చేస్తూ మండల ప్రజలు హోరెత్తించారు. భారీ సంఖ్యలో మండల ప్రజలు పాల్గొన్నారు. కలువాయి మండల ప్రజలు నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలం ఉండాలని కోరుతూ తిరుపతి వద్దు, నెల్లూరు ఏ ముద్దు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ కలువాయి మండల ప్రజలు భారీ ప్రదర్శన చేపట్టి అనంతరం 50 మంది జేఏసీ నాయకులకు కలెక్టరేట్ ప్రాంగణంలో స్వయాన జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల వారి వద్దకు వచ్చి అర్జీ స్వీకరించారు. కలవాయి మండల ప్రజల ఆకాంక్షను తప్పకుండా ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టర్ హిమాన్షు శుక్ల జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులతో పాటు ఏడిపిఎస్ ఎంఆర్‌పిఎస్ సంఘాలు, టీచర్స్ యూనియన్ నాయకులు కూడా నెల్లూరులోని ఉంచాలని కోరుతూ అర్జీని సమర్పించారు.

## కారు ఢీకొని వైద్య విద్యార్థిని మృతి



**హైదరాబాద్ (హయత్‌నగర్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** కారు ఢీకొని వైద్యవిద్యార్థిని మృతి చెందగా ఆమె తండ్రి గాయపడిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం హయత్ నగర్‌లోని వినాయక నగర్‌కాలనీకి చెందిన కంసాని పాండు కుమార్తె ఐశ్వర్య(19) మహబూబ్ నగర్‌లో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువు తోంది. 15న ఉదయం 7 గంటలకు ఐశ్వర్య తన తండ్రితోపాటు హయత్‌నగర్‌లో ఆర్టీసీ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా ఎల్‌బీనగర్ వైపు నుండి అతివేగంగా వచ్చిన క్రెట్ట కారు వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐశ్వర్య తీవ్రంగా గాయ పడి ఘటనాస్థలంలోనే మృతి చెందగా.. ఆమె తండ్రికి కాలు విరిగింది. పాండు హయత్‌నగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాండు సోద రుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# అటల్ సంస్కరణలే నేటి అభివృద్ధి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్
- నెల్లూరులో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబరు 15 ప్రభాతవార్త: దేశంలో అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించేందుకు భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్ పేయి తెచ్చిన సంస్కరణలే కారణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం నెల్లూరులోని హరనాథపురం సెంటర్ వరకు సాగిన బస్సు యాత్రలో భాగంగా కూటమి నేతలు, మంత్రులతో కలిసి హరనాథపురం కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహాన్ని పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన అటల్ మోడీ పరిపాలన యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అటల్ బిహారి వాజ్ పేయి శత్ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన బస్సు యాత్రను చేపట్టాలని తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి ఒక సామాన్య కుటుంబంలో పుట్టి సుదీర్ఘ రాజకీయం నేతగా ఎదిగి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని వెల్లడించారు. భారత్ పాకిస్థాన్ ఏ వ్యవస్థ కారణంగా రెండుగా విడిపోయిందో అలాంటిది మళ్లీ జరగకూడదని ఆయన ఆశించారని చెప్పారు. 70 ఏళ్లకు పైగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో 60 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా కొనసాగిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అన్నారు. ఆయన తెచ్చిన సంస్కరణల్లో భాగంగా జాతీయ రహదారుల నిర్మాణం గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, పనికి ఆహార పథకం, సర్వశిక్ష అభియాన్, గ్యాస్ కనెక్షన్లు, టెలికం కనెక్షన్లు తదితర రంగాల దేశాభివృద్ధికి ఆయన ఆద్యుడని కొనియాడారు. నెల్లూరులోని హరినాథపురం కూడలిని అటల్ బిహారి వాజ్‌పేయి కూడలిగా నామకరణం చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందిస్తూ ఈ సెంటర్ రూరల్ నియోజకవర్గ ప్రాంతంలో ఉంది గనుక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో సంప్రదించి వాజ్‌పేయి లాంటి మహనీయుల పేరు ఈ జిల్లాలో నిలిచిపోయేలా ముఖ్యమంత్రి అనుమతితో ఈ సెంటర్‌కు ఆయన పేరును నామకరణం చేసేందుకు కంకణబద్దులం అవుతామని హామీ ఇచ్చారు. తొలుత సభను ఉద్దేశించి మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల విధ్వంసకర పరిపాలన అనంతరం అభివృద్ధి, సుస్థిర పాలన వైపు నడిపించేందుకు మూడు పార్టీలు కృషి చేస్తున్నామని చెప్పారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన వాజ్‌పేయి మహోన్నత వ్యక్తిగా అసాధారణ స్థాయికి చేరుకున్నారని ఆయన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మూడు సార్లు దేశానికి ప్రధానిగా పని చేసినా, అవినీతి మరక అంటని వ్యక్తిగా కొనసాగారని వెల్లడించారు. అనంతరం సభను ఉద్దేశించి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, తదితరులు ప్రసంగించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలనుగుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కర్నాటి ఆంజనేయరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాకాటి నారాయణరెడ్డి, దుగ్గిశెట్టి సుజయ్ కుమార్, కందుకూరు సత్యనారాయణ, ఆర్డీ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షనేతలపై కేసులు కొట్టివేత

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: సిపిఎం, సిపిఐ నేతలపై నాటి వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కోర్టు కొట్టివేసింది. 2021 ఫిబ్రవరి 14 వ తేదీన విజయవాడలో అధిక ధరలు, పెట్రోల్, డీజెల్ రేట్ల పెంపుదలకు వ్యతిరేకంగా .. సిపిఎం, సిపిఐ నేతలు, కార్యకర్తలు శాంతియుతంగా ఆందోళన నిర్వహించారు. నాటి వైసిపి ప్రభుత్వం.. సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి. మధు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్‌పై సెక్షన్లు 341, 188, 269, 143 ఆర్/డబ్ల్యు 149 ఐపిసి కింద కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ 2013 / 21గా నమోదయింది. అప్పటినుండి పలు దఫాలుగా విచారించిన కోర్టు కేసును కొట్టివేసింది. విజయవాడ మూడవ అడిషనల్ మెజిస్ట్రేట్ కేసుపై విచారణ చేపట్టి అక్రమ కేసుగా నిర్ధారించి కొట్టివేశారు. ఈ కేసులో ప్రముఖ న్యాయవాదులు ఎస్.రమేష్, ఎన్. సాయిశంకర్, జివి రాజు న్యాయసహాయం అందించారు.



# తీర ప్రాంత అభివృద్ధికి మణిహారం వందేభారత్ రైలు

### - నరసాపురం నుండి మరిన్ని రైళ్లకు కృషి

### - కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

నరసాపురం, డిసెంబరు 15 ప్రభాతవార్త: రైలు ప్రయాణం వర్తక, వాణిజ్య వ్యాపారాలకు, తీర ప్రాంత మత్స్య పరిశ్రమ అభివృద్ధిలో కోస్తా జిల్లా మణిహారంగా నిలుస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. సోమవారం నరసాపురం చెన్నై వందే భారత్ రైలును కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అశేష జనవాహిని మధ్య లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయ్మా అస్మి, నరసాపురం, తాడేపల్లి గూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, భీమవరం శాసనసభ్యులు మరియు పి ఎస్ సి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ షరీఫ్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ వర్తక, వాణిజ్య వ్యాపారాలకు, మత్స్య పరిశ్రమ అభివృద్ధికి వందే మాతరం రైలు నరసాపురం వరకు పొడిగింపుతో ఈ ప్రాంతం విశేషంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మత్స్య పరిశ్రమ పురోభివృద్ధి చెందాలంటే రైలు కనెక్టివిటీ చాలా ముఖ్యమన్నారు. నర్సాపురం నుండి హైదరాబాద్, బెంగళూరు వెళ్లే వందే భారత్ రైలు సర్వీసుల కోసం సంబంధిత కేంద్ర మంత్రితో, అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. సికింద్రాబాద్ నుండి విశాఖ పట్నం వెళ్లే వందే భారత్ రైలు తాడేపల్లి గూడెంలో కూడా ఆగేలా ఏర్పాటు చేస్తానన్నారు. జిల్లా అభివృద్ధికి నరసాపురం లూప్ లైన్‌లో ఉన్న ప్రాంతాన్ని కూడా కలుపుతూ కొత్త రైల్వే సర్వీసుల కోసం చర్యలు తీసుకుంటానని తెలిపారు. అరుణాచలం ఎక్స్‌ప్రెస్‌ను రెగ్యులర్ చేస్తామని ఇక్కడి నుండి వారణాసికి ఎక్స్‌ప్రెస్‌ను తెచ్చేందుకు కృషి జరుగుతుందన్నారు.

## డిఫాల్ట్ బెయిలు రద్దు... పిటిషన్లపై సుప్రీంలో విచారణ వాయిదా

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి మద్యం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసులో నిందితులుగా ఉన్న బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్లపై సుప్రీంకోర్టు విచారణను వాయిదా వేసింది. ఈ ముగ్గురు నిందితుల పిటీషన్లపై విచారణను వచ్చే నెల జనవరి 21వ తేదీకి సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. ట్రయల్ కోర్టు మొదట్లో మంజూరు చేసిన 'డిఫాల్ట్ బెయిలు'ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. హైకోర్టు ఆదేశాల ప్రకారం లొంగిపోవాల్సిన గడువును సుప్రీంకోర్టు గతంలో నిలుపుదల చేస్తూ నిందితులకు తాత్కాలిక ఉపశమనం కల్పించింది. తాజా విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన కౌంటర్ పిటీషన్లపై రీజాయిండర్ దాఖలు చేయడానికి నిందితుల తరపు న్యావాదులు కోర్టును మరింత సమయం కోరారు. ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను వచ్చే నెల 21కి వాయిదా వేసింది.

### గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను

# బిఎల్ఓ విధుల నుంచి తప్పించాలి

### సిఎంకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య లేఖ

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: గామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఎన్నికల బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) విధుల నుంచి తప్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. పని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన సీఎం చంద్రబాబుకు ఒక లేఖ రాశారు. సచివాలయ ఉద్యోగులు అదనపు పనిభారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సచివాలయ ఉద్యోగులు ఇప్పటికే 16 రకాల సర్వేలతో పాటు ఇతర పనులతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ పని భారానికి అదనంగా ఎన్నికల విధులు కూడా తోడవడంతో వారు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలల్లోనే పని ఒత్తిడి కారణంగా నలుగురు సచివాలయ ఉద్యోగులు మరణించడం అత్యంత బాధాకరమని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కర్నూలు జిల్లాలో 600 మందికి పైగా సచివాలయ ఉద్యోగులకు అధికారులు షోకాజు నోటీసులు జారీ చేయడాన్ని ఆయన తప్పు బట్టారు. ఇది దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సచివాలయ ఉద్యోగులపై పని భారం తగ్గించాలని, వారిని బీఎల్‌వో విధుల నుంచి మినహాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు.

# చర్చకు సిద్ధం


### వైఎస్సార్సీ నాయకులకు మంత్రి కొండపల్లి సవాల్



విజయనగరం, డిసెంబరు 15 ప్రభాత వార్త ప్రతినిధి; మెడికల్ కళాశాలలకు సంబంధించి పిపిపి విధానంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. అసలు పిపిపి విధానంపై వైసీపీకి గానీ ఆ పార్టీ నాయకులకు గానీ ఎలాంటి అవగాహనా లేదని విమర్శించారు. ఒకవేళ ఉంటే పిపిపి విధానంపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వేదిక వాళ్ళు డిసైడ్ చేసినా సరే తనను డిసైడ్ చెయ్యమన్నా సరే... తాను రెడీ అని వైసీపీ నాయకులను సవాల్ చేశారు. విజయనగరంలో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పిపిపి విధానానికి సంబంధించి వైసీపీ నాయకులు అనుసరిస్తున్న ధోరణిని తప్పుబట్టారు. కోటి సంతకాల సేకరణ అనేది ఒక విడ్డూరమని ఆక్షేపిస్తూ నిజానికి వైసీపీ నాయకులు గ్రామాల్లోని అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించి వాళ్ళ చేత బలవంతంగా సంతకాలు చేయిస్తున్నారని విమర్శించారు. పిపిపి విధానానికి సంబంధించి ప్రభుత్వాన్ని తప్పుబట్టేందుకు ఏమీ లేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో పదిహేడు మెడికల్ కళాశాలలు మంజూరైతే కేవలం నాలుగైదే ఎందుకు మొదలుపెట్టారని, మిగిలినవి ఎందుకు చెయ్యలేదు, చెయ్యలేకపోయారు అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీని ప్రశ్నించారు. పిపిపి విధానంపై వైసీపీ చేస్తున్న కోటి సంతకాల సేకరణ, ర్యాలీలను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌గా టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అభివర్ణించారు. గత ఎన్నికల్లో తమ సంఖ్యా బలం పదకొండు సీట్లకు పడిపోయిన నేపథ్యంలో కేవలం ఉనికి కోసం తాపత్రయపడుతూ వైసీపీ ఇలాంటి చేష్టలన్నీ చేస్తోందని అపహాస్యం చేశారు.


# అసెంబ్లీకి రండి

### - వైఎస్సార్సీ ఎమ్మెల్యేలకు మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపు



కడప, డిసెంబరు 15 ప్రభాతవార్త బ్యూరో: వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైసిపి నాయకులు కోటి సంతకాల పేరుతో నానా యాగి చేస్తున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మండి పడ్డారు. వైసిపి సభ్యులుగా ఎక్కువగా ఉన్న శాసనమండలికి వెళ్తారు తప్ప 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా అసెంబ్లీకి ఎందుకు హాజరవ్వడం లేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో కోటి సంతకాలు చేసిన పుస్తకాలను గవర్నర్‌కు అందజేస్తామనే బదులు, వచ్చే శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీకి వస్తే ప్రజా సమస్యలపై చర్చిద్దాం అన్నారు. ప్రజలు మనకు ఓట్లేసి మనల్ని గెలిపించినప్పుడు మాట్లాడే హక్కు మనకు ఉంటుందని, ఏదైనా అసెంబ్లీ సాక్షిగా తేల్చుకోవాలే తప్పా మీ కింద ఉన్న క్యాడర్‌ను ఉత్తేజపరిచేందుకో లేక మీ ఉనికిని కాపాడుకునేందుకో కాదన్నారు. బిర్యానీ పొట్లాలు, మందు బాటిల్ ఇచ్చి కలెక్టరేట్లను ముట్టడించడం భావ్యం కాదని, ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి మేల్కొని ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడాలన్నారు. ఇప్పుడు ప్రజలు ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారని, రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా వైసీపీకి పరాభవం తప్పదని జోష్యం చెప్పారు. ఇవన్నీ తెలిసే వైసిపి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్




విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ పనులు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నెల్లూరులో నిర్వహించారు. అందులో భాగంగా నెల్లూరులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు వెళ్ళారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్గదర్శనం మేరకు పొట్టి శ్రీరాములు జన్మించిన ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ వివరించారు. అంతేకాకుండా పొట్టిశ్రీరాములు గౌరవార్థం రాజధాని అమరావతిలో చేపట్టిన పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. 58 అడుగుల ఎత్తైన పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

## ఎల్ఐసి ప్రైవేటీకరణ వద్దు...

# ఆ నిర్ణయం ఉపసంహరించుకోండి

### కేంద్ర ప్రభుత్వానికి సిపిఐ విజ్ఞప్తి



చిత్తూరుహెల్త్, డిసెంబరు 15 ప్రభాతవార్త: దేశంలో అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీగా ప్రభుత్వ రంగ ఆధ్వర్యంలో కొనసాగుతున్న లైఫ్ ఇన్సురెన్స్ కార్పొరేషన్‌ను ప్రైవేటుపరం చేయాలనే నిర్ణయంను కేంద్ర ప్రభుత్వం సత్వరం ఉపసంహరించుకోవాలని రాష్ట్ర సిపిఐ కార్యదర్శివర్గ సభ్యుడు పి.హరినాధరెడ్డి డిమాండ్ చేశారు. చిత్తూరులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో 275 ప్రైవేటు ఇన్సురెన్స్ సంస్థలు ప్రజల విశ్వాసం కోల్పోయిన అనంతరం పాలసీదారులు దెబ్బతినకుండా ప్రభుత్వ రంగం ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏర్పాటైందన్నారు. అప్పట్లో ఎల్ఐసి మూల పెట్టుబడి 5 వేల కోట్ల రూపాయలు కాగా, ప్రస్తుతం 2024-25 వార్షిక సంవత్సరంలో రూ.4.88 లక్షల కోట్ల టర్నోవర్ సాధించి, 48 వేల కోట్ల నికర ఆదాయం ప్రభుత్వంకు లభించగా, ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రభుత్వానికి రూ.7.5 వేల కోట్లు టాక్స్ రూపంలో చెల్లించిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాలసీదారులకు ఉత్తమ సేవలు అందిస్తున్న ఎల్ఐసిని ప్రైవేటు పరం చేసే నిర్ణయంను కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యుడు ఎ.రామానాయుడు, ఇతర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

16-12Pg7exHMNWJQECKT 11_16-12Pg7exHMNWJQECKT.qxd 15/Dec/25 11:59 PM Page 1





## వసతి సముదాయాల్లో మరింత మెరుగైన సేవలు

### - సౌకర్యాలపై భక్తులతో మాట్లాడిన ఛైర్మన్ నాయుడు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై సామాన్యభక్తులకు ఉచితంగా వసతి సదుపాయం కల్పిస్తున్న యాత్రికుల వసతిసముదాయాల్లో(పిఎసి)మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించి,నాణ్యమైన సేవలందించేలా చూస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. యాత్రికుల వసతి సముదాయాల్లో ఇప్పటికే భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ, కల్యాణకట్ట, లాకర్లు,విశాలమైన హాళ్ళలో విశ్రాంతి తీసుకుంటున్నారు. తిరుమలలో ఐదు వసతి సముదాయాలు ఉన్నాయి. వీటిల్లో పిఎసి 2ను సోమవారం మధ్యాహ్నం ఛైర్మన్ బిఆర్‌నాయుడు బోర్డు సభ్యులు శాంతారాం, నరేశ్, టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, ఇఇ వేణుగోపాల్,తో కలసి తనిఖీలు చేశారు. సామాన్యభక్తులకు ఇక్కడ లాకర్ల కేటాయింపు, కల్యాణకట్టలో క్షురకుల సేవలు, అందుతున్న సదుపాయాలపై స్వయంగా నేరుగా భక్తులతో మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు.భక్తులు వసతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనశాలలో నాణ్యత పరిశీలించారు.దాతల సహాయంతో యాత్రికుల వసతి సముదాయాలను మరిన్ని అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దనున్నట్లు ఛైర్మన్ నాయుడు తెలిపారు.



## గోవిందా.. హెల్మెట్ ధరించి రండి

### -అలిపిరి టోల్‌గేట్‌వద్ద తిరుమల ట్రాఫిక్ పోలీసుల వినూత్న వినతి

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనదారులు తలకు హెల్మెట్ ధరించి బండి నడపాలని తిరుమల ట్రాఫిక్ పోలీసులువినూత్నరీతిలో స్వాగతం పలికారు. తిరుపతి నుండి తిరుమలకు ప్రతిరోజూ ఉదయంనుండి రాత్రి వరకు పలు రకాలుగా నాలుగువేలమంది వరకు ద్విచక్రవాహనాల్లో టిటిడి ఉద్యోగులు, వ్యాపారులు, ప్రైవేట్ వ్యక్తులు, తిరుమల స్థానికులు ప్రయాణిస్తుంటారు. వీరంతా తిరుపతి అలిపిరి టోల్‌గేట్‌కు చేరుకునే ముందు హెల్మెట్‌లు బండిపై పెట్టుకునో,బండిలో పెట్టుకుని వస్తుంటారు. వీరంతా తలకు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఘాట్‌లో ప్రయాణించాలని పోలీసులు సూచిస్తుంటారు.అయితే ఇప్పటికీ కొంతమంది హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపేస్తున్నారు. సోమవారం ఉదయం తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, ఎస్‌ఐలు, సిబ్బందితో అలిపిరి టోల్‌గేట్‌లో నిలబడి హెల్మెట్‌లు దరించకుండా వాహనాలను నడిపిన వారిని ఆపి గోవిందా ..తలకు హెల్మెట్ పెట్టుకుని రండి అంటూ రెండు చేతులా ధణ్ణం పెట్టి పోలీసులు అవగాహన కల్పించారు. ఘాట్‌లో హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలను నడపాలని విజ్ఞప్తి చేశారు.

# కల్తీనెయ్యి కేసులో చిన్నఅప్పన్నకు గడ్డుకాలమే!

### -బెయిల్ పిటిషన్ కొట్టివేత



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరాచేసిన కేసులో టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి కీలకమైన మాజీ వ్యక్తిగత సహాయకుడు(పిఎ)చిన్నఅప్పన్నకు హైకోర్టులో ఊహించని పరిణామం ఎదురైంది. ఆయన తరపున న్యాయవాదులు వారంరోజుల క్రిందట దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. కల్తీనెయ్యి కేసులో చిన్నఅప్పన్న పాత్ర అత్యంత కీలకమని, అటు డెయిరీల నిర్వాహకులతో ఇటు టిటిడి అధికారులతో మాట్లాడి కమీషన్లు దండుకున్న వ్యక్తి ఇతనేనని సిబిఐ సిట్ ఆధారాలు సమర్పించింది. ఇప్పటికేచిన్నఅప్పన్న నెల్లూరు జైల్లో రిమాండ్‌లో ఉన్నాడు. ఇప్పుడు ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేయడంతో తదుపరి ఏమిటనేది ఉత్కంఠ నెలకొంది. కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలో అసలు సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే అవకాశం కూడా ఉండటంతో సిట్ అధికారులు అన్ని కోణాల్లో కార్యాచరణ సిద్దంచేసుకొంటున్నారు. 2022లో అప్పటి టిటిడి బోర్డు లో కొందరు అక్రమాలు భారీగానే ఉన్నాయని సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు.మరింత కీలక సమాచారం సేకరించడానికి అప్పన్నను కస్టడీకి తీసుకునే విషయంలో మరోసారి ముందుకు కదలనుంది. బోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్‌అగ్రిఫుడ్స్‌తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టారనేది సిట్ విచారణలో వెలుగుచూసిన అంశాలు. అప్పన్న బ్యాంకు లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు నిల్వ ఉండటం, ఆయనపేరున కొన్ని చోట్ల 14వరకు స్థలాలు, ప్లాట్లు ఉన్నాయని సిట్ విషయాలు రాబట్టింది.ఇప్పటికే అతనిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు సోమవారం వాదప్రతివాదనలు పూర్తయిన తరువాత ధర్మాసనం ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. టిటిడి తరపున ,సిబిఐ తరపున న్యాయవాదులు చేసిన వాదనలతో హైకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. మరీ చిన్నఅప్పన్న బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురవడంతో ఇక ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనుందనేది హాట్‌టాఫిక్‌గా మారింది.

# తిరుపతిలో 'హెల్మెట్' టెర్రర్!

### - స్వయంగా జిల్లా కలెక్టర్,ఎస్పీలు ధరించి ఆదర్శం



**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డుప్రమాదాల నియంత్రణతోబాటు ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరుతూ తిరుపతి జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. హెల్మెట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదంతో చేపట్టిన ర్యాలీలో ఇందులో భాగంగా తొలిరోజు సోమవారం ఉదయం వాహనదారుల్లో అవగాహన, చైతన్యం తీసుకవచ్చేలా స్వయంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు హెల్మెట్ ధరించి బుల్లెట్‌పై సవారీ చేశారు. వాహనం ఎక్కేముందు తలకు హెల్మెట్ పెట్టుకోవాల్సిందేనని ఆ ఇద్దరు అధికారులు ఆదర్శంగా నిలిచారు. సోమవారం ఉదయం తిరుపతి నగరంలో చేపట్టిన ర్యాలీలో నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధన కఠినంగా అమలుచేస్తూ పెట్రోల్ బంకుల్లో ,ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. సుమారు 700మంది ద్విచక్రవాహనదారులు పాల్గొని ప్రజలకు బలమైన సందేశాన్ని ఇచ్చారు. నేటి యువత వేగం,నిర్లక్ష్యం కారణంగా ద్విచక్రవాహనాల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రమైన ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుకోవచ్చని హితవు చేశారు. హెల్మెట్ ధరించడం పోలీసుల కోసం కాదని, పూర్తిగా మీ ప్రాణాల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. హెల్మెట్ భారం కాదని రక్షణకవచమని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు.



## వైకుంఠ ద్వార దర్శనాలకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

### - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి వచ్చే భక్తులకు అసౌకర్యం తెలియకుండా ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు.ఈ ఏడాది విభిన్నంగా తొలిమూడురోజులకు ఇ డిప్‌ద్వారా టోకెన్లు జారీచేసి, అందుకున్న భక్తులకు మాత్రమే ఆలయంలోనికి ప్రవేశం కల్పిస్తామన్నారు. తొలిమూడురోజులు డిసెంబర్ 30,31తోబాటు జనవరి 1న టోకెన్లు ఉన్న భక్తులనే వైకుంఠ ద్వారం అనుమతిఉంటుందన్నారు. ఈ ఏడాది విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలోని ఛైర్మన్ కార్యాలయంలో ఆయన బోర్డు సభ్యుడు శాంతారాం, నరేశ్‌తో కలసి వైకుంఠ ద్వార దర్శనాలపై వివరించారు. జనవరి 2నుండి 8వరకు ఏడురోజులు సాదారణ సర్వదర్శనంలోనే భక్తులను వైకుంఠ ద్వార దర్శనాలకు అనుమతినిస్తామన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది పూర్తిగా లక్కీడిప్ ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు, టిక్కెట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ పదిరోజులు భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానన్నారు. కల్యాణకట్టలో తలనీలాలు తీసేందుకు ఏడునెలలకు సరిపడే బ్లేడ్‌లను ప్రముఖ బ్లేడ్ తయారీ సంస్థ విరాళంగా అందజేయనుందని ఛైర్మన్ తెలిపారు.

## మార్చినెల ఆర్జితసేవల టిక్కెట్లు 18న విడుదల

### - ఆన్‌లైన్‌లో వెంకన్న దర్శనాలకు టిటిడి సిద్ధం

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2026 మార్చి నెలకు సంబంధించి ఆన్‌లైన్ టిక్కెట్లు ఈనెల 18వతేదీ నేడు విడుదల చేయనుంది. 18వతేదీ గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేసేలా టిటిడి ఐటి విభాగం ఏర్పాట్లుచేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వతేదీ శనివారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపా లంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవల టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. మార్చినెల అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. దివ్యాంగులు,

వృద్ధుల కోటా 23న మధ్యాహ్నం 3గంటలకు,24న గదుల కోటా విడుదలచేస్తారు. 25న శ్రీవారి సేవా కోటా విడుదలవుతుంది. భక్తులు ఈ టిక్కెట్లను ఆన్ లైన్‌లో టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్ సైట్‌లోమాత్రమే బుక్‌చేసుకోవాలి.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కేంద్ర విజిలెన్స్ కమిషనర్ పికె శ్రీవాస్తవ, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఛైర్మన్ జస్టిస్ పుష్పాసత్యనారాయణ, సింగర్ రాహుల్‌సిల్పిపుల్‌గుంజ్, ఎంఎల్‌సి రాంగోపాల్‌రెడ్డి, ఎంఎల్ఎ నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, బిజెపి నేత విష్ణువర్ధన్‌రాజు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి దివ్యప్రసాదములు పుస్తకావిష్కరణ



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి తిరుమల శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులు రచించిన 'శ్రీవారి దివ్యప్రసాదములు' పుస్తకాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆవిష్కరించారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి సుదీర్ఘకాలం సేవలందించిన, నిత్య కైంకర్యాల్లో భక్తితో పాల్గొన్న రమణదీక్షితులు పూర్తి సమాచారంతో ఈ పుస్తకం వెలువడించారు. తిరుమలేశుని వైఖానస ఆగమంప్రకారం నిర్వహించే కైంకర్యాల్లో నివేదించే అన్నప్రసాదాలు గురించి రమణదీక్షితులు తెలియజేశారు. ఈ పుస్తకం బావుందని మంచి సమాచారం అని ఛైర్మన్ బిఆర్‌నాయుడు అభినందించారు.

## భక్తుల భద్రతకు సమన్వయంతో సేవలు

### - టోకెన్లు ఉన్నవారికే ఆలయంలోనికి అనుమతి

### - జనవరి 2నుండి వ్యూహంపై అదనపు ఇఒ చౌదరి నిర్దేశం



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు టోకెన్లు పొందిన భక్తులు తిరుమలకు చేరుకుంటే భద్రతతోబాటు వారిని క్యూలైన్లలో అనుమతించే విషయంలో సంయమనంతో, సమన్వయంతో సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి నిర్దేశం చేశారు. తొలి మూడురోజులు దర్శన టోకెన్లు కలిగిన వారిని మాత్రమే ఆలయంలోనికి అనుమతించాలని, లేనివారిని తిరుమలలోనే పలు ఆలయాలు సందర్శించేలా చూడాలన్నారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తులను అనుమతించే విషయంలో వ్యూహాత్మకంగా పనిచేయాలని ఆదేశించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలపై టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసు అధికారులతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడుతో కలసి సోమవారం రాత్రి పద్మావతి విశ్రాంతి భవనంలో సమీక్షించారు. భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. భక్తులు ప్రశాంతంగా సాఫీగా వైకుంఠ దర్శనం చేసుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఇక స్థానిక ఆలయాల్లోనూ యుపిఐ చెల్లింపులు

### - కియోస్క్‌యంత్రాలు, క్యూఆర్ కోడ్స్ - టిటిడి ఇఒ ఎకె సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండపై అమలవుతున్న తరహాలో టిటిడి పరిధిలోని 60 స్థానిక ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపిఐ ద్వారా నగదు చెల్లింపులు చేసే సౌలభ్యం కల్పిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. ఇందుకు అవసరమైన కియోస్క్‌యంత్రాలు, క్యూఆర్ కోడ్స్ స్కానర్లు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. కర్నాటక బెలగావిలో ఆలయం నిర్మాణం, బీహార్‌లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా రాష్ట్ర అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ సిఎఫ్ ఫణికుమార్‌నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,రవాణాజిఎం శేషారెడ్డితో కలసి ఇఒ సింఘాల్ పలు అంశాలపై సమీక్షించారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో టిటిడి నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు అసవరమైన రెండు మూడు డిజైన్లు సిద్దంచేయాలని సిఇని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలని ఇఒ సింఘాల్ ఆదేశించారు. తిరుమలలో శ్రీవారి ఆలయంలో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తిచేయాలన్నారు. ముంబైలోని బాంద్రాలో ఆలయంలో జెఇఒ,సిఇ సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇఒ సింఘాల్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

### తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండి కాసుల హారం విరాళం



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆద్వర్యంలోని తిరుచానూరులో వెలసిన శ్రీనివాస ఆలయానికి గండ పేరుండంతో పొదిగిన వెండి కాసుల హారాన్ని దాత విరాళంగా అందించారు. సోమవారం తిరుపతికి చెందిన ఎన్.నిత్యశ్రీ దంపతులు వెండి కాసుల హారంను బహుకరించారు.

## కూటమి పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయనడానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనం

### - ప్రభుత్వ చర్యలతో పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే ఎపి నెంబర్ వన్ - మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:కూటమి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలతో పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే నెంబర్ 1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని పూర్వపు ఉద్యోగుల సంఘనాయకుడు,మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డయడానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనమని పేర్కొన్నారు. 193 లక్షల టన్నుల పండ్లు ఉత్పత్తిలో భారతదేశంలో నెంబర్ 1గా ఏపీ నిలిచిందన్నారు. పరిశ్రమల వృద్ధి, పవర్ ప్రొడక్షన్, ఆక్వా, పర్ క్యాపిటా ఇన్ కాం, జీఎస్ డీపీలో ఆర్బీఐ నివేదక ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెరుగుగా కనిపించదన్నారు. 90శాతం సబ్సిడీతో కూటమి ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పరికరాలు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా ఇంత రాయితీ ఇవ్వలేదన్నారు. రాయలసీమను హార్టి కల్చర్ హబ్ గా మార్చినట్లు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మైక్రో ఇరిగేషన్ ను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పర్ క్యాపి టా ఇన్ కాం రూ. 2లక్షల 66 వేలు వచ్చిందన్నారు. 16లక్షల జీఎస్ డీపీ వచ్చిందని తెలిపారు. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గనా రాజేంద్ర నాథ్ కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. చేస్తున్న అప్పులకు జీఎస్ డీపీకు అసలు సంబంధం లేదన్నారు. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని.. కూటమి ప్రభుత్వం దానిని గాడిలో పెడుతుందని వ్యాఖ్యానించారు. జగన్ హయంలో నిరుద్యోగం దాదాపుగా 7 శాతానికి పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 15,941 టీచర్, 6100 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పెట్టుబడులను ఆకర్షించి 20లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్ తో ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని అన్నారు. గూగుల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని పేర్కొన్నారు.


## రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. అరుణ బాబు పిలుపు నిచ్చారు.

అమరజీవి శ్రీ పొట్టి. శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడ లోని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయులు శ్రీ పొట్టి. శ్రీరాములు అని, ఆయన త్యాగాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని ఆయన ఉద్యోగులుకు విజ్ఞప్తి చేసేరు.

ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఇంజినీర్ జయరామా చారి, జనరల్ మేనేజర్ వెంకట రమణ, చీఫ్ జనరల్ మేనేజర్ అన్నపూర్ణ, సూపరేండెంట్ ఇంజినీర్ కృష్ణయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రైల్వేకోడూరులో వేలాది మంది ప్రదర్శన



**రాజంపేట, డిసెంబర్14 ప్రభాతవార్త** జిల్లాల విభజన సమస్య రోజురోజుకు ఉమ్మడి కడప జిల్లాలో వేడెక్కుతుంది. రైల్వేకోడూరులో వేలాదిమంది విద్యార్థులు, ప్రజలు సోమవారం రోడ్ ఎక్కారు. భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. రాజంపేట ముద్దు, రాయచోటి వద్దంటూ నినాదాలు చేశారు. జిల్లా కేంద్ర ప్రకటన జరిగేంత వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. పోరా వైపు జిల్లాల విభజనకు సంబంధించి కీలక పాత్ర పోషిస్తున్న మంత్రివర్గ ఉప సంఘం నేత రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ కలిసి రాజంపేటకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ప్రజల మనోభావాలను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి రాజంపేట జిల్లా కేంద్ర సమస్య తీసుకుపోయి ప్రజల న్యాయమైన డిమాండ్ను పరిష్కరించాలని కోరారు. అలాగే రైల్వేకోడూరు నిరాహార దీక్ష శిబిరంలో, ప్రదర్శనలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలపై టిడిపి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

### కొబ్బరి చెట్లు నరికివేసిన వైఎస్సార్సీ నాయకులు.. పట్టించుకోని అధికారులు

**విజయవాడ, డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో భారీ ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి.చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం చర్యలా గ్రామానికి చెందిన కె.రమణ నేతలకు అర్జీ ఇచ్చి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూదోపిడిపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.. దుర్గసముద్రం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 329, 611, 612, 613, 618లలో సుమారు 3 హెక్టార్ల నల్లరాయి (గ్రానైట్) క్వారీ భూమికి సంబంధించి అన్ని నిబంధనలను అనుసరించి దరఖాస్తులు చేసుకున్నాం. ఈ భూములకు సంబంధించి 2013, 2015 సంవత్సరాల్లో తహాశీల్దార్ కార్యాలయాల నుండి వివీదిలు కూడా జారీ అయ్యాయి. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక మాజీ మంత్రి లీజులు రాకుండా అడ్డుకున్నారు.

**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT:AT KUKATPALLY.**
**O.S.NO. 173 OF 2025**
**Between:**
Smt. Pamarthi Meena Kumari and 02 others ... Plaintiffs
AND
The Tahasildhar (MRO), Serilingampally Mandal, Ranga Reddy District and 03 others ... Defendants

**NOTICE**

To
All concerned

Please take notice that the above suit is filed by the plaintiffs seeking suit for declaration of legal heirs for their ancestral Deceased Sri Late Pamarthy Venkat Das, the deceased having owned an immovable properties , I.e., SCHEDULE OF PROPERTY-A, All that House bearing NO. C3/122, IN Category-LIG, Block No-14,(Municipality No.-64 in Phase-I of Ramachandrapuram Ring Town) Sy. No. 366 & 367, Admesuring 98.00 sq. Mtr., Or Equivalent to 117.20 Sq. Yards Having the Plinth area ( Built up area 35.00 Sq. MTRS.,) of Chanda nagar Village, Serilingampally Mandal, Ranga Reddy District., bounded by: North: Plot No. 309 MIG, South: 9.0 MTR. Wide Road,East : H.NO:C3/121, LIG, and West : H.NO:C3/123, LIG.SCHEDULE OF PROPERTY-B All the Agriculture land A.C. 2.50 Cents, (in Sy. NO. 90/1) Present Sy. No. 90/6, Situated At. S.N.Gollapalem Village, Bandar Mandal, Bandar Sub-registrar, Krishna District., bounded by: North:Ganesana Narendra Land, South: Pantabode, East: Ganesana Narendra Land, and West : Mudineni Eswara Rao Land. SCHEDULE OF PROPERTY-C All that Agriculture Land A.C. 0.25 Cents, Sy. NO. 417/3, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Land of Pamarthi Hymavathi and Panta Bodi, South: Remaining Land of Vendor,East:Land of Bhemavaram Murali Krishnam Raju And Srinivasa Rao etc, and West : Land of Davusetti Ranga Rao. SCHEDULE OF PROPERTY-D All that Agriculture Land A.C. 0-30 Cents, Sy. NO. 417/3, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Panta Bodhi, South: Land of Pamarthi Kondewara Rao, East:Land of Bhemavaram Murali Krishnam Raju And Srinivasa Rao etc, and West : Land of Davusetti Ranga Rao. SCHEDULE OF PROPERTY-E All that Agriculture Land A.C. 0-74 Cents, Sy. NO. 235/8, and A.C. 0-17 Cents, Sy. No. 235/9, total Extent Of A.C. 0.91 Cents,Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by:North: Land Pamarthy Hemasundara Rao And Panta Bode, South:Lajjabanda Murugu Kalava, East : Land of Pamarthy Ngeswara Rao, and West : Land of Pamarthy Veera Nelabaludu. SCHEDULE OF PROPERTY-F All that Agriculture Land A.C. 0-62 Cents, Sy. NO. 235/1, and A.C. 0-42 Cents, Sy. No. 235/2, total Extent Of A.C. 1.04 Cents, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Panta Bodi, South: Lajjabanda Murugu Kalava, East : Land of Pamarthi Veera Nelabaludu, and West : Panta Bodi. SCHEDULE OF PROPERTY-G All that Agriculture Land A.C. 0-26 Cents, Sy. NO. 235/6, and A.C. 0-62 Cents, Sy. No. 235/7, total Extent Of A.C. 0.88 Cents, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Pamarthi Jhansi Land, South: Claimant Land ( Late Venkat Das), East : Panta Bodi, and West : Jampana Arjuna Rao Land. The above said suit posted for appearance on 23.12.2025 at 10.30 a.m., before above said Hon'ble court. If any person [s] are having any objections may appear in person or through counsel on the above mentioned date and time before the Hon'ble court. If any objections not received by the Hon'ble court, the Hon'ble will decide the matter on merits.

**(By order of the Hon'ble Court)**
**S RAJU GOUD,** Advocate & Associates
Off: 6-103/127, Gulmohar Park Colony, Serilingampally Mandal, Ranga Reddy District, PIN CODE - 500 019, MOB:9989955508.
Counsel for the plaintiff

## గ్వాలియర్ కప్ విజేత జైపూర్



**న్యూఢిల్లీ:** జైపూర్ పోలో జట్టు గ్వాలియర్ కప్‌ను గెలుచుకోవడం ద్వారా మరో అద్భుతమైన సీజన్‌ను ముగించింది. ఫైనల్‌లో మేఫెయిర్ పోలోపై 6.5-3 తేడాతో విజయం సాధించింది. ఇది ప్రస్తుత పోలో సీజన్‌లో జైపూర్‌కు ఆరవ టోర్నమెంట్ విజయం. జైపూర్ పోలో ప్రారంభంలోనే ఆధిపత్యం దిశగా కదిలింది. 2.5-0 వద్ద ఓపెనింగ్ చుక్కర్‌ను ముగించింది. లాన్స్ వాట్సన్ చురుకైన పరుగులు, ఆత్మవిశ్వాసంతో ముగింపులతో ఆధిక్యాన్ని నడిపించగా, జైపూర్‌కు చెందిన హెచ్‌హెచ్ మహారాజా సవాయి పద్మనాభ్ సింగ్ మేఫెయిర్ పోలోను మిడ్‌ఫీల్డ్ నుండి ఆటను నిర్దేశించాడు. రెండవ చుక్కర్‌లో మేఫెయిర్ పోలో తిరిగి రావడానికి ప్రయత్నించాడు. అయితే సిద్ధాంత్ శర్మ వారి ఖాతాను తెరిచాడు. కానీ 2.5-1 వద్ద జైపూర్‌కు అనుకూలంగా స్కోరును నిలిపింది. మూడో చుక్కర్‌లో జైపూర్ మ్యాచ్‌పై పట్టును బలోపేతం చేసుకుని ఆధిక్యాన్ని 4.5-1కి పెంచుకుంది. వాట్సన్ తన అద్భుతమైన స్కోరింగ్ ఫామ్‌ను కొనసాగించగా, డినో ధంకర్ కీలక సహకారం అందించాడు. ఫైనల్ చుక్కర్ కూడా ఇదే తరహాలో ఆడింది. జైపూర్ ఆటను వ్యూహాత్మకంగా నిర్వహించి 6.5-3తో తమ స్కోరును పెంచుకుంది. మేఫెయిర్ పోలో కోసం శర్మ సాహసోపేతమైన ప్రయత్నం చేసినప్పటికీ, చివరి దశల్లో జైపూర్ అద్భుతమైన సీజన్ విజయానికి మరో ట్రోఫీని అందించింది. జనరల్ అమర్ సింగ్ కనోటా కప్, సవాయి మ్యాన్ గార్డ్ కప్, చింకారా కప్, కాశ్మీర్ ఛాలెంజ్ కప్ మరియు కోట కప్ గెలుచుకున్న తర్వాత జైపూర్ పోలో జట్టుకు ఈ సీజన్‌లో ఇది ఆరో టైటిల్.

## ఫార్ములా 4 ఛాంపియన్ చందారియా



**న్యూఢిల్లీ:** ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో భాగమైన ఎఫ్ఐఎ సర్టిఫైడ్ ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ మూడవ సీజన్ ఛాంపియన్‌గా షేన్ చందారియా నిలిచాడు. చెన్నైలో జరిగిన రౌండ్ 2లో ఎఫ్ఐఎ ఫార్ములా 4 రేసును గెలుచుకున్న మొదటి కెన్యాగా చరిత్ర సృష్టించాడు. 2025 సీజన్‌లోకి కొత్త అనుభవం ఉన్న రూకీగా అడుగుపెట్టిన కెన్యాకు చెందిన చందారియా తిరుగులేని ఛాంపియన్‌గా నిలిచి టైటిల్‌ను సాధించాడు. ఇది అతని యువ కెరీర్‌లో తొలి ఛాంపియన్‌షిప్ విజయం. పోల్ పొజిషన్‌లో రోజు మొదటి రేసును ప్రారంభించిన టీనేజర్ చందారియా 26 నిమిషాల, 23.059 సెకన్లలో 23 ల్యాప్‌లను పూర్తి చేశాడు. 26:22.674 సమయంతో కిచ్చా కింగ్స్ బెంగళూరుకు చెందిన సాచెల్ రోట్జ్ కంటే అతను రెండవ స్థానంలో నిలిచినప్పటికీ, టాప్ 2 ఫినిషింగ్ టైటిల్‌ను ఖాయం చేసుకుంది. ఫ్రెంచ్‌కు చెందిన రోట్జ్, చందారియా రేస్ 2లో మరోసారి పోటీలో పడ్డారు. 2025 ఇండియన్ ఎఫ్4 ఛాంపియన్‌షిప్‌లో చందారియా మరియు రోట్జ్ వరుసగా మొదటి మరియు రెండవ స్థానాల్లో నిలిచి ఆధిపత్యం చెలాయించారు. మూడవ స్థానాన్ని ఏడుసార్లు ఇండియన్ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్ ఇషాన్ మాదేష్ కైవసం చేసుకున్నాడు. భారతీయ వారసత్వం కలిగిన ఈ కెన్యా రైడర్ చందారియా కెన్యా నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆధిపత్యం చెలాయించాడు. 2021లో రూకీ ఆఫ్ ది ఇయర్ గౌరవాన్ని, 2022లో నేషనల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

ఆట

# నేడు మినీ వేలం

## కెకెఆర్ వద్ద కోట్లు.. ముంబయి వద్ద చిల్లర

**న్యూఢిల్లీ:** 2026 ఐపీఎల్ మినీ వేలానికి వేళ అయ్యింది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు ఈ నెల 16న వేలం జరగనుంది. ఈ క్రమంలో ఫ్రాంచైజీలు తమ జట్లలోకి ఉత్తమ ఆటగాళ్లను చేర్చుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు ఒప్పందాలు జరిగాయి. ఇక పర్స్ వాల్యూలో కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలి స్థానంలో ఉంది. మినీ వేలంలో పాల్గొనేందుకు రూ.64.3 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను రిలీజ్ చేయడం ద్వారా ఆ జట్టుకు రూ.23 కోట్లు ఒకేసారి యాడ్ అయ్యాయి. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ వద్ద రూ.43.4 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. ఈ టీమ్ ఇప్పటికే సంజూ శాంసన్‌ను ట్రేడింగ్ ద్వారా దక్కించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ వద్దరూ.25.5 కోట్ల పర్స్ వాల్యూ అందుబాటులో ఉంది. ఈ టీమ్‌లో రెండు విదేశీ స్లాట్‌లు మిగిలున్నాయి. లక్నో సూపర్ జైయింట్స్ రూ.22.95 కోట్లు కలిగి ఉంది. అయితే ఈ టీమ్‌లో కేవలం ఆరుగురు ఆటగాళ్ల కోసం మాత్రమే ఖాళీ ఉంది. ట్రేడింగ్ సమయంలో మహమ్మద్ షమీ చేరడం వల్ల ఈ టీమ్ ఇప్పుడు ఫినిషర్, బ్యాకప్ పేసర్ గా విదేశీ బ్యాటర్‌ను చూస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ వద్ద రూ.21.8 కోట్ల కొనుగోలుకు అవకాశం ఉంది. గత సీజన్‌లో ఫాప్ డుప్లెసిస్ అలరించగా ఈ సీజన్‌లో తప్పుకున్నాడు. జేక్ ఫ్రేజర్ మెక్‌కిర్క్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీమ్‌లో ఇప్పటికే 8 స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. ఇక 2025లో ఐపీఎల్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పుడు అదే ఉత్సాహంతో 2026లోకి అడుగుపెడుతుంది. అయితే కేవలం రూ.16.4 కోట్ల పర్స్ వాల్యూతో మినీ వేలంలో అడుగుపెడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ రూ.16.05 కోట్ల బిడ్‌తో వేలలోకి అడుగుపెడుతోంది. సంజు సామ్సన్‌ను చెన్నై సూపర్ కింగ్స్‌కు ట్రేడ్ చేసిన తర్వాత అదే ట్రేడింగ్‌లో రవీంద్ర జడేజాను జట్టులోకి తీసుకున్నారు. రూ.12.9 కోట్ల పర్స్ వాల్యూతో ఈసారి వేలంలోకి అడుగుపెడుతున్న గుజరాత్ టైటాన్స్ ఇప్పుడు 5 ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో ఈసారి ట్రోఫీని దక్కించుకోవాలని ప్రణాళికలు రచిస్తుంది. ఈ టీమ్ వద్ద రూ.11.5 కోట్ల పర్స్ వాల్యూ ఉంది. ముంబయి ఇండియన్స్ ఈ జాబితాలో చివర్లో ఉంది. ఈ జట్టు రూ.2.75 కోట్ల విలువైన పర్స్ కలిగి ఉండగా, ఈ సొమ్ముతో ఐదుగురు ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది.



## ఉమన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా షఫాలీ




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన ఒడిఐ ప్రపంచ కప్ ఫైనల్‌లో నిర్ణయాత్మక ప్రదర్శన తర్వాత భారత్ ఓపెనర్ షఫాలి వర్మ నవంబర్ 2025 సంవత్సరానికి ది ఉమెన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికైంది. ఈ మేరకు సోమవారం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. గాయపడిన ప్రతికా రావల్ స్థానంలో ఆలస్యంగా ఎంపికైన షఫాలి దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ కప్ ఫైనల్‌లో ఒక భారత ఓపెనర్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఆమె దూకుడుగా ఆరంభించడం, భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధానతో కలిసి రికార్డు స్థాయిలో 100 పరుగుల భాగస్వామ్యంతో భారత్ 298/7 స్కోరు సాధించడానికి దోహదపడింది. షఫాలి ప్రభావం ఆమె బ్యాటింగ్‌ను మించిపోయింది. వరుసగా రెండుసార్లు స్ట్రైకింగ్ చేసి సునే లూస్, మారిజాన్ కాప్‌లను అవుట్ చేసి దక్షిణాఫ్రికా జోరును బద్దలు కొట్టింది. షఫాలి ఏడు ఓవర్లలో 236 గణాంకాలతో ముగించింది. కాగా "నవంబర్ నెలలో మహిళా క్రీడాకారిణిగా ఎంపిక కావడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. ఈ అవార్డును నా సహచరులు, కోచ్‌లు, కుటుంబం, ఇప్పటివరకు నా ప్రయాణానికి మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నాను. మేము ఒక జట్టుగా గెలిచాము. ఈ అవార్డుకు కూడా అదే వర్తిస్తుంది" అని షఫాలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా భారత్

**న్యూఢిల్లీ:** భారత స్క్వాష్ జట్టు చరిత్ర సృష్టించి స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచింది. జోష్నా చినప్ప, అభయ్ సింగ్, అనహత్ సింగ్ విజయాల కారణంగా, టోర్నమెంట్ యొక్క ఆధిపత్య చివరి టైలో టాప్ సీడ్ హాంకాంగ్‌ను 3-0 తేడాతో ఓడించారు. ప్రపంచకప్‌లో భారత్ సాధించిన రెండోపతకం ఇది. 2023లో కాంస్య పతకాన్ని సాధించింది. భారత అనుభవజ్ఞురాలు జోష్నాచిన్నప్ప, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 27వ స్థానంలో ఉన్న కాయి లీతో తలపడటంతో ఈ తొలి మ్యాచ్‌లో టై ప్రారంభమైంది. 39 ఏళ్ల ఆమె తన క్లాస్ మరియు అనుభవాన్ని ప్రదర్శించి నాలుగు ఆటలలో, 7-3, 2-7, 7-5, 7-1 తో మ్యాచ్ గెలిచింది, కాయితో జరిగిన తన హెడ్‌టుహెడ్ రికార్డును 3-0 కి మెరుగుపరిచి భారత్‌కు ప్రారంభ ఆధిక్యాన్ని ఇచ్చింది. ఆ తర్వాత, భారత నంబర్ 1 అభయ్ సింగ్ తన ప్రత్యర్థి క్వాన్ లావుతో జరిగిన మొదటి పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో కేంద్ర బిందువుగా నిలిచాడు. అభయ్ ప్రత్యర్థిపై వరుస గేమ్‌ల విజయాన్ని (7-1, 7-4, 7-4) సాధించాడు. ఆ తర్వాత, టీనేజర్ అనాహత్ సింగ్ ప్రస్తుత ఆసియా ఛాంపియన్ హో త్జే లోక్‌పై 7-2, 7-2, 7-5 తేడాతో 3-0 తేడాతో విజయం సాధించి, చివరి గోల్ చేసింది.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps